ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 26, పేజీలు : 12 వెల : 8.00


దాచేపల్లిలో దారుణ హత్య 2లో

అమెరికాలో కాల్చుకొని బిలియనీర్ ఆత్మహత్య 9లో



శనివారం సుప్రీం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న శ్రీశైలం ఇఒ లవన్న

## శ్రీశైలంలో సిజెఐ చంద్రచూడ్ 2లో



## ఎపి గవర్నర్ కావడం గర్వంగా ఉంది..

### -జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్వవిఖ్యాతిగాంచిన ఆలయాలకు నెలవైన పవిత్ర భూమి, విశేష సంస్కృతి, వారసత్వ సంపదకు నిలయమైన ఆంధ్రప్రదేశ్‌కు తాను గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించడం గర్వంగా ఉందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఏపీ గవర్నర్‌గా ఆయన నిన్న బాధ్యతలను స్వీకరించారు. ఈ నేపథ్యంలో రాజ్‌భవన్‌నుంచి ఆయనకు ప్రజలనుద్దేశించి ఇచ్చిన తొలి ≫2



శనివారం రాయ్‌పూర్‌లో కాంగ్రెస్ ప్లీనరీ రెండో రోజున సోనియాగాంధీ, రాహుల్ గాంధీ

# సోనియా రిటైర్!

## భారత్ జోడోయాత్రతో ఇన్నింగ్స్ ముగిసిందని ప్లీనరీలో వ్యాఖ్యలు

### బిజెపిని ఓడించే లక్ష్యంతో 2024 ఎన్నికల బరిలోకి

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 25:** క్రియాశీలక రాజకీయాల నుంచి తాను తప్పుకుంటున్నట్లు యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ పరోక్ష సంకేతాలిచ్చారు. భారత్‌జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగియడం తనకు సంతోషంగా ఉన్నదని ఆమె అన్నారు. భారత్‌జోడో యాత్రను కాంగ్రెస్‌కు మేలిమలుపుగా ఆమె అభివర్ణించారు. రాయ్‌పూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ 85వ ప్లీనరీలో శనివారం ఆమె ప్రసంగించారు. 'భారత్‌జోడో యాత్రతో నా ఇన్నింగ్స్ ముగుస్తుండటం చాలా సంతోషం కలిగిస్తోంది. దేశాన్ని ఓ మలుపు తిప్పిన యాత్ర అది. సామరస్యం, సహనం, సమానత్వాన్ని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని ఆ యాత్ర రుజువు చేసింది' అని సోనియా అన్నారు. డాక్టర్ మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో 2004, 2009లో సాధించిన విజయాలు తనకెంతో సంతృప్తినిచ్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీకేగాక యావత్ దేశానికి సవాల్‌లాంటి సమయం ఇప్పుడు ఎదురైందని, దేశంలోని ప్రతి వ్యవస్థనూ బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్ తమ ఆధీనంలోకి తీసుకొని చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆమె విమర్శించారు. కొద్దిమంది వ్యాపార వేత్తలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దేశ ఆర్థిక వ్యవస్థ పతనానికి కారణమవు తోందని ఆమె అన్నారు. కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని ≫2

## 3వేల చిన్న ఆలయాల అభివృద్ధికి చర్యలు

### - డిప్యూటీ సిఎం సత్యనారాయణ

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** దేవస్థానాల్లో అన్న ప్రసాదం, దేవుని ప్రసాదం తయారీ సరుకుల నాణ్యత పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయిలో విజిలెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని దేవాదాయశాఖను నిర్వహిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాన దేవస్థానాల్లో టెండర్లు మూడు స్థాయిల్లో నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. టెండర్ల నిర్వహణలో విమర్శలకు తావులేకుండా మార్పులు చేసామన్నారు. గతంలో అన్ని కలిపి ఒకే టెండరు పిలిచేవారని తెలిపారు. ఇకపై పడితరం సామాగ్రికి రూ.కోటి టర్నోవరు, అన్న ≫2

# 'గోరుముద్ద' ప్రతిష్టాత్మకం

## సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం ఇవ్వాలి

### స్కూలు ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలి: సిం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం మధ్యాహ్న భోజన పథకం. 'జగనన్న గోరుముద్ద' పథకం అమలులో పలు మార్పులు తీసుకుని వచ్చింది. విద్యార్థులో ఆరోగ్య సమస్యలు లేకుండా ముఖ్యంగా రక్తహీనత లేకుండా గోరుముద్దలో ఆహారాన్ని అందిస్తోంది. ఎప్పటి మాదిరిగానే కోడిగుడ్డుతో పాటుగా రాగిజావ (మాల్ట్)ను వారంలో మధ్యరోజుల్లో అందిస్తోంది. దీని వలన విద్యార్థులో రక్తహీన సమస్యను పరిష్కరించే అవకాశం చిక్కుతుంది. గోరుముద్ద కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత శ్రద్ధపెడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత సమర్ధవంతంగా నిర్వహించే దిశలో చర్యలను అమలులోకి తీసుకుని వచ్చారు. రాగి జావను విధిగా విద్యార్థులకు అందించే చర్యలు అమలులోకి తీసుకుని ≫2

## గ్రూపు-2, 3 నియామకాల్లో

# కొత్త నిబంధనలు

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ కమిషన్(ఎపిపిఎస్సీ) నిర్వహించే గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల నియామక ప్రక్రియలో పలు మార్పులును చేసారు. గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల నియామకానికి ఇకపై కంప్యూటర్ ప్రొపిషియన్సీ టెస్టు (సిపిటి) సర్టిఫికేట్ తప్పని సరి చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎపిపిఎస్సీ, ఏపీ సాంకేతిక విద్యామండలి నిర్వహించే సిపిటి పాస్ సర్టిఫికేట్ లేకుండా గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల సర్వీసుల్లో నియామకానికి అవకాశం లేదంటూ అడహక్ నిబంధనలు జారీ చేసారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా గ్రూపు-2, గ్రూపు-2 ఉద్యోగాలకు నియమితులయ్యే వారంతా సిపిటి పాస్ కావాల్సిందేనని స్పష్టం చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసారు. వంద మార్కులకుగాను సిపిటి నిర్వహించనున్నట్లు సాధారణ పరిపాలనా శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 100 మార్కులకు నిర్వహించే ఈ పరీక్షల్లో ఎస్‌సి,ఎస్‌టీ,దివ్యాంగ అభ్యర్థులు 30 మార్కులు,బీసీలు 35 మార్కులు,ఓసీలు 40 మార్కులు సాధించాల్సి ఉంటుంది. కంప్యూటర్ డిజిటల్ పరికరాలు,ఆపరేటింగ్ సిస్టమ్స్,విండోస్, ఇంటర్నెట్ తదితరంశాల్లో పరీక్ష ఎదుర్కోవాల్సి ఉంటుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. గ్రూపు-1 ఉద్యోగాలకు ఈ తాత్కాలిక నిబంధనలు వర్తించవంటూ ఉత్తర్వుల్లో స్పష్టీకరించారు.






రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసిన జస్టిస్ అబ్దుల్ నజీర్

# రాష్ట్రపతి ముర్ముతో కొత్త గవర్నర్ నజీర్ భేటీ

**విజయవాడ, ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన రిటైర్డ్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును శనివారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.శనివారం గవర్నర్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన క్రమంలో మర్యాదపూర్వకంగా పలువురు ప్రముఖులతో గవర్నర్ సమావేశం అవుతున్నారు. ఈ మేరకు ఈ రోజు మధ్యాహ్నం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో గవర్నర్ నజీర్ సమావేశమయ్యారు.తనకు కీలక గవర్నర్ బాధ్యతలను అప్పగించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలను తెలిపారు. సాయంత్రం 6.15 గంటలకు ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్‌తో నజీర్ సమావేశమయ్యారు. జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నిన్న బాధ్యతలు స్వీకరించారు, ఆయనతో హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణస్వీకారం చేయించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మర్యాదపూర్వకంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులను కలుస్తున్నారు

# ఎపి గవర్నర్ కావడంగర్వంగా ఉంది..

>>సందేశం ప్రకటనగా వెలువడింది. ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతిని అనేక విధాలుగా పంచుకునే కర్ణాటక రాష్ట్ర నుంచి తాను వచ్చానని పేర్కొన్నారు.భౌగోళికంగా కూడా దాదాపు రెండు రాష్ట్రాలు కలిసుంటాయి.రెండు రాష్ట్రాల్లోని ప్రజలకు ప్రధాన వృత్తి వ్యవసాయమేనన్నారు.పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరగడంతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనే ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది.ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి దేశ విముక్తి కోసం స్వాతంత్య్ర సమరంలోను మహాత్మాగాంధీ పిలుపును అందుకుని అహింస,సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన ఉద్యమాల్లో ఆంధ్ర ప్రజలు కీలక భూమిక పోషించారన్నారు. మతం, కులం, ప్రాంతం, రాజకీయాలకతీతంగా ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే రాజ్యాంగ స్ఫూర్తిని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిసి సంతోషమేసిందన్నారు.యువ ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానానికి వెళుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రం వివిధ సంక్షేమ పథకాల కింద రూ.1,82లక్షల కోట్లను అర్హులైన లబ్దిదారులకు నగదు బదిలీ ద్వారా నేరుగా ఇచ్చిందని తనకు సమాచారం అందిందన్నారు.పాలనా వికేంద్రీకరలో భాగంగా తీసుకుని వచ్చిన గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ సంక్షేమ పథకాలను లబ్దిదారుల గుమ్మం ముందుకు చేరుస్తోందని తెలిసింది. గవర్నర్‌గా తన బాధ్యతలు నిర్వర్తించడంలో రాష్ట్ర ప్రజలందరు సహకారం అందివ్వాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరికి ధన్యవాదాలు అని తన సందేశం ముగింపులో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

# 'గోరుముద్ద' ప్రతిష్టాత్మకం

>>వచ్చారు.ఈ పథకంపై వచ్చే ప్రతి విమర్శను సీరియస్‌గా తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. చిన్నారులకు అత్యంత శక్తివంతమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సిఎం జగన్ ఇప్పటికే అధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలో విద్యార్థులకు ప్రతి రోజు అన్ని రకాల కూరగాయలు,పోషక విలువలతో కూడిన సాంబారు/ పులుసు కూరలను అందించాలనే ఆలోచనల్లో ప్రభుత్వం ఉంది.కార్యచరణకు రానున్న ఈ పథకానికి తోడుగా విద్యార్థులకు నాణ్యమైన కోడి గుడ్లు అందించాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు. ఇక రాష్ట్రంలో గోరుముద్దకింద విద్యార్థులకు వారంలో ఆరురోజులపాటు మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్లను అందజేస్తున్నారు.ఈ గుడ్లను ఆయా పాఠశాలలకు 10రోజులకు ఒక పర్యాయం అందజేస్తున్నారు. దీంతో గుడ్లు ఎక్కువరోజులు నిల్వ ఉండటం వలన, వాటిని భద్రపరిచే చర్యలు లేకపోవడంతో కుళ్లిపోతున్నాయనే అభియోగాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఘటనలపై సీఎం జగన్ తీవ్ర అసహనం ప్రకటించారు. గోరు ముద్దలో నాణ్యత లేకపోతే అధికారులపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.దీంతో సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి ఏ వారానికి ఆ వారం గుడ్లు కొనుగోలు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు.అందుకు అనుగుణంగా వారానికొక సారి గుడ్లు సరఫరా చేయాలని అధికారులు కోడిగుడ్ల సప్లయిదారులకు ఆదేశాలు జారీ చేసారు.ప్రతి వారం వచ్చే గుడ్లకు నాలుగు రంగుల స్టాంప్ వేస్తారు.గుడ్ల సరఫరాలో అక్రమాలకు తావులేకుండా, మొదటి వారం నీలం,రెండో వారం గులాబీ,మూడో వారం ఆకుపచ్చ, నాలుగవవారం వంగపువ్వురంగులతో గుడ్లపై స్టాంపింగ్‌చేయనున్నారు.

దీంతో పాటుగా మధ్యాహ్న భోజన పథకంపై పూర్తి దృష్టి పెట్టాలని అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు,తల్లిదండ్రుల కమిటీలు, గ్రామ/వార్డు సచివాలయ సంక్షేమ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. కోడి గుడ్ల సరఫరాకు అనుమతి పొందిన కాంట్రాక్ట్ ఏజెన్సీ నుంచి వచ్చిన గుడ్ల సైజ్, కలర్ స్టాంపింగ్ ఉన్న గుడ్లు,స్టాంపింగ్ లేని గుడ్లు తదితర వివరాలను ప్రధానోపాధ్యాయులు ఎంఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలన్న నిబంధన విధించారు.ఇదే సందర్భంలో సంక్షేమ హాస్టళ్లకు కొత్తరూపు, సమగ్రకార్యచరణకు సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. సంక్షేమ హాస్టళ్లను తాను స్వయంగా పరిశీలన చేయించానన్నారు.వీటి నిర్వహణ ప్రస్తుత స్థితిగతులపై తన దగ్గర మంచి ఫీడ్‌బ్యాక్ ఉందన్నారు.అక్కడి పరిస్థితుల్లో మార్పులకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీటిలో పరిశుభ్రమైన వాతావరణంతో పాటుగా మంచి పౌష్టికాహారం అందాల్సి ఉందన్నారు. హాస్టళ్ల అభివృద్ధి పనులను అధికారులు తమ సొంత పనులు అనుకుని చేయాలన్నారు. ఏ మాత్రం హాస్టళ్ల పర్యవేక్షణ విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు.రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్లలో 4,84,862 మంది విద్యార్థులున్నారని అధికారులు ఇచ్చిన నివేదికలో తెలుసుకున్నాయని సిఎం జగన్ ప్రస్తావించారు.వీటిలో దాదాపు 4వేల హాస్టళ్లకు స్వంత భవనాలు ఉన్నాయన్నారు.భవనాలు లేని హాస్టళ్లకు శాశ్వత భవనాలతో పాటుగా నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఇప్పుడున్న హాస్టళ్ల రూపురేఖలు మార్చాలని సీఎం జగన్ ఆదేశించారు.సంక్షేమ వసతిగృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు.బిసిల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.బీసీ వర్గాలకు సం క్షేమ ఫలాలు అందించేందు కోసమే ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.సంక్షేమ హాస్టళ్ల కీలకంగాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్ధిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు, నాడు-నేడు రెండో విడుత కార్యక్రమాలను అమలుచేసి, సంక్షేమ హాస్టళ్ళను అభివృద్ధి చేయాలనుకుంటుంది.ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితులను విద్యా.సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ ,చేస్తున్నారు.ఆయా హాస్టల్స్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. మన కొడుకు లేదా కూతురు ఆ హాస్టల్‌లో ఉండి చదివితే, అక్కడ ఎలా ఉండాలని కోరుకుంటామో, ఆవిధంగా మన సంక్షేమ హాస్టళ్ళను మార్చాలని అధికారులను ఆదేశించారు. అన్ని హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. ఆహారంలో అన్నిరకాల పౌష్టికాహారం ఇవ్వాలి. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్న పిల్లల అవసరతలపై పూర్తి అధ్యయనం,అవగాహన ఉండాలన్నారు. తల్లిదండ్రులు మనల్ని నమ్మి వారిని హాస్టళ్ళకు పంపిస్తున్నారన్నారు. వారి బాధ్యత మనదేనన్నారు.అక్కడ మంచి వాతావరణం,మంచినీటి వసతి,టాయిలెట్స్,మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏదిచెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.విద్యార్థులు పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు.ఈ విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు.పూర్తి బాధ్యతతో హాస్టళ్ల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు.



శనివారం రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

# సోనియా రిటైర్!

>> అన్ని మతాలు, కులాలు, జెండర్ ప్రజల సమస్యల గురించి ఆలోచిస్తుందని, అందరి కలల సాకారం కోసం పని చేస్తుందని సోనియా అన్నారు. మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని బిజెపి దేశంలో విద్వేషాగ్ని రగిలిస్తోందని ఆమె ఆరోపించారు. రాజ్యాంగ విలువలను కేంద్ర ప్రభుత్వ చర్యలు కాలరాస్తున్నాయని ఆమె విమర్శించారు. ఖర్గే నాయకత్వంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించే లక్ష్యంతో పని చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సోనియాగాంధీ పిలుపునిచ్చారు.

**క్రియాశీలక రాజకీయాలకు గుడ్‌బై కాదు: ఎఐసిసి చత్తీస్‌గఢ్ ఇంచార్జ్ కుమారిసెల్జా**

కాంగ్రెస్ ప్లీనరీలో మాట్లాడుతూ సోనియాగాంధీ చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ శ్రేణుల్ని గందరగోళానికి గురి చేయడంతో వివరణ ఇచ్చేందుకు ఆ పార్టీ నేతలు యత్నించారు. భారత్‌జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగియడం ఎంతో సంతోషంగా ఉన్నదన్న సోనియా వ్యాఖ్యల అర్థం క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలగడానికి సంబంధించి కాదని ఎఐసిసి చత్తీస్‌గఢ్ ఇంచార్జ్ కుమారిసెల్జా తెలిపారు. పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారని సెల్జా పేర్కొన్నారు. ప్లీనరీలో సోనియా తన ప్రసంగంలో రాహుల్ చేపట్టిన భారత్‌జోడో యాత్ర గురించి ప్రస్తావించినపుడు ఈ వ్యాఖ్యలు చేశారు. శనివారం జరిగిన ప్లీనరీలో సోనియాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ సాధించిన విజయాలపై ఓ వీడియోను ప్రదర్శించారు. 1998లో సోనియా పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిననాటి నుంచి పార్టీలో జరిగిన కీలక మార్పుల గురించి కూడా అందులో ప్రస్తావించారు. ఆ వీడియో చూసిన తర్వాత సోనియా మాట్లాడుతూ..'ఈ వీడియోను చూస్తే నేను ఎంత ముసలిదాన్ని అయిపోయానో అర్థమవుతోంది. అందుకే మల్లికార్జునఖర్గే నేతృత్వంలో యువత ముందుకు రావాలి' అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ అధ్యక్షస్థానాన్ని చేపట్టిన ఖర్గేను ఆమె అభినందించారు. సోనియాగాంధీ 1998 నుంచి 2017 వరకు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పని చేశారు. ఆ తర్వాత ఆ బాధ్యతలను తన తనయుడు రాహుల్‌గాంధీకి అప్పగించారు. అయితే, 2019 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఆశించిన స్థానాలు రాకపోవడంతో అధ్యక్షపదవికి రాహుల్ రాజీనామా చేశారు. దాంతో, మరోసారి తాత్కాలిక అధ్యక్షురాలిగా సోనియా బాధ్యతలు చేపట్టాల్సివచ్చింది. గతేడాది కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి నిర్వహించిన ఎన్నికల్లో తన కుటుంబసభ్యులను పోటీ చేయకుండా సోనియా సూచించారు. దాంతో, సోనియాకు అనుకూలమైన వ్యక్తిగా పేరున్న ఖర్గే అధ్యక్ష స్థానానికి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:25/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 259479
2nd Prize Rs.7000/- 93620
3rd Prize Rs.3500/-
07876 09142 15799 18627 25860
38684 48268 52475 77108 86320
4th Prize Rs.200/-
0087 0170 1322 3441 4952 6537 7105
8664 8728 8993
5th Prize Rs.100/-
0987 1313 1636 3688 4961 6194 6539
7352 8857 9100
6th Prize Rs.50/-
0090 1625 2789 5196 6769 7856 9394
0156 1642 3054 5210 6829 7959 9430
0197 1718 3146 5325 6875 7971 9518
0334 1752 3161 5335 6895 8002 9579
0398 1801 3565 5537 7088 8065 9598
0506 1870 3578 5559 7146 8271 9659
0835 1931 3993 5563 7282 8420 9735
0836 1935 4463 5752 7333 8469 9746
0907 1968 4563 5842 7398 8488 9971
0920 1978 4865 5889 7514 8523 9980
1074 2244 4882 5985 7534 8740
1096 2269 4965 6167 7631 8832
1324 2312 4992 6258 7748 9041
1453 2362 5035 6553 7821 9253
1498 2630 5107 6568 7828 9319

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 375342
2nd Prize Rs.7000/- 37543
3rd Prize Rs.3500/-
20692 29809 32057 40672 65617
66657 73897 74225 83770 94974
4th Prize Rs.200/-
1657 2062 4436 4876 5343 6218 6466
7002 8391 9792
5th Prize Rs.100/-
1930 2335 4811 6896 7075 7877 8088
8308 8816 9784
6th Prize Rs.50/-
0134 1890 2991 4048 5799 7114 8878
0191 1919 3043 4230 5859 7250 9010
0203 1983 3137 4351 5887 7273 9111
0238 2071 3155 4484 6371 7671 9150
1265 2175 3183 4583 6390 7922 9492
1330 2221 3199 4633 6471 8013 9598
1488 2386 3285 4642 6577 8229 9604
1562 2481 3312 4701 6581 8300 9764
1611 2608 3540 4787 6651 8375 9808
1683 2625 3543 4882 6691 8568 9811
1716 2704 3704 4883 6791 8624
1787 2741 3821 4901 6833 8626
1792 2810 3918 5080 6880 8681
1814 2847 3932 5118 6978 8740
1859 2911 4030 5483 7050 8859

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:25/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 625457
2nd Prize Rs.7000/- 36782
3rd Prize Rs.3500/-
36358 42881 48150 52429 54670
64368 68573 81782 82987 96062
4th Prize Rs.200/-
0699 1943 2912 3320 5057 5911 5994
6747 8617 8958
5th Prize Rs.100/-
0476 0983 1025 1208 1368 1922 2414
2701 3815 4623
6th Prize Rs.50/-
0347 2042 3555 4807 6618 8072 9369
0406 2139 3601 5160 7038 8076 9447
0525 2162 3651 5228 7077 8240 9480
0966 2315 3667 5335 7099 8253 9529
1131 2445 3774 5581 7105 8283 9589
1168 2527 4173 5585 7134 8286 9663
1231 2574 4337 5676 7158 8541 9681
1244 2603 4360 5819 7168 8684 9746
1292 3058 4434 5902 7352 8689 9861
1439 3102 4486 6206 7453 8868 9978
1495 3111 4536 6220 7630 8877
1547 3166 4635 6409 7636 8926
1832 3245 4649 6431 7673 8930
1940 3270 4683 6513 7926 9008
2033 3503 4727 6560 7928 9022

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 689724
2nd Prize Rs.7000/- 11710
3rd Prize Rs.3500/-
05939 08402 14613 36845 50311
74027 81456 83624 93277 99120
4th Prize Rs.200/-
0517 1553 3208 3340 4652 4823 6726
7132 8009 8666
5th Prize Rs.100/-
0409 0699 1051 1848 3052 3082 3968
5253 7902 9687
6th Prize Rs.50/-
0034 1101 3139 5173 6619 7527 9125
0051 1393 3382 5280 6659 7691 9168
0136 1480 3387 5693 6682 7756 9258
0183 1741 3597 5720 6766 7829 9312
0222 1836 3779 5988 6902 7834 9351
0260 1897 3866 6081 7052 7846 9597
0267 2074 4028 6192 7066 8047 9700
0299 2107 4332 6270 7078 8323 9737
0476 2488 4374 6288 7142 8382 9822
0602 2498 4535 6415 7143 8463 9882
0618 2550 4594 6432 7220 8681
0678 2669 4809 6435 7309 8717
0716 2807 4898 6461 7382 8927
0858 3057 5006 6543 7384 9002
0861 3089 5113 6560 7506 9111

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:25/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 426598
2nd Prize Rs.7000/- 72441
3rd Prize Rs.3500/-
07824 20784 32341 41794 45404
73728 90045 90158 92189 99613
4th Prize Rs.200/-
0942 1541 2102 2885 3473 4484 6372
8707 9773 9979
5th Prize Rs.100/-
0560 0574 0830 1946 3452 4019 4316
5177 5695 7927
6th Prize Rs.50/-
0044 2825 3988 6031 6718 7729 8971
0471 2836 4056 6034 6911 7769 9033
0604 3114 4077 6155 6919 7804 9077
0803 3127 4250 6209 6988 7975 9102
1017 3154 4492 6269 7053 8076 9128
1104 3201 4752 6295 7187 8096 9207
1297 3345 4770 6307 7196 8100 9388
1518 3358 4915 6369 7243 8150 9390
1694 3382 5087 6376 7327 8230 9787
2010 3615 5402 6411 7417 8320 9801
2267 3724 5449 6493 7562 8425
2298 3788 5523 6525 7563 8561
2329 3791 5701 6551 7636 8744
2351 3811 5707 6689 7694 8857
2773 3964 5975 6693 7705 8907

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 867163
2nd Prize Rs.7000/- 45434
3rd Prize Rs.3500/-
05049 37294 48060 73354 80438
85966 89466 96653 97174 98305
4th Prize Rs.200/-
0884 2314 2906 2965 5317 5472 6993
8024 8803 8832
5th Prize Rs.100/-
1265 1552 3610 4167 4823 5733 8421
8604 8663 9985
6th Prize Rs.50/-
0103 1387 2757 4007 5414 6889 8329
0122 1540 2799 4015 5418 6916 8513
0246 1565 2805 4090 5444 6920 8872
0312 1619 2814 4157 5696 7097 8938
0372 1710 2843 4184 5779 7141 8978
0473 1750 2845 4263 5805 7406 9224
0494 1788 2868 4409 6085 7499 9555
0812 1799 3018 4568 6094 7504 9574
0829 1868 3251 4648 6100 7549 9864
0930 1961 3316 4747 6203 7751 9959
0944 2083 3322 4972 6205 7824
0982 2430 3523 5042 6219 8031
1130 2445 3618 5186 6373 8210
1131 2612 3627 5204 6423 8228
1165 2711 3724 5383 6627 8294

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:25/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 311149
2nd Prize Rs.7000/- 09187
3rd Prize Rs.3500/-
08412 09106 14726 18066 43502
47575 60838 73166 73915 86637
4th Prize Rs.200/-
1665 1738 2157 2312 2377 2973 6355
7505 8337 9459
5th Prize Rs.100/-
2955 3311 5112 5598 5946 6301 8349
9135 9738 9943
6th Prize Rs.50/-
0207 1089 2901 4087 5605 7134 9122
0323 1173 2924 4103 5638 7188 9141
0417 1282 2974 4158 5758 7349 9314
0435 1327 3238 4251 5983 7371 9399
0632 1353 3357 4261 6043 7396 9451
0657 1433 3409 4362 6088 7568 9466
0726 1472 3487 4368 6097 7748 9679
0771 1607 3591 4443 6335 7889 9684
0781 1810 3610 4446 6364 8390 9842
0792 2165 3612 4563 6460 8593 9851
0797 2216 3628 4643 6627 8620
0847 2444 3773 5014 6894 8628
0883 2527 3803 5172 6946 8824
0899 2649 3820 5465 6994 9004
1087 2788 3983 5491 7096 9015

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 499980
2nd Prize Rs.7000/- 60058
3rd Prize Rs.3500/-
02837 14811 33542 38185 58279
60817 64884 71025 79503 80709
4th Prize Rs.200/-
3668 4396 5130 5988 6379 6452 6493
7142 7695 8082
5th Prize Rs.100/-
0714 2290 2963 3478 4660 5481 6974
7664 9664 9931
6th Prize Rs.50/-
0020 1319 2765 3794 4817 6656 8460
0176 1357 2823 3838 4983 6714 8480
0253 1375 2909 4053 5049 6743 8603
0528 1482 3258 4112 5200 6762 8985
0562 1513 3270 4268 5250 6766 9112
0603 1538 3274 4337 5335 6774 9295
0609 1701 3318 4425 5512 6870 9447
0800 1786 3386 4497 5523 6904 9488
0829 1861 3475 4546 5609 7172 9866
0853 1888 3500 4552 5616 7368 9922
0968 2056 3577 4577 5754 7559
0985 2078 3711 4579 5927 7565
1108 2214 3744 4596 6019 7711
1113 2224 3745 4661 6474 7747
1169 2504 3763 4758 6626 7765

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:25/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 752371
2nd Prize Rs.7000/- 26135
3rd Prize Rs.3500/-
02207 05344 12524 15371 35437
55630 66727 75201 98132 99060
4th Prize Rs.200/-
0361 0372 1846 2146 2983 6042 6822
8857 9616 9753
5th Prize Rs.100/-
0434 0644 0757 0805 5087 5119 6448
7646 8161 9932
6th Prize Rs.50/-
0015 1230 2985 4886 6281 7952 9180
0032 1348 3043 4892 6285 8018 9200
0116 1682 3158 4914 6376 8338 9349
0154 1769 3188 5066 6589 8377 9374
0205 1853 3381 5234 6613 8403 9407
0247 1905 3432 5268 6677 8506 9664
0309 2044 3561 5285 6758 8602 9849
0412 2106 3754 5400 6834 8654 9865
0653 2219 3828 5496 6908 8679 9911
0765 2294 4047 5658 7186 8780 9966
0769 2473 4310 5783 7314 8787
0844 2554 4351 5896 7386 8831
0931 2580 4416 6034 7650 8977
1138 2803 4566 6097 7711 8979
1159 2928 4830 6173 7906 9046

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 145589
2nd Prize Rs.7000/- 68636
3rd Prize Rs.3500/-
09097 11190 20777 54114 63158
70460 77753 79479 92475 98114
4th Prize Rs.200/-
0087 1906 3330 3810 6336 6627 8052
8065 9050 9718
5th Prize Rs.100/-
1529 2714 2892 3103 4265 5278 5948
8010 8222 9241
6th Prize Rs.50/-
0004 1794 4055 5672 7154 7927 8941
0111 2318 4272 5813 7240 7972 9131
0236 2604 4329 5915 7339 8079 9146
0264 2633 4418 6018 7396 8125 9160
0406 2684 4518 6321 7421 8303 9257
0741 2698 4791 6322 7423 8353 9260
0899 2765 5067 6327 7492 8385 9373
0907 3148 5085 6380 7515 8469 9386
1208 3270 5148 6506 7532 8569 9749
1310 3376 5149 6876 7620 8606 9915
1478 3431 5216 6929 7653 8718
1534 3475 5360 6937 7701 8724
1657 3647 5489 6990 7756 8735
1687 3826 5612 7018 7776 8788
1793 4013 5621 7041 7854 8853

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:25/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 971711
2nd Prize Rs.7000/- 93239
3rd Prize Rs.3500/-
14515 25728 36349 47800 58417
69150 71206 71951 82290 82718
4th Prize Rs.200/-
2074 2823 3731 4449 5142 5680 7333
7793 7941 8579
5th Prize Rs.100/-
0572 0982 1400 3918 4564 7795 8824
9227 9463 9806
6th Prize Rs.50/-
0079 0956 2623 4228 5645 7676 9280
0093 1128 2722 4271 5757 7777 9301
0100 1138 2747 4318 5900 7839 9467
0157 1194 3198 4327 6027 7889 9511
0268 1335 3296 4434 6164 7909 9577
0286 1377 3413 4789 6202 7917 9676
0525 1433 3586 4852 6259 7958 9712
0551 1672 3591 4973 6340 8256 9816
0588 1760 3756 4983 6539 8297 9971
0627 2006 3865 5305 6680 8432 9977
0713 2180 4043 5314 6840 8521
0738 2210 4141 5342 6974 8534
0770 2237 4207 5390 7259 8884
0772 2280 4218 5517 7382 8929
0932 2565 4222 5587 7398 8940

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 513314
2nd Prize Rs.7000/- 46983
3rd Prize Rs.3500/-
13996 24448 35270 46361 57768
68344 68854 79374 81419 92634
4th Prize Rs.200/-
2261 3999 4853 5158 6577 6606 6934
9288 9395 9979
5th Prize Rs.100/-
1274 1868 3012 3408 3938 4917 7999
8242 9159 9461
6th Prize Rs.50/-
0218 2073 4458 5412 6943 8395 9405
0229 2181 4480 5610 6954 8437 9511
0346 2493 4587 5731 7101 8449 9656
0521 2500 4589 5869 7128 8477 9743
0561 2595 4667 5955 7140 8638 9749
0811 2754 4848 6041 7152 8786 9796
0861 2771 4868 6042 7487 8800 9879
1085 2973 4892 6230 7506 8836 9889
1113 3257 4895 6334 7649 8862 9906
1167 3293 4971 6349 7821 8937 9994
1304 3570 5183 6402 7873 8999
1434 3767 5292 6589 7985 9144
1697 4200 5308 6712 8093 9180
1733 4363 5358 6806 8212 9249
1846 4418 5405 6838 8345 9303

# శ్రీశైలంలో సిజెఐ చంద్రచూడ్

**శ్రీశైలం ప్రాజెక్టు, ఫిబ్రవరి25 , ప్రభాతవార్త:** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంకు శనివారంనాడు రాత్రి 7 గంటలకు భారతదేశ సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధనుంజయ వై.చంద్రచూడ్,ఆయన సతిమణి కల్పనాదాస్ వార్లు శ్రీశైలం మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు.ఈక్రమంలో ప్రదాన న్యాయమూర్తి దంపతులకు దేవస్థానం భ్రమరాంబ అతిథి గృహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి,ఏపి రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, తెలంగాణా రాష్ట్ర రిజస్ట్రార్ జనరల్ కె.సుజన,ఏపి దేవదాయశాఖ కమీషనర్ యం.హరిజవహర్‌లాల్,ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి,కర్నూలు ఎన్.శ్రీనివాసరావు,నంధ్యాల జిల్లా కలేక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్,జిల్లా ఏస్పి రఘువీర్‌రెడ్డి,జాయింట్ కలేక్టర్ టి.నిశాంతి,మండలి ఆధ్యక్షులు చక్రపాణిరెడ్డి,దేవస్థానం కార్యనిర్వహణాదాకారి ఎస్.లవన్నలు ఘనంగా పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.అదే విధంగా ప్రదాన న్యాయమూర్తి వెంట సుప్రింకోర్టు జడ్జి పిఎస్.నరసింహ ఆయన సతిమణి సత్యప్రభకు కూడా ఘనంగా స్వాగతం పలికారు.

# ఆలయాల అభివృద్ధికి చర్యలు

>> ప్రసాదం తయారీ సరకులు రూ.5కోట్లు టర్నోవరు ఉన్న కాంట్రాక్టర్లకు టెండరులో పాల్గొనే అర్హత కల్పించామన్నారు. డిజి స్థాయి అధికారి పర్యవేక్షణలో విజిలెన్స్ వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు.వీటి పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన ఐటీ బృందంతో ఏ రోజు డేటా ఆ రోజు పరిశీలించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. మూడు వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10లక్షల అభివృద్ధి చేస్తున్నామన్నారు. శ్రీశైలంలో ఆర్టీసీ డిపో నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించామన్నారు. గదులు కట్టించడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు.స్థలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు,భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18 మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతినపాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ప్రతి దేవాలయంలో భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు.రాష్ట్రంలో జీర్ణోద్దరణ స్థితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు.

# దాచేపల్లిలో దారుణహత్య

## గొడ్డలితో ముక్కలుగా నరికి దహనం

**దాచేపల్లి (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తనకు అడ్డువస్తున్నాడనే అక్రోశంతో మానవతా విలువలను మంటగలిపి అతి కిరాతకంగా గరికపాటి కోటేశ్వరరావు (45)ను ముక్కలు ముక్కలుగా నరికి ఆనవాళ్లు లేకుండా మిర్చి తోటలో పెట్రోల్ పోసి దహనం చేసిన సంఘటన దాచేపల్లి ఏపి మోడల్ స్కూల్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక నగర పంచాయితీ కార్యాలయంలో వాటర్ సప్లయ్ ప్లంబర్‌గా గరికపాటి కోటేశ్వరావు పనిచేస్తున్నాడు,అదే కార్యాలయంలో బొంబోతుల సైదులు వాటర్ సప్లై మెన్ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడని, కోటేశ్వరరావు తనకు అడ్డు వస్తున్నాడని అడ్డు తొలగించుకొనేందుకు పథకం ప్రకారం రెండు సంవత్సరాల నుండి పలకని సైదులు కోటేశ్వరరావుకి ఫోన్ చేయడం సమయానికి ఇంటికి వస్తానని రాకపోవడంతో కోటేశ్వరరావుకి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో బొంబోతుల సైదులుకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో అనుమానంతో కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు వెతుకలాట ప్రారంభించారు.ఏపి మోడల్ స్కూల్ వద్ద భారీ మంటలు రావడంతో అటుగా వెళుతుండగా వారికి సైదులు సైదులు కుమారుడు ఎదురవ్వగా కోటేశ్వరరావు గురించి అడిగారు. అయితే తమకేం తెలియదు అని సమాధానం ఇవ్వడంతో మంటలు వస్తున్న పొలంలోకి వెళ్లగా అప్పటికే 80శాతం ముక్కలు ముక్కలుగా కాలిన శరీర భాగాలు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సైదులును,అతని కుమారుని మరొకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతుని బంధువులు, బిసి సంఘాలు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ హంతకుడికి కఠిన శిక్ష పడాలంటూ అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.రాస్తారోకో చేస్తున్న బిసి సంఘ నాయకులతో మాట్లాడి మృతునికుటుంబానికి న్యాయం చేస్తామని హంతకునికి కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇవ్వడంతో బిసి సంఘీయులు,మృతుని బంధువులు రాస్తారోకోను విరమించారు.

## వారం - వర్జ్యం

26-2-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
సప్తమి తె.04-46; భరణి ఉ.08-11
వర్జ్యం రా.08-33 ల 10-11
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృషభం:** సంతానం గురించి ఆలోచిస్తారు. సమస్యలు పరిష్కారం.

**మిథునం:** శుభ కార్యాలకు అనుకూలం. సంతోషంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ప్రతికూలతలు ఉంటాయి. సామాన్య ధన లాభం.

**సింహం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు ఉంటాయి.

**వృశ్చికం:** మానసిక ఆందోళనకు లోనవుతారు. బంధువులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**మకరం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబ సౌఖ్యం.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మీనం:** వ్యాపారులకు లాభదాయకం. పుణ్యకార్యాలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మందుబాబుల్ని తాకట్టుపెట్టి అప్పుతెచ్చిన జగన్



## ఐదేళ్లలో ఐదువేల కోట్లు ఇసుకద్వారా ఆర్జిస్తున్నారు

### తిరుపతి యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్

**తిరుపతి,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగుసంవ్సరాలలో భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి కోల్పోయారని, జగన్ రెడ్డి పాలనలో బంగారు దొరుకుతుందేమో గానీ ఇసుక దొరకదని టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ విమర్శించారు. రాష్ట్రంలో ఇసుక అక్రమరవాణా ద్వారా జగన్‌రెడ్డి 3కోట్లు సంపాదిస్తున్నారని, ఏడాదికి వెయ్యికోట్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు.
ఇసుకద్వారానే వైఎస్సార్సీ నేతలు కోట్లు గడిస్తున్నారని మండిపడ్డారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వెయ్యిరూపాయలు ఉన్న ట్రాక్టర్ ఇసుక జగన్ పాలనలో 5వేలు చేరిందన్నారు. సిమెంట్ ధరలు 60శాతం పెరిగాయని, సిమెంట్ బస్తాకు జగన్‌కివాటా వెళుతుందని ఆరోపించారు. యువగళంపాదయాత్ర శిబిరంలో శనివారం ఉదయం భవననిర్మాణ కార్మికులతో టిడిపి యువనేత నారాలోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఎక్కువ ఇబ్బంది పడింది భవన నిర్మాణ కార్మికులేనని అన్నారు. అద్భుతమైన ఇసుక విధానం తీసుకువస్తానని 60మంది భవన నిర్మాణ కార్మికులను జగన్ చంపేశాడని ఘాటువిమర్శలు చేశారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుద్వారా సేకరించిన సెస్ నిధులు కూడా జగన్ ప్రభుత్వం సుమారుగా వెయ్యికోట్లు రూపాయలు పక్కదారి పట్టించారని ఆరోపించారు. కార్మికుల ఆడపిల్లలకు పెళ్లయితే ఒక్కొక్కరికి 20వేల రూపాయలు లెక్కన బోర్డు అందించే పెళ్లికానుక రద్దుచేశారని మండిపడ్డారు. కార్మికులకు 5లక్షల రూపాయలు బీమా రద్దుచేశారని, ప్రమాదంలో గాయపడి, వికలాంగులుగా మిగిలిన వారికిచ్చే 5లక్షలు ఆర్థిక సాయం రద్దుచేశాడన్నారు. కార్మికులకు తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేసిన పథకాలన్నీ జగన్‌రద్దుచేశాడన్నారు. కార్మికమంత్రి జయరామ్ ఎప్పుడైనా కార్మికుల సమస్యలు పట్టించుకున్నారా అని ప్రశ్నించారు.
నన్ను బూతులు తిట్టడం తప్ప మంత్రులు పీకింది ఏంటని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రాగానే మెరుగైన ఇసుక పాలసీని తీసుకువస్తామని, తక్కువధరకే ఇసుక అందిస్తామన్నారు. కోవిడ్ సమయంలో 10వేల రూపాయలు ఇస్తామని, జగన్‌రెడ్డి భవన నిర్మాణ కార్మికులను మోసం చేశారన్నారు. చివరకు మందుబాబుల్ని తాకట్టుపెట్టి జగన్ అప్పులు తెచ్చుకున్న ఘనుడని ఎద్దేవాచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే కార్మికుల సంక్షేమానికి పెద్దఎత్తున నిధులు ఏర్పాటు చేస్తామని, అన్నాక్యాంటీన్లు తెరచి నాణ్యమైన భోజనం అందిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతికి ఇద్దరు ఎమ్మెల్యేలని, ఒకరు కరుణాకర్‌రెడ్డి, మరొకరు అభినయ్‌రెడ్డి అని లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.
ఇళ్ల నిర్మాణాలకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు అనుమతులు ఇవ్వాలంటే లక్ష రూపాయల నుంచి 5లక్ష రూపాయలు వసూలుచేస్తున్నాని, ఈ డబ్బంతా సాయంత్రానికి అభినయ్‌రెడ్డికి చేరుతుందన్నారు. ఇళ్లలో బోరు వేయాలన్నా లక్షరూపాయలు పంపాల్సిందేనని, ఇలా అనుమతుల పేరున అభినయ్‌రెడ్డి 500 కోట్లు రూపాయలు దోచుకున్నారని లోకేష్ ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి గంజాయిపై వ్యతిరేకంగా పోరాతున్నానని పైకి బిల్డప్‌ఇస్తున్నారని, ఆకస్మిక తనిఖీలంటూ రోడ్డుపైకి వచ్చి హడావిడి చేస్తున్నారన్నారు. నగరంలో డ్రగ్స్,గంజాయి ఇంతగా పెరిగే యువత పెడదోవ పట్టడానికి కారణమైంది ఈ ఎమ్మెల్యే కుమారుడా? కాదా అని దీనిపై విచారణ చేస్తే కరుణాకర్‌రెడ్డి కుమారుడే దోషి అని తెలుతుందన్నారు.
ఇంకా పలు ఆరోపణలు గుప్పించారు. అంతకుముందు భవననిర్మాణ కార్మికులు తమ సమస్యలు, భవనాల పనులు లేకపోవడంతో జీవనం కోల్పోయామని, తినడానికి తిండి లేకుండా ఉందని, కనీసం గుర్తింపుకార్డులుఇవ్వడంలేదని, బీమా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



# శ్రీనివాససేతు అందుబాటులోకి తేవాలి

## పాదచారులకు వీలుగా పేవ్‌మెంట్ నిర్మించాలి :టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకు వచ్చే యాత్రికులు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి నగరంలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాససేతు మూడవదశ పనులను మార్చి 15లోపు పూర్తిచేసి, అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ పనులు ఇప్పటికే 89శాతం దాదాపు పూర్తయ్యిందని, మిగిలిన పనులను త్వరగా చేపట్టాలన్నారు. రేణిగుంట రోడ్డు, తిరుచానూరు మార్గంలో జరుగుతున్న శ్రీనివాససేతు పనులను శనివారం ఇఒ ధర్మారెడ్డి టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఎసి ఎఒ బాలాజీ, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమఅంజలి, ఎస్ఇ మోహన్‌తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాససేతు మూడవదశలో నిర్మాణంలో ఉన్న దాదాపు 6 స్టీల్ గర్డర్‌లను రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని ఏప్రిల్ 15లోపు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 15లోపు శ్రీనివాససేతు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చూడాలన్నారు. పాదచారులు నడిచేందుకు వీలుగా ఫేవ్‌మెంట్లు, కాలువలను పూర్తిచేయాలన్నారు. శ్రీవారి భక్తులు సాఫీగా కొండకుచేరుకునేందుకు వీలుగా తిరుపతినగరంలో నిర్మాణంలో 'శ్రీనివాససేతు' రెండుదశలు యాత్రికులకు సౌకర్యవంతంగా ఉన్నాయన్నారు. మూడవ దశ పూర్తయితే ట్రాఫిక్ కష్టాలు ఉండవన్నారు.

# వివేకా హత్యకేసులో వాస్తవాలతో వైఎస్సార్సీలో గుబులు

## టిడిపి కార్యాలయాలపైదాడులు ఎంతవరకు సమంజసం: మాజీమంత్రి యనమల

**తిరుపతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీమంత్రి, కాంగ్రెస్ నాయకుడు వైఎస్ వివేకా నందరెడ్డి హత్యకేసులో వాస్తవాలు వెలుగులోకి వస్తుండటంతో వైఎస్సార్సీ నాయకులు గుబులు పట్టుకుందని, ఏ సమయంలో ఏమి జరుగుతుందో, ఎవరిని ప్రశ్నిస్తారోనని భయంతో ప్రతిపక్షాలపై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని టిడిపి మాజీ మంత్రి,పోలిట్‌బ్యూరోసభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. సిబిఐ విచారణ సాగుతుండటంతో వైఎస్సార్సీ భయంతో ఆరోపణలు చేస్తోందన్నారు. ఈ దుర్మార్గపు పరిపాలనకు చరమగీతం పలకబోతున్నామని అన్నారు.లోకేష్ పాదయాత్రకు వైఎస్సార్సీ నాయకులు, వారి అండచూసుకుని పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం ధర్మమేనా అని ప్రశ్నించారు. భారతదేశంలో జన్మించిన ప్రతి వ్యక్తి ఎవరైనా సరే పాదయాత్ర చేయవచ్చని, మానవహక్కులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ ముఖ్యనాయకులపై సిబిఐ విచారణ చేస్తుండటంతో, ఫ్రస్టేషన్‌తో దాన్ని పక్కదారిపట్టించడానికి టిడిపి కార్యాలయాలపై దాడులు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. వివేకా హత్యలో అవినాష్ దొరికిపోయిన దొంగ అని ఆరోపించారు.
సంక్షేమ పథకాలు అమలుచూసి టిడిపి ఓర్వలేనితనంతో అడ్డంకులు సృష్టిస్తున్నారని వైఎస్సార్సీ మంత్రులు, నాయకులు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుందన్నారు. వైఎస్సార్సీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలుచేసినా 2024లో టిడిపి గెలుస్తుందని, ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని యనమల జోస్యం చెప్పారు.

# టిటిడిని వ్యాపార కేంద్రంగా మార్చేశారు!

## దర్శన టిక్కెట్లకు, గదులకు రేటు నిర్ణయించారు : మాజీ బోర్డు సభ్యుడు బోండా ఉమ



**తిరుపతి, ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రాన్ని వైఎస్సార్సీ నాయకులు,టిటిడి అధికారులు వ్యాపారకేంద్రంగా మార్చేశారని టిడిపి ఎమ్మెల్యే, టిటిడి మాజీ బోర్డు సభ్యుడు బోండా ఉమ ఆరోపించారు. దర్శన టిక్కెట్లకు, గదులకు రేటు నిర్ణయించారని మండిపడ్డారు. తిరుమల పవిత్రతను వైఎస్సార్సీ నాయకులు దెబ్బతీశారని, ఇష్టానుసారంగా దర్శన టిక్కెట్లు ధరలు పెంచేశారన్నారు. శ్రీవాణి దర్శన టిక్కెట్లుపై భార్యాభర్తలు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లాలంటే 20వేల రూపాయలు ఖర్చు చేసుకోవాల్సి వస్తోందన్నారు. తిరుమల దేవుడంటే జగన్‌కు నమ్మకం లేదని, ముఖ్యమంత్రి అయిన తరువాత కుటుంబసమేతంగా ఏ రోజు అయినా దర్శనానికి వచ్చావా?స్వామివారికి పట్టువస్త్రాలు కుటుంబ సమేతంగా బహుకరించావా అంటూ ప్రశ్నించారు. స్వామివారి ప్రతిష్టకు భంగం కలిగించేలా వైఎస్సార్సీ నాయకుల తీరు తయారైందన్నారు. తిరుమలలో శ్రీవెంకటేశ్వరస్వామి పింక్ డైమండ్ ఏమైందో విజయసాయి రెడ్డి చెప్పాలని, గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు వైసిపి నాయకులు మాట్లాడిన మాటలకు ఇప్పుడు కట్టుబడి ఉన్నారా అని బోండా ఉమ డిమాండ్‌చేశారు. గతంలో బోర్డు సభ్యుడిగా తాను ఉన్నపుడు భక్తులకు ఇబ్బంది పెట్టేలా వ్యవహరించలేదని, దోచుకోవడమే పనిగా వైఎస్సార్సీ పెట్టుకుందన్నారు. వైఎస్సార్సీ నాయకులు సెటిల్‌మెంట్లు, భూ కబ్జాలు చేస్తుండటంతో తిరుపతి ప్రజలు భయపడుతున్నారన్నారు. శనివారం యువగళం వేదికపై మీడియాతో మాట్లాడారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని మాటిచ్చిన జగన్ నాలుగేళ్లు అవుతున్నా ఎందుకు చేయలేదని, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అవస్థలుపడుతున్నారని ధ్వజమెత్తారు.

# షార్‌లో సరికొత్త రాకెట్ అనుసంధాన భవనం సిద్ధం



## పిఐఎఫ్‌లోనే పిఎస్ఎల్‌వి-సి55 అనుసంధానం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో రాకెట్ అనుసంధాన భవనాన్ని సిద్ధం చేసింది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి (పిఐఎఫ్)లోనే ఇక కొన్ని రాకెట్లను అనుసంధానిస్తారు. పదేపదే రాకెట్ ప్రయోగాలకు ఈ అనుసంధాన భవనం ఉపయోగపడుతుంది. శ్రీహరికోటలో కొన్నేళ్లుగా దీని నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతానికి రాకెట్‌ను ఇందులోనే అనుసంధానించేందుకు శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. అధికారికంగా ఈ పిఐఎఫ్‌ను ఇప్పటికే ప్రారంభించేశారు. మార్చి నెల చివరిలో షార్ నుంచి ప్రయోగించనున్న పిఎస్ఎల్‌వి-సి55 రాకెట్‌లోని అన్ని దశలను ఈ భవనంలోనే అనుసంధానం చేస్తారు. పూర్తిగా ఇంటిగ్రేషన్ అయిన తర్వాత లాంచ్ ప్యాడ్‌కు రాకెట్‌ను తరలించి ప్రయోగానికి సిద్ధం చేస్తారు. అనుసంధాన భవనంలోనే ద్రవ ఇంధన దశలను నింపుతారు.

**కోర్ అలాన్ తరహాలో పిఎస్ఎల్‌వి-సి55 రాకెట్**

శ్రీహరికోట నుంచి త్వరలో జరగనున్న పిఎస్ఎల్‌వి సి55 రాకెట్‌ను క్రింది భాగంలో స్ట్రాపాన్లు లేకుండా నిర్మిస్తున్నారు. ఈ తరహా పిఎస్ఎల్‌విని కోర్ అలాన్ అంటారు. తక్కువ బరువు గల ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి ఘన ఇంధన స్ట్రాపాన్లు లేకుండా రాకెట్‌ను నిర్మిస్తారు. ప్రస్తుతం పిఎస్ఎల్‌వి-సి55 రాకెట్‌లో రెండు కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. ఇందులో టెలోస్-2 ఉపగ్రహం బరువు 745 కిలోలుగా ఉంది. మరో మినీ ఉపగ్రహంతో పాటు మరో 8 సూక్ష్మ పేలోడ్లను ప్రయోగిస్తున్నారు. ఈ పేలోడ్లు అంతరిక్షంలో నాల్గవ దశ ముగిసిన తర్వాత సోలార్ ప్యానళ్లు పనిచేసే విధానాన్ని భూకేంద్రాల నుంచి గుర్తిస్తారు. ఇది ఒక సరికొత్త ప్రయోగాత్మకమైన విధానంగా శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఈ రాకెట్‌ను మార్చి నెలాఖరు ఏప్రిల్ మొదటి వారంలోగా శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగిస్తున్నారు. పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటిలో అనుసంధానం పనులు జరుగుతున్న కారణంగా ఈ ప్రయోగానికి ప్రాధాన్యత ఏర్పడింది.

# అప్పర్‌భద్రను ఆపాల్సిన బాధ్యత ఇద్దరు ముఖ్యమంత్రులదే

## అప్పరభద్ర నిర్మాణంతో రాయలసీమకు అన్యాయం

## తుంగభద్ర జలాలను కాపాడుకుందాం

## ఆర్‌సిఎస్ కమిటీ ఛైర్మెన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



శనివారం పాత్రికేయులతో మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**మంత్రాలయం(కోసిగి),ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** కర్ణాటక ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టను ఆపాల్సిన బాధ్యత రెండు తెలుగు రాష్ట్రాలైన ఏపి,తెలంగాణ సిఎంలు జగన్‌మోహన్‌రెడ్డి,కెసిఆర్‌లపై ఉందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మెన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం కోసిగి మండల పరిధిలో ఉన్న ఆర్‌డిఎస్ ఆనకట్టను పరిశీలించి, తుంగభద్ర జలాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అప్పర్‌భద్ర ప్రాజెక్టను ఆపాలని కోరుతూ ఆర్‌డిఎస్‌నుండి ఆదోని వరకు చేపట్టిన పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే తుంగభద్ర నదిలో నీరులేక ఆదోని పశ్చిమ ప్రాంతం ఎడారిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తుంగభద్రకు హక్కుగా ఉండే నికర జలాలైన ఆర్‌డిఎస్ కుడికాలువ,వేదావతి,గుండ్రేవుల నిర్మాణం చేపట్టకుండా పాలకులు ఇక్కడి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.తక్షణమే పాలకులు చొరవ తీసుకొని అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపి రాయలసీమ వాసులకు సాగు,తాగునీరు అందించాలని కోరారు.అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించి సుమారు రూ.5300 కోట్లు నిధులు కేటాయించడం దారుణమన్నారు.తుంగభద్ర నికర జలాలు రాయలసీమ వాసులకు గుండెకాయ లాంటిదన్నారు.ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం రాయలసీమ వాసుల గొంతు కోయడమే అన్నారు.ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపితే ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి,కెసి కెనాల్‌లకు చుక్క నీరు కూడా రావని తెలిపారు.నాలుగురోజుల పాటు ఈ పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు.రాయలసీమ వాసులను నాయకులు కీలు బొమ్మలుగా చూస్తున్నారన్నారు.
ఇంత జరుగుతున్నా రాయల సీమ ఎంఎల్ఏలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.ఈ అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణంతో రాయలసీమ వాసులతో పాటు తెలంగాణ,కర్ణాటకలోని బళ్ళారి జిల్లా వాసులు కూడా తీవ్రంగా నష్టపోతారన్నారు.ఈ పాదయాత్ర 25న ప్రారంభమై ఈ నెల 28వ తారీఖున ముగుస్తుందన్నారు.కాబట్టి ఇప్పటికైనా రాయలసీమ నాయకులు మేల్కొని ఈ అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపాలని కోరారు.

# శ్రీకాళహస్తిరూపురేఖలు మార్చేస్తాం



సన్మాన సభలోమాట్లాడుతున్న బియ్యపుమధుసూధనరెడ్డి

## సన్నిధివీధిలో 100 అడుగుల రోడ్డు

## దేవస్థానం సన్మాన సభలో ఎంఎల్ఎ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టిన మాస్టర్ ప్లాన్ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో విశేషసేవలందించిన అధికారులకు శనివారం ధూర్జటి కళా ప్రాంగణంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన సన్మాన సభను ఏర్పాటు చేసారు. సభను ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సభలో ఎంఎల్ఎ బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి మూడేళ్లలో జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సంఖ్య లక్షల్లో ఉంటుందని వివరించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాలకు సంబంధించి అభివృద్ధికి రాజీపడేది లేదన్నారు. ఆలయ అభివృద్ధియే లక్ష్యంగా పని చేస్తామన్నారు. శ్రీరామమందిరం నుంచి టూరిస్టు బస్టాండు వరకు 100 అడుగుల రోడ్డును నిర్మిస్తామని అక్రమణలను తొలగిస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రకటించారు. శ్రీకాళహస్తి రూపు రేఖలనుమార్చేటానికి శివా టు శివారోడ్డును త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు వివరించారు.

**నభూతో అన్నట్లు శివరాత్రి:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ ఏడాది నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నభూతో అన్నట్లు నిర్వహించటానికి సహకరించిన ప్రతి ఒక్కరు అభినందనీయులే అన్నారు. ముఖ్యంగా మున్సిపల్, పోలీసు,ఇరిగేషన్, విద్యుత్ శాఖలతో దేవస్థానం ఉద్యోగులు సమన్వయంతో పని చేయటంతోనే శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయన్నారు. పట్టణాన్ని శోభాయమానంగా తీర్చి దిద్దుటకు బట్టర్ ఫ్లై లైట్లు ఏర్పాటు చేస్తామని ఇందులో ఓం నమఃశివాయః అనే విధంగా పంచాక్షరిని రూపొందిస్తునట్లు ఎంఎల్ఏ మధుసూదనరెడ్డి వివరించారు.
తాను మూడవ శివరాత్రి నిర్వహించామని ఏ ఏడాది కా ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఇక గిరిప్రదక్షిణకు భక్తులు ఈ సారి తండోపతండాలుగా హాజరయ్యారని వివరించారు. తిరుణ్ణామలై గిరిప్రదక్షిణ ఇంతగా గుర్తింపుకు రావటానికి నాడు సినీ నటుడు రజనీకాంత్ చొరవతో గుర్తింపు వచ్చిందని ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరుని గిరిప్రదక్షిణకు సుమారు 3లక్షల మంది హాజరయ్యారని వివరించారు.ఏడాది కాలంలో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవచూపి పురాతన ఆలయాల్లో పనులు చేసి కుంభాభిషేకం జరిపించారని అభినందించారు. తల్లిదండ్రులను పూజించిన వారిని భోళా శంకరుడు కరుణిస్తాడని అష్టైశ్వర్యాలు అందిస్తాడని తల్లిదండ్రుల సేవలను విస్మరించరాదని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి వివరించారు.

**సహకరించిన అధికారులకు సత్కారం:**

శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా 12 రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండ శ్రమించి సహకరించి విజయవంతం చేసిన ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్,శానిటరి, ఇరిగేషన్, అర్అండ్‌బి, మెడికల్,రెవెన్యూ,మున్సిపల్, అగ్నిమాపక శాఖ, ఆర్‌డిఒ, సిపిటిఒ, ఎంపిడిఒ, ట్రాఫిక్ పోలీసు, టెంపుల్ కాంట్రాక్టర్స్, ఉచిత సేవకులు, భ్రమరాంబ మహిళా ఉచిత సేవా సమితి మహిళలను సభలో సత్కరించారు. సభావేదికపై అతిధులతో పాటు ఇఒ సాగర్‌బాబు, పాలకమండలి సభ్యులు మున్నారాయల్,పసల సుమతి, కొండూరు సునీత,, రమాప్రభ,లక్ష్మీ, మహీధర్‌రెడ్డి,మల్లికారుజన్‌రెడ్డి,జూలుగంటి సుబ్బారావు, చింతామణి పాండు, శ్రీదేవి,శోభా,నీలా తదితరులు పాల్గొన్నారు.



# రామసుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం

**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల శాసన మండలి వైఎస్సార్సీ అభ్యర్థి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. టిడిపి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి రమణయ్య నామినేషన్ చెల్లకపోవడంతో రామసుబ్బారెడ్డి ఎన్నిక లాంచనప్రాయమే అయింది. స్వతంత్ర అభ్యర్థి రమణయ్య ప్రతిపాదించిన ఆరుగురిలో ముగ్గురు తాము అభ్యర్థిని ప్రతిపాదిస్తూ సంతకాలు చేయలేదంటూ రిటర్నింగ్ అధికారికి శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేశారు. దీంతో స్వతంత్ర అభ్యర్థిపై కేసు నమోదుచేసినట్లు ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థి రామసుబ్బారెడ్డి దాఖలు చేసిన మూడు సెట్ల నామపత్రాలు చెల్లుబాటు అయ్యాయని ప్రకటించడంతో రామ సుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమమైంది.

# రాష్ట్రంలో అధికారంలోకొచ్చేది బిజెపి..జనసేన ప్రభుత్వమే


## వారసత్వ రాజకీయాలకు మేం వ్యతిరేకం.. ప్రధాని మోడీ చేసిన అభివృద్ధిచూపి ఓట్లు అడుగుతాం: రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు



శనివారం కుప్పంలో మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు

**కుప్పం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వచ్చేది భారతీయ జనతాపార్టీ, జనసేన ప్రభుత్వమేనని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు పేర్కొన్నారు. శనివారం రాత్రి కుప్పంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తాము జనసేనతోనే పొత్తు పెట్టుకుంటామని తాము వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో జనసేనతో కలసి పోటీ చేస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపి ఓట్లు అడుగుతామన్నారు. పార్టీని ఇబ్బంది పెట్టాలని చూసే వారి గురించి తాను స్పందించనని, గాలి మాటలు పట్టించుకోనని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇస్తే రాజధాని కట్టలేదని ఆయనది విపరీతమైన దోపిడీ అని విమర్శించారు. రాష్ట్రంలో సిఎం జగన్‌కు మించిన లబ్దిదారులు ప్రధాని మోడీకి ఉన్నారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలను ఆకట్టుకోవడం, విదేశీ వ్యవహారాలు నడపడంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి, ప్రధాని మోడీ పనితీరు అమోఘంగా ఉన్నాయన్నారు. జి 20 దేశాలకు నాయకత్వం వహించి 120 దేశాల సమస్యలు తీర్చేలా ప్రధాని మోడీ బాధ్యతలు తీసుకున్నారన్నారు. దేశంలో డిఫెన్స్ రంగంలో పరిశ్రమలు రావడం, హైడ్రోజన్ బస్సులు, లిథియం బ్యాటరీ పరిశ్రమలు రానుండడం గర్వకారణమన్నారు. జపాన్ దేశానికి మంచి భారత్‌లో ఫోర్ వీలర్లు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. దేశంలో పర్యావరణ రహిత వాహనాలు నడుస్తున్నాయన్నారు. కరోనాతో చైనా, ఆర్థికమాంద్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా భారతదేశం అన్ని విధాలా ముందుకు సాగుతోందన్నారు. అన్ని రాష్ట్రాల అభివృద్ధే దేశాభివృద్ధి అని పేర్కొన్నారు. 8లక్షల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దేశంలో 59రకాల సంక్షేమ కార్యక్రమాలు ప్రధాని మోడీ అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 90లక్షల కుటుంబాలకు ఉచితంగా బియ్యం అందిస్తున్నామన్నారు. ఉచితబియ్యంకు సిఎం జగన్‌కుఎలాంటి సంబంధం లేదన్నారు. ఉచిత బియ్యాన్ని డిపోల్లోనే పంపిణీ చేయాలని అలాగే ప్రధాని మోడీ ఫోటో వేయాలన్నారు. ప్రధాని మోడీ విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి తదితర రంగాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సర్వశిక్ష అభయాన్ ద్వారా 32శాతం నిధులు కేంద్రం అందిస్తోందన్నారు. ఉపాధిహామీ పథకంలో ప్రతి కూలీకి ఏడాదికి రూ 2.25లక్షలు అందించడం జరుగుతోందన్నారు. దేశంలో ఫోర్‌వేలు, రైల్వేలు, ఎయిర్‌వేస్ అన్నీ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కడప, కర్నూలుతో పాటు తిరుపతిలో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టును సైతం అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో పోటీ చేయడం జరుగుతోందని ఎన్నికల్లో విజయం సాధించేలా గట్టిప్రయత్నాలు సాగుతున్నాయన్నారు.

# రాష్ట్రంలో జగన్ పీనల్‌కోడ్ అమలవుతోంది



## యనమల రామకృష్ణుడు

**మంగళగిరి, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్ పీనల్‌కోడ్ అమలవుతోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు,మాజీమంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విచ్చలవిడిగా రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని ఆరోపించారు. రాజధానిపై వైఎస్సార్సీ నేతలు రోజుకో మాట మాట్లాడుతున్నారన్నారు.గతంలో పాదయాత్రలను అడ్డుకున్న చరిత్ర ఎక్కడాలేదని, పాదయాత్రలను అడ్డుకోవడం జగన్ పాలనలోనే చూస్తున్నామని ఎద్దేవచేశారు.నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే మైకులు లాక్కుంటారు.స్టూల్ తీసేస్తారని మండి పడ్డారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలు వైఎస్సార్సీకి పట్టవా? ప్రజల్ని చైతన్యవంతులను చేసే ప్రయత్నాన్ని అడ్డుకుంటారా? అని ప్రశ్నించారు. విమర్శలకు సమాధానం చెప్పాలిగానీ..ఎదురుదాడిచేస్తారా? అంటూ నిలదీశారు. ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇప్పటికే వైఎస్సార్సీ ప్రభుత్వంపై అనేకవిమర్శలు వచ్చాయి. ప్రతిపక్షాలను అణచివేసి లాభం పొందాలనుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో లిక్కర్‌పై వచ్చే సంపదంతా ఎటుపోతోంది? ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.కోట్ల విలువైన మైనింగ్,ఇసుక దోచేస్తున్నారని,రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని యనమల రామకృష్ణుడు విమర్శించారు.

# వీధి కుక్కల నియంత్రణ అంతంతే!

తిరుమలరావు

రాష్ట్ర వ్యాప్తంగా వీధి కుక్కల నియంత్రణ విషయంలో మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు చేతులెత్తేసాయి. వీటి నియంత్రణ, వీటి సంరక్షణకు ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో నిధులు సరిపోవడం లేదు. మరోవైపు కేటాయించిన నిధులలో భారీగా అవినీతి చోటు చేసుకోవడంతో కుక్కల నియంత్రణ, సంరక్షణ అటకెక్కింది. కుక్కల కారణంగా పేద, మధ్య కుటుంబాలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుక్కకాటు వల్ల మృత్యువాత పడుతున్నారు. మరోవైపు కుక్కలను నియంత్రించేందుకు వెటర్నరీ విభాగంలో పూర్తిస్థాయిలో కూరుకుపోయింది. వీటి నియంత్రణకు సంబంధించిన చర్యలు తీసుకుంటే రాష్ట్రంలో వీధికుక్కల సంఖ్య ఇంత పెరిగే అవకాశం ఉండదు. కానీ అలా చేయడం లేదు. వీధి కుక్కలను ఒకచోట నుంచి పట్టుకుపోయి మరొక చోట వదులుతున్నారు. అక్కడి నుంచి ఫిర్యాదు చేస్తే మరొక చోట వదిలేయడం చేస్తున్నారు. అంతేతప్ప వాటి నియంత్రణ విషయంలో ఖచ్చితమైన చర్యలు తీసుకున్న దాఖలు లేవు. దీంతో వీటి కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతి సంవత్సరం బడ్జెట్ లెక్కల్లో కుక్కల నియంత్రణ, ఇతరాల ఖర్చు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది రూపాయలు ఖర్చు చూపిస్తున్నారు. ఫలితాలు మాత్రం శూన్యం అని చెప్పొచ్చు. ఇక హైదరాబాద్ నగర వాసులకు ఎటువైపు నుంచి ఏ రూపంలో మృత్యువు తరుముకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి క్షేమంగా వచ్చేది డౌటే అంటున్నారు. రహదారులపై ప్రయాణం చేసేటప్పుడు రహదారులు బాగా లేక ప్రమాదాలు, ఓపెన్‌నాలాలు, డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా లేకపోవడంతో నాలాల్లో పడిపోవడం, కొట్టుకుపోవడం జరుగుతున్నాయి. హోర్డింగ్‌లు కుప్పకూలిపోవడం ఇలాంటి సంఘటనలు షరామామూలే అని చెప్పవచ్చు. ఏ శాఖను పరిశీలించినా అధికారుల నిర్లక్ష్యం తాండవం చేస్తుంది. వీధికుక్కల విషయంలో గత కొంత కాలంగా అధికారులు చేతులెత్తేశారు. దీంతో ఈ వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా అంబర్‌పేటలో నాలుగు సంవత్సరాల ప్రదీప్ మృతి అందరి హృదయాలను కలిచివేసింది. బయటకు వెళ్లిన చిన్నారిని కుక్కలు దాడి చేసి చంపేసిన హృదయ విదారకర సంఘటన చూస్తే అధికారుల తీరుపై ఎవరికైనా ఆగ్రహం తెప్పించకమానదు. హైదరాబాద్ నగరాన్ని అలా తీర్చిదిద్దుతాము, ఇలా తీర్చిదిద్దుతామంటూ ప్రకటన చేస్తున్న నాయకులు ఈ సంఘటనపై నోరుమెదపడం లేదు. నగరంలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఓ నాలుగు రోజులు హడావుడి చేయడం, సమీక్షలు నిర్వహించడం, ఆ



తరువాత మరిచిపోవడం బల్దియాకు మామూలే. హల్‌చల్ చేయడం తప్ప చేసేదే ఏమీ ఉండదు. ఇక నగరంలో కుక్కకాట్లు ప్రతి సంవత్సరం 60 నుంచి 70వేలకు పైగా ఉంటున్నాయి. కుక్కకాట్ల విషయంలో సరైన చర్యలు లేకపోవడం, కుక్కల నియంత్రణ విషయంలో అధికారులు శ్రద్ధ తీసుకోకపోవడంతో జనాలు ఒక్కొక్కసారి రోడ్ల మీదకు రావాలంటే ఆందోళన చెందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అధికారుల అవినీతి, సంవత్సరాల తరబడి పాతుకుపోవడం, అన్ని కలిసి ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయి. కుక్కల నియంత్రణ కోసం జిహెచ్‌ఎంసి పరిధిలో పెద్ద యంత్రాంగమే ఉంది. కానీ ఈ యంత్రాంగం పనిచేసిన దాఖలాలు కనిపించవు. కుక్కల నియంత్రణకు సంబంధించి ప్రతిసంవత్సరం పాతికకోట్ల రూపాయల మేర ఖర్చు అవుతుందని లెక్కలు చెప్తున్నాయి. ఉద్యోగుల జీత భత్యాలు మొదలు, కుక్కల నిర్వహణ, వాటికి సంబంధించిన ఆహారం, వాహనాలు, ఇతరాలు అన్ని కలిసి భారీ వ్యయం అవుతున్నాయి. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. నగరంలో సర్కిల్‌కు ఒకటి చొప్పున ఉన్న డాగ్ స్క్వాడ్‌లోని రెండు బృందాలు ప్రత్యేకంగా కుక్కలు నియంత్రణ కోసం చర్యలు చేపట్టాల్సి ఉంది. పకడ్బందీగా చర్యలు చేపట్టేందుకు ఏజెన్సీలను నియామకం చేసింది. కానీ ఏజెన్సీ ప్రతినెల బల్దియా ఖజానా నుంచి డ్రా చేస్తుంది. కానీ కుక్కల నియంత్రణ విషయంలో ఫెయిల్ అయింది. నగరంలో రోజు జరుగుతున్నకుక్కకాట్ల లెక్కలు చూస్తే అధికారుల తీరు స్పష్టంగా తెలిసి పోతుంది. అయితే ఈ ఏజెన్సీలు పలువురు అధికారులకు సంబంధించినవే కావడంతో చర్యలు తీసుకోవడంలో వెనకంజ వేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు కుక్కల సంఖ్య పెరగకుండా వీధి కుక్కలను పట్టు కొచ్చి, వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి వైద్యం అందించిన తరువాత దాన్ని వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఒక్కో కుక్కకు రూ.1500 స్టెరిలైజేషన్ కోసం ఖర్చు చేస్తున్నామంటూ అధికారులు లెక్కలు చూపుతున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్లు చేసినప్పటికీ కుక్కల సంఖ్య ఈ విధంగా ఎందుకు పెరుగుతుందో తెలియాల్సి ఉంటుంది. మరోవైపు కుక్కలు కాటువేసినా, రేబీస్ రాకుండా వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంది. కానీ ఈ వ్యాక్సిన్ విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా పలు గ్రామాలు, మున్సిపాలిటీలలో రేబీస్ వ్యాక్సిన్ కొరత సైతం వేధిస్తుంది. దీంతో కుక్కలు కరిచినప్పుడు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇక గ్రామాలలో వెటర్నరీ అధికారులు ఎవరూ లేకపోవడంతో మరింత అధ్వాన్నంగా మారింది. కుక్కలు కరిచిన తరువాత వారు సమీప మండలాలు, పట్టణాలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రాణసంకటంగా మారుతున్నది. డాగ్ క్యాచింగ్, స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ వంటి విధుల కోసం జిహెచ్‌ఎంసిలోని వెటర్నరీ విభాగంలోని పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే కాకుండా, నాలుగు ఏజెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. ఈ ఏజెన్సీల్లో డాగ్ స్నాచర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఒక్కొక్కరికి రూ.15,500 జీతంగా చెల్లించాల్సి ఉండగా, ఏజెన్సీ నిర్వాహకులు, వెటర్నరీ అధికారులు కుమ్మక్కై కేవలం రూ.9000 నుంచి రూ.10,000 మధ్య చెల్లిస్తున్నట్లు సమాచారం. నగరంలో కుక్కలు స్వైర విహారం చేసే కుక్కలను యానిమల్ కేర్ సెంటర్‌లకు పంపించాల్సి ఉంటుంది. దీని కోసం ఐదు యానిమల్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేశారు. యానిమల్ కేర్ సెంటర్‌లకు తరలించి మొదట వాటిని పరీక్షించాలి. స్టెరిలైజేషన్ ఆపరేషన్ జరిగిందా? లేదా అన్న విషయాన్ని నిర్ధారించుకుని, ఒకవేళ జరగకపోతే వెంటనే స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించిన తరువాత వాటిని కేర్‌లో సెంటర్‌లో కొద్ది రోజులు ఉంచిన తరువాత వాటిని పంపించాల్సి ఉంటుంది. అయితే వాటికి యానిమల్ కేర్ సెంటర్‌లో ఉన్నప్పుడు మంచి ఆహారాన్ని అందించాల్సి ఉంటుంది. కానీ అధికారులకు కుక్కలు పెట్టే ఆహారంలో సైతం కక్కుర్తిపడుతున్నారు. దీంతో అవి బయటకు వచ్చి చెత్తాచెదారం తింటున్నాయి. ఇలా కుక్కల ఆహారం విషయంలో కక్కుర్తి పడుతున్నారు. మరోవైపు కింది స్థాయి ఉద్యోగుల విషయంలో అదే పరిస్థితి నెలకొంది. ఇలా అడుగడుగునా కుక్కల నిధులను బొక్కేస్తుండడంతో కుక్కల నియంత్రణ కష్టతరంగా మారి, ప్రజల ప్రాణాలపైకి తెస్తుంది. ఈ విషయంలో ఉన్నతస్థాయి అధికారులు కార్యాలయాల్లో సమీక్ష నిర్వహించకుండా క్షేత్రస్థాయిలో పర్యటన చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా వీధి కుక్కల నియంత్రణ విషయంలో చర్యలు తీసుకోకపోతే ప్రజలకు ప్రాణసంకటంగా మారే ప్రమాదం ఉంది. ●

కుక్కల సంఖ్య పెరగకుండా వీధి కుక్కలను పట్టు కొచ్చి, వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి వైద్యం అందించిన తరువాత దాన్ని వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఒక్కో కుక్కకు రూ.1500 స్టెరిలైజేషన్ కోసం ఖర్చు చేస్తున్నా మంటూ అధికారులు లెక్కలు చూపుతున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్లు చేసినప్పటికీ కుక్కల సంఖ్య ఈ విధంగా ఎందుకు పెరుగుతుందో తెలియాల్సి ఉంటుంది. మరోవైపు కుక్కలు కాటు వేసినా, రేబీస్ రాకుండా వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంది. కానీ ఈ వ్యాక్సిన్ విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా పలు గ్రామాలు, మున్సిపాలిటీలలో రేబీస్ వ్యాక్సిన్ కొరత సైతం వేధిస్తుంది. దీంతో కుక్కలు కరిచినప్పుడు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇక



గ్రామాలలో వెటర్నరీ అధికారులు ఎవరూ లేకపోవడంతో మరింత అధ్వాన్నంగా మారింది. కుక్కలు కరిచిన తరువాత వారు సమీప మండలాలు, పట్టణాలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రాణసంకటంగా మారుతున్నది. డాగ్ క్యాచింగ్, స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ వంటి విధుల కోసం జిహెచ్‌ఎంసిలోని వెటర్నరీ విభాగంలోని పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే కాకుండా, నాలుగు ఏజెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. ఈఏజెన్సీల్లో డాగ్ స్నాచర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 15,500 జీతంగా చెల్లించాల్సి ఉండగా, ఏజెన్సీ నిర్వాహకులు, వెటర్నరీ అధికారులు కుమ్మక్కై కేవలం రూ.9000 నుంచి రూ.10,000 మధ్య చెల్లిస్తున్నట్లు సమాచారం.

---

మహారాష్ట్ర

# మారిన గురి!

ఎ.వి.వి ప్రసాద్

శివసేనలో వర్గపోరు పరాకాష్ఠకు చేరుకొంది. మహారాష్ట్రలో అసలైన శివసేన ఏది?అనే తర్జనభర్జనలో అటు నాయకులు, ఇటు కార్యకర్తలు తలలు పట్టుకొంటున్న దశలో షిండేకు అనుకూలంగా ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా పెద్ద సంచలనాన్నే సృష్టించింది. బాలాసాహెబ్ థాకరే నాయకత్వంలో అయిదున్నర దశాబ్దాల క్రితం ఆవిర్భవించిన శివసేన అస్తిత్వాన్ని కోల్పోయే దశకు చేరుకోవడం, చీలిక రావడం శివసైనికుల ఆత్మస్థైర్యాన్ని చాలావరకు దెబ్బ తీశాయి. అటువంటి తరుణంలో పార్టీ మరొకరి పరం కావడం ఉద్ధవ్‌థాకరేకు మింగుడుపడని వ్యవహారంలా మారింది. గత సంవత్సరం జూన్‌లో సంభవించిన పరిణామం శివసేనలో మౌలిక మార్పును తెస్తే గత శుక్రవారం (17,ఫిబ్రవరి) ఎన్నికలసంఘం ఇచ్చిన తీర్పు ఆ పార్టీ చరిత్రనే కొత్త మలుపు తిప్పింది. పార్టీకి చెందిన 55 మంది ఎమ్మెల్యేలలో 40 మంది ఒక్కసారిగా ప్లేటు ఫిరాయించడం గత సంవత్సరంలో పార్టీకి పెద్ద దెబ్బఅనుకుంటే, పార్టీ పేరు, ఎన్నికల గుర్తు అయిన 'విల్లు-బాణం' ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని చీలికవర్గానికే చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం తీర్పుఇవ్వడం మరింత పెద్ద దెబ్బేనని చెప్పాలి. తిరుగుబాటు నేత షిండేకు మూడు వంతుల మంది పార్టీఎమ్మెల్యేల మద్దతు లభించడంతో ఉద్ధవ్‌థాకరే నాయకత్వంలోని మహావికాస్‌అఘాడీ ప్రభుత్వం కూలిపోయింది. ఆతర్వాత బిజెపి ఎమ్మెల్యేల మద్దతుతో షిండే ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి శివసేన పార్టీ, ఎన్నికల గుర్తు కోసం రెండు వర్గాలు ఉధృతమైన పోరాటాన్నే సాగించాయి. చివరికి షిండేకు అనుకూలంగా ఇసి తీర్పునిచ్చింది. అయితే సమస్యకు అది పరిష్కారం చూపలేకపోయిందనే చెప్పాలి. ఆ తర్వాత నుంచి పోరుమరింత ఉధృతమైంది. ఒక్కమాటలో చెప్పాలంటే మహారాష్ట్రలో రాజకీయంగా పూర్తి అశాంతి వాతావరణం నెలకొంది. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని ఉద్ధవ్‌థాకరే సుప్రీం కోర్టులో సవాల్ చేశారు కానీ ప్రజారంగంలో ఎంత వరకు మద్దతు సాధించగలిగారన్నది ఇప్పటికీ సందేహమే. పార్టీని జనబాహుళ్యంలోకి తీసుకువెళ్లడంలో ఉద్ధవ్ సఫలీకృతులు కాలేదనే విమర్శలు ఉన్నాయి. నిజమైన శివసేన తనదేనని ప్రకటించాలని కోరుతూ ఆరు నెలలక్రితం షిండే ఇసికి ఒక పిటిషన్ సమర్పించారు. మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నదనేది ఆయనకు అనుకూలించే విషయం. బాలాసాహెబ్ కుమారునిగా ఉద్ధవ్‌థాకరే వారసత్వాన్నిప్రకటించుకోగలిగారు కానీ పార్టీపై తనదైన ముద్ర వేయలేకపోతున్నా రు. ఈ రోజున శివసేన ఇంతటి సంక్షోభాన్ని ఎదుర్కొవడానికి ప్రధాన కారణం అదే. బాలాసాహెబ్ థాకరే 2012 నవంబర్‌లో మరణించిన తరువాత శివసేనలో వారసత్వ పోరు మొదలైనా, ఉద్ధవ్ అధికారంలోకి రావడంతో కొంతవరకు సద్దుమణిగింది. బిజెపితో పొత్తుకుదుర్చుకుని

విల్లు-బాణం

ముందు కు నడిచినథాకరే తరువాత ఆ పార్టీతో విభేదించడం, తరువాతి పరిణామాలలో శివసేనలో చీలికరావడం, చివరికి పార్టీపేరు, ఎన్నికలగుర్తు ఉద్ధవ్ చేతుల్లోంచి జారిపోవడం జరిగాయి. కాంగ్రెస్‌తోశివసేన చేతులు కలపడం సహజంగానే బిజెపి ఆగ్రహానికి కారణమైంది. అప్పటిదాకా షిండే ఎవరనేది కూడా పెద్దగా ఎవరికీ తెలియదనే చెప్పాలి. ఆయన మంత్రి అయింది కూడా ఉద్ధవ్ చలువవల్లనే. అటువంటి పరిస్థితిలో ఆయన నాయకత్వంలో ఏర్పడిన చీలిక వర్గానికే శివసేనపేరు, ఎన్నికల గుర్తు లభింపచేయడం ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. లెజిస్లేచర్ పార్టీలో షిండేకు మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నదనేది కనిపిస్తూనే ఉంది. అయితే అదే మద్దతు ఆయనకు పార్టీలో కూడా ఉన్నదని చెప్పడానికివీలులేదు. చీలిక వర్గం సాధారణంగా కొత్తపేరు పెట్టుకుంటుంది. లేదా అసలు పేరుకు అదనంగా మరో అక్షరం చేర్చుతుంది. కానీ షిండే చీలికవర్గానికే శివసేన పార్టీపేరు, ఎన్నికల గుర్తుపై పూర్తి హక్కు లభింపచేయడం ఒకకొత్త సంప్రదాయమనే చెప్పాలి. శివసేనలో చీలికఎలావచ్చిందో, ఎందుకు వచ్చిందో బహిరంగ రహస్యమే. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తనకు కొండంతఅండ అని షిండే తరచుగా అనడాన్నిబట్టి ఆయనకు ఎవరి అభయముద్ర ఉన్నదో స్పష్టంగా తెలుస్తుంది. అంతమాత్రంచేత సహజ న్యాయానికి విరుద్ధంగానిర్ణయాలు వెలువడడం ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. ఉద్ధవ్‌వర్గం 21వ తేదీన సుప్రీం కోర్టులో మరో పిటిషన్ వేసింది. షిండే గ్రూపులో ఉన్న ఎమ్మెల్యేలపై పెండింగ్‌లోఉన్న అనర్హత ప్రొసీడింగ్స్‌కు సంబంధించి వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఉద్ధవ్‌వర్గం సుప్రీంకోర్టునుకోరింది. షిండే, ఆయన వర్గం ఎమ్మెల్యేలపై ఉన్న అనర్హత ప్రొసీడింగ్స్ పై నిర్ణయం తీసుకునేలా అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించాలని కూడా ఉద్ధవ్‌వర్గం కోరింది. షిండే వర్గం ఎమ్మెల్యేల అనర్హత అంశం పెండింగ్‌లో ఉండగానే, షిండే చేత సిఎంగా ప్రమాణం చేయించడానికి గత సంవత్సరం అప్పటిగవర్నర్ బిఎస్ కోశ్యారీముందుకు వచ్చారు. ఇది ఎంతవరకు సమంజసమో న్యాయనిపుణులే తేల్చాలి. గవర్నర్ చర్యే వివాదాస్పదమైనప్పుడు ఈలోగా ఇసి కూడా అటువంటి నిర్ణయమే తీసుకోవడంతో అది కూడా ఇప్పుడు వివాదాస్పదంగామారింది. సమస్య వచ్చిన ప్రతిసారి ఉద్ధవ్‌వర్గంవేసే ఎత్తుగడలు బలమైనవి కాకపోవడంవల్లనే పార్టీఆయన చేతిలోంచి జారిపోవడానికి ప్రధాన కారణమనిపిస్తుంది. సుప్రీం కోర్టు చివరికి ఏంతేల్చినా, ఈలోగా జరగవలసినపరిణామాలు జరిగిపోతున్నాయి. పార్లమెంటులోని శివసేన ఆఫీసు కూడా షిండే వర్గం చేతుల్లోకి వెళ్లిపోయింది. షిండేకు బిజెపి మద్దతు సడలితే అప్పుడుఎలాంటి పరిణామాలు సంభవిస్తాయోమరి! శివసేనపై తనకు వారసత్వంగావచ్చిన హక్కును నిలబెట్టుకోవడానికి ఉద్ధవ్‌ఎలాంటి వ్యూహాలు రూపొందిస్తారో చూడాలి. ఏదిఏమైనా శివసేన భవిష్యత్తు అగమ్యగోచరమే! అనిపిస్తుంది.●

---

అమెరికా

# ప్రపంచ బ్యాంకు వేదికపై తొలిభారతీయుడు!

గన్ని మోహన్

ప్రపంచంలోని అత్యున్నతస్థాయి వ్యవస్థల్లో భారతీయులు లేదా భారత మూలాలున్న ప్రముఖులు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అగ్రరాజ్యం అమెరికా పాలనలో ఇపుడు భారతీయులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గూగుల్ సుందర్‌పిచాయ్, మైక్రోసాఫ్ట్ సత్యనాదెళ్ల ఇలా చెప్పుకుంటూపోతే ప్రపంచదేశాల్లో ప్రముఖ స్థానాల్లో ఉన్న భారతీయుల సంఖ్య వందల్లోనే ఉంది. అమెరికాలో ప్రత్యేకించి డెమొక్రాట్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవాస భారతీయులకు పదవులు పెరిగాయి. సాక్షాత్తూ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, రానున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగుతున్న నిక్కీ హేలీ వంటి వారు భారతీయ మూలాలున్నవారే. ఇపుడు అత్యున్నత స్థాయి అంతర్జాతీయ ఆర్థిక సంస్థ ప్రపంచ బ్యాంకుకు ప్రస్తుతం పనిచేస్తున్న అధ్యక్షుడు డేవిడ్‌మల్పాస్ స్థానంలో ప్రవాసభారతీయుడినే అగ్రరాజ్యం ఎంపిక చేసింది. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడుగా మాస్టర్ కార్డ్ సిఇఒగా పనిచేసిన అజయ్‌పాల్‌సింగ్ బంగాను నామినేట్ చేస్తున్నట్లు బైడెన్ స్వయంగా ప్రకటించారు. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేసిన బంగా అంచలంచెలుగా ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి మాస్టర్ కార్డ్ సిఇఒగా ఎదిగారు. పూణె స్వస్థలం అయినప్పటికీ బంగా తండ్రి హర్భజన్‌సింగ్ ఆర్మీలో లెఫ్టినెంట్ జనరల్ హోదాలో పనిచేసారు. పలుచోట్లకు బదలీల కారణంగా బంగా కూడా విద్యాభ్యాసం ఆ విధంగానే కొనసాగించారు. ప్రపంచబ్యాంకులో అత్యధిక నిధుల వాటా ఉన్న అమెరికాకు ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ చేసే అధికారం ఉంది. అయితే ఈ పదవి నియామ కానికి ముందు డైరెక్టర్లబోర్డు ఆమోదించాల్సి ఉంది. మార్చి నెలాఖరు నాటికి బంగా నామినేషన్ అధికారికంగా వెలువడుతుందని అంచనా. ప్రపంచ బ్యాంకు పాలకవర్గ అధ్యక్షునిగా ఆర్థికరంగంలో అత్యంత అనుభవం ఉన్న బంగా తన శక్తి సామర్థ్యాలను నిరూపించుకునేందుకు ఇదొక వేదిక అవుతుందనే చెప్పాలి. జనరల్ అట్లాంటిక్ కంపెనీ వైస్‌ఛైర్మన్‌గా కొనసాగుతున్న బంగా మాస్టర్‌కార్డ్ సిఇఒగా ప్రపంచం దృష్టిలో పడ్డారు. ఐదేళ్ల క్రితమే భారతప్రభుత్వం ఆయన్ను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. మూడు దశాబ్దాలపాటు బహుళజాతి సంస్థలను నడిపించిన బంగాకు ఆర్థికరంగపరంగా విశేష అనుభవం ఉంది. నెస్లే, సిటీ గ్రూప్ వంటి అంతర్జాతీయ సంస్థలను నడిపించిన సామర్థ్యం ఉంది. ఈ నమ్మకంతోనే అమెరికా అధ్యక్షుడు స్వయంగా బైడెన్‌పేరును పరిగణనలోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ మార్పుల అంశంతోసహా ప్రపంచం ముందున్న ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని అంతర్జాతీయ ఆర్థికసంస్థను బంగా ముందుకు నడిపించగలరన్న విశ్వాసం అమెరికా పాలకుల్లో ఉంది. మాస్టర్‌కార్డు, జనరల్ అట్లాంటిక్ వంటి సంస్థల్లో పనిచేసిన బంగా వాతావరణ మార్పులను అధిగమించడం, హరిత పరివర్తనను శక్తివంతం చేయడంలో ప్రైవేటు మూలధనాన్ని సమీకరించేందుకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారని, ఇవే ప్రపంచ బ్యాంకులో రానున్న కాలంలో అతడి సామర్థ్యం నిరూపించగలవని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అలాగే ప్రపంచ బ్యాంకులో నామినీలుగా మహిళలను కూడా ప్రోత్సహించేందుకు ప్రస్తుత పాలకవర్గం కసరత్తులు చేస్తోంది. అమెరికా ఆర్థిక మంత్రి జన్నెట్ యల్లెన్ గతంలో ఆదేశ సెంట్రల్ బ్యాంకు ఫెడ్ రిజర్వు ఛైర్మన్‌గా కూడా వ్యవహరించారు. ఆమె సైతం బంగా నియామకాన్ని సమర్థించారు. అమెరికా పౌరుడైన బంగా తన వృత్తి నైపుణ్యంతో ఎదిగినందున ప్రస్తుత సవాళ్లకు అనుగుణంగా పనిచేయగలరన్న నమ్మకం వ్యక్తం చేసారు. అయితే బ్యాంకు అధ్యక్షుడిగా ఎవరు ముందుకు వచ్చినా అల్పాదాయ దేశాల ఆర్థిక లక్ష్యాలను నెరవేర్చగలిగే వారయి ఉండాలని అల్ప, మధ్యాదాయ దేశాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటికే ప్రపంచంలోని చాలా దేశాలు రుణభారంతో సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. ఈ జాబితాలో ముందు పాకిస్థాన్, శ్రీలంక వంటి దేశాలు ఎక్కువ ఉన్నాయి. ఈ దిశగా కొత్త అధ్యక్షుడు పని చేయాలని ఆదేశాలు నమ్మకంతో ఉన్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు పదవి నుంచి ముందే దిపోవడానికి కారణాలు కూడా ఆలోచింపచేసేవిగా ఉన్నాయి. వాతావరణ మార్పులను పరిష్కరించడం కోసం బ్యాంక్ వనరులకు సరైన దిశానిర్దేశం చేయలేకపోయారని ఆ రంగంలో ప్రస్తుత అధ్యక్షుడు డేవిడ్ మల్పాస్ నెమ్మదించారని వైట్‌హౌస్ భావించింది. శిలాజ ఇంధనాలు వాతా వరణ మార్పులపై ప్రభావం చూపిస్తున్నాయో లేదో కూడా తనకు తెలిదని డేవిడ్ మల్పాస్ చేసిన వ్యాఖ్యలు ఆయనకు ప్రతికూలంగా మారాయి. ఆయనను శ్వేతసౌధం బహిరంగంగానే మందలించింది. ఆపై డేవిడ్ మల్పాస్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు కూడా చెప్పారు. అదీ కాకుండా మల్పాస్ ను గత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నామినేట్ చేసారు. సహజంగానే రాజకీయ వ్యూహాల చట్రంలో ఇలాంటి ప్రముఖులకు ప్రతికూలత ఎక్కువ ఎదురవుతుంది. లోటుపాట్లను ఎత్తిచూపి స్థానభ్రంశం చేసేందుకు ఇవే దోహదం చేస్తాయి. ఆదిశగానే ఇపుడు డేవిడ్ మల్పాస్ ఏడాదిన్నర పదవీకాలం ఉండగానే తాను దిగిపోతున్నట్లు ప్రకటించారంటే శ్వేతసౌధం ఒత్తిడి లేకపోలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో భారతీయులు ప్రకాశిస్తున్న విధంగానే ఇపుడు ప్రపంచ బ్యాంకును కూడా నడిపించే సామర్థ్యం ఒక ప్రవాస భారతీయుడికి లభించడంలో ఎలాంటి సందేహంలేదు. ●



అజయ్‌పాల్‌సింగ్ బంగా

---

# మానవ అంతరంగంలో అపశృతులు- ఒక విశ్లేషణ

సుంకవల్లి సత్తిరాజు

ఎన్నో కోరికల చుట్టూ మానవ జీవితం అనునిత్యం పరిభ్రమిస్తున్నది. ఈ కోరికల సాధనలో కొంత మంది సఫలీకృతులై ఆనందంగా జీవించే అరుదైన అవకాశాలు కలగవచ్చు. అయితే ఎలాంటి ఆశలు లేకుండా ఇతరుల కోసమే తమ జీవితమన్నట్టు అలాంటి జీవితంలోనే ఆనందాన్ని అన్వేషించుకుని బతికే వారెంతో మంది ఉన్నారు. ఎంతో మంది తమ జీవితాలను సమస్తం త్యాగం చేసి, తుదకు ఆర్థికంగాను, ఆరోగ్యపరంగాను కష్టాలు ఎదురైతే ఎవరి వద్దా ఆసరా దొరకక, భద్రత లేక, అప్పటివరకు ఎవరికోసమైతే తమ జీవితాలను పణంగా పెట్టి, సర్వసుఖాలను త్యజించారో, వారంతా తప్పించుకు తిరిగే ధోరణి కనబరిస్తే సలహాలతో సరిపెడితే అవసరం లేనది వదిలేస్తే, ఆ పరిస్థితుల్లో బాధిత హృదయాల్లో చెలరేగే మానసిక సంఘర్షణ ఒక్కసారి ఊహించుకోవాలి. ఆ పరిస్థితి ఎంత భయానకమైన క్రుంగుబాటుకు కారణమవుతుందో వర్ణింప నలవికాదు. జీవించడానికి ఎలాంటి ఆధారం లేక, ఒంటరితనం ఆవహించి, చివరికి తినడానికి తిండిపెట్టే వారే కరవైతే చేసిన త్యాగాలు, బరువైతే దిక్కుతోచని దైన్యస్థితిలో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు ఉచితసలహాలు, ఖాళీ కంచాలు కడుపు నింపగలవా?తమ త్యాగాలు అర్థం లేనివై, తమ తలరాతలు తిరగబడి, తామునెత్తికెక్కించుకున్న వారే గతం మరిచి నరకానికి నిచ్చెనవేస్తుంటే, అలాంటి పరిస్థితులను తట్టుకోలేక, వారిలో చెలరేగిన మానసిక సంక్షోభం, సంఘర్షణ అల్లకల్లోల సాగరంలో చెలరేగిన బలమైన తుఫానులా మనసును ఆవహిస్తే కన్నీటి అలలు కకావికలం చేస్తుంటే, తట్టుకోలేక, ఏమాత్రం జీవించే మార్గం లేక, అనివార్యమైన పరిస్థితుల్లో తనువు చాలించే ఒక తీవ్రమైన మానసిక దౌర్బల్యం ఆత్మహత్య రూపంలో బహిర్గతం కావడం నడుస్తున్న చరిత్రలో జరుగుతున్న ఒక అవాంఛనీయ పరిణామం. నిరాశానిస్పృహలు నింగినంటిన తరుణంలో ఉచ్ఛ్వాస నిశ్వాసాలు కూడా బరువైన సమయంలో బలవంతంగా అంతిమ శ్వాస వదిలే అత్యంత మానసిక దుర్బలమైన స్థితి దాపురించి, ఊపిరి వదిలేయడానికి సాహసించడం వంటి అనేక సంఘటనలు నేటి సమాజంలో చూస్తున్నాం. ఎన్నో కారణాలు ఎంతోమంది జీవితాలను బలితీసుకుంటున్నాయి. సునాయాసంగా ఊపిరి తీసుకునే సంఘటనలు ఏర్పడుతున్నాయి. ఆర్థిక బాధలతో కొందరు, ఆకలి బాధలతో కొందరు అవమానభారంతో మరికొందరు, ఆత్మాభిమానంతో ఇంకొందరు, వయోభారంతో, అనారోగ్య కారణాలతో మరికొందరు ఆత్మహత్యలవైపు మళ్లింపబడుతున్నారు. ఎవరెన్ని ఉపన్యాసాలిచ్చినా కృత్రిమ కన్నీళ్లు కార్చినా, ఆత్మహత్యల పరంపర అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. భరింపశక్యం కాని మనో క్లేశాలు సంభవించడం వలనో, జీవించడానికున్న అన్నిమార్గాలు మూతబడి, ఎలాంటి సహాయం అందని అత్యంత దయ నీయమైన పరిస్థితులు ఏర్పడడం వలనో, క్షణికావేశం వలనో అర్థాంతరంగా తుదిశ్వాస విడిచే తీవ్రమైన మాన సిక రుగ్మతను క్లుప్తంగా ఆత్మహత్య అని నిర్వచించ వచ్చు. ప్రతీ మనిషి జీవితంలో ఎన్నో సంఘటనలు జరు గుతుంటాయి. జీవితమంటే సుఖదుఃఖాల సమ్మేళనం. కష్టాలు కన్నీళ్లు, మన వెంటే నీడలా అనుసరిస్తాయి. ఆనందం, విషాదం అన్నీ మన శరీరంలో ప్రాణమున్నం తవరకే. మనమున్నంతవరకే ఈ ఆవేదనలు, ఆక్రందనలు. ప్రాణం పోయిన తర్వాత ఏంజరుగుతుందో ఎవరికీ అంతుబట్టని వింత రహస్యం. మనశరీర అవయవాలన్నీ సక్రమంగా పనిచేసినంతవరకే మన వీరత్వం. ఒక్కసారి మన ఆరోగ్యం దెబ్బతిని, మంచానికి పరిమితమైన నాడు అప్పటి వరకు మనం అనుభవించిన భోగభాగ్యాలు కల మాదిరిగా కనుమరుగు కాక తప్పవు. బతికున్నంత కాలం ఈర్ష్యాద్వేషాలతో, ధనమదంతో, అహంకారంతో ఆధిక్యతా భావజాలంతో విర్రవీగిన గొంతులన్నీ మూగబోక తప్పవు. చేసిన మోసాలకు, ఘోరాలకు, తప్పిదాలకు ప్రాయశ్చిత్తం చెల్లించక తప్పదు. ఆకాశ హర్మ్యాల్లో విహరించినా, పట్టుపరుపులపై పవళించినా, పూరి గుడిసెలో కటిక నేలపై పరుండినా, పంచభక్ష్య పరమాన్నాలు భుజించినా, నోట్లకట్టల మధ్య, బంగారు ఆభరణాల మధ్య ఆడంబరంగా, దర్పంగా జీవించినా చివరకు మిగిలేది శూన్యం. ఎలా పుట్టామో అలాగే కన్నుమూయక తప్పదు. బతికున్నంత వరకు మన సంపదను చూసి, కాకుల్లా మూగిన వారంతా శవం పక్కన క్షణమైనా నిలవజాలరు. అందుకే మన జీవితాన్ని గురించి అంతరంగ మథనం సాగాలి.



ఎందుకు జన్మించామో ఆ జన్మకు సార్థకత ఎలా సమకూరుతుందో, ఒక్కసారి ఆలోచించుకోవాలి. విజ్ఞానం పెరిగింది. సౌకర్యాలు పెరిగాయి. విలాసవంతమైన జీవితం మానవ జీవితాలను మలుపు తిప్పింది. వైద్యసదుపాయాలు పెరిగాయి. సగటుమానవ ఆయుఃప్రమాణం పెరిగిందని భ్రమిస్తున్నాం. విలాసవంతమైన జీవితం గడుపుతున్నాం అనే భ్రమలో మనమున్నాం. కాని విలాసాలతో పాటుగా వికటించిన ఆరోగ్యం గురించి మరచిపోతున్నాం. భోగాలు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. రోగాలకు సగటు జీవుల జీవితాలు తలకిందులైపోతున్నాయి. విలాసవంతమైన జీవితం గడుపుతూ కరెన్సీ పాన్పులమీద శయనిస్తూ, అదే జీవితమని భ్రమించడం తాత్కాలికం. పలు రోగాలతో ప్రతినిత్యం చస్తూ బతుకుతూ, బతుకు జీవుడా అనుకుంటూ జీవశ్చవాల్లా బతుకీడ్చడం కంటే నరకం మరొకటుండదు. ప్రతినిత్యం బతుకు కోసం పోరాటమే. ఏదో సాధించాలని ఆరాటమే. తినడానికి తిండి లేక ఆకలితో అలమటించే జనం కొందరు. అన్నీ ఉన్నా తినలేని అసహాయ పరిస్థితుల్లో మరికొందరు. ఎన్నిపోరాటాలు చేసినా తలకిందులుగా తపస్సు చేసినా 50 ఏళ్లకంటే ఎక్కువగా ఆరోగ్యంగా జీవించలేని దుస్థితి ఏర్పడింది. అంతకంటే పైబడి జీవించినా, అనా రోగ్య పీడితులుగా కాలం వెళ్లబుచ్చాలి. ఆరోగ్యం కోసం ఎంత తపించినా కాలుష్య కారకాల మధ్య జీవించడం, కల్తీ పదార్థాలు భుజించడం వంటి పలు కారణాల వలన మానవ ఆయుః ప్రమాణం హారతి కర్పూరంలా హరించుకుపోతు న్నది. ఈ మాత్రం జీవితానికి ఇతరులను వేధిం చుకుతినడం ఎందుకు? పీడించుకుతిని, జీవించ డమెందుకు?గాలిలో దీపాల్లా ఎప్పుడు ఆరిపో తామో తెలియని భద్రత లేని బతుకుల కోసం ఇంతటి స్వార్థం ఎందుకు? డబ్బు సంపాదన పేరుతో ఇతరుల పొట్ట కొట్టడం దేనికి? అహంకారంతో విర్రవిగి, అసూయతో చెలరేగి ఇతరుల జీవితాలను శాసించి వారి స్వేచ్ఛను హరించి, మనోవేదనకు గురిచేసి, ఆత్మహత్యలవైపు పురిగొల్పడం దేనికి సంకేతం? మనిషిలో మానవత్వం నశించిపోవడం వల్ల, మంచి చెడుల మధ్య విచక్షణ గుర్తించకపోవడం వల్ల ఎన్నో జీవితాలు బలైపోతున్నాయి. సమాజంలో చోటు చేసుకుంటున్న పలు కారణాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక, ఆరోగ్య సమస్యలు, ఇతరులు పెట్టే క్షోభ ఆత్మహత్యలకు దోహదం చేస్తున్నాయి. కొంత మంది ప్రేమల పేరుతో తీవ్రంగా వంచించబడి మనోవ్యాకులతకు గురవుతున్నారు. అమాయకులను ప్రేమపాశంలో బంధించి చల్లగా జారుకుంటూ, తప్పించుకునే వారిని చూస్తున్నాం. ఎన్నో ప్రేమ బంధాలు కృత్రిమ ప్రేమ బంధాలని తెలుసుకుని, మనసు వికలమై, తీరని ఆవేదనతో తల్లడిల్లిన హృదయాలకు నచ్చచెప్పుకునే స్థాయి దాటిపోయి, భరించలేని హృదయ భారంతో ఆత్మహత్యలకుపాల్పడుతున్న వారెందరో? ఆయువు తీరకుండానే అర్థాంతరంగా ఊపిరి తీసుకునే పరిస్థితులు ఎందుకు దాపురిస్తున్నాయి? మనిషికి మనిషి ఎందుకు బరువైపోతున్నాడు? మానవత్వం ఎందుకు కరవైపోతున్నది? ఆర్థిక సంబంధాలకు తప్ప మానవ సంబంధాలకు విలువ లేకుండాపోతున్నది. బతికున్నంత కాలం మనిషిని వేధించుకు తిని, అందులోనే పైశాచికానందంపొందుతూ విగత జీవిగా మారిన తర్వాత బతకడం చేతగాకపోయాడంటూ పోయిన వ్యక్తులపై కూడా రాళ్లేసే రాక్షసత్వం ప్రబలిపోయింది. ఆర్థికపరమైన వేధింపులు, మానసిక పరమైన ఒత్తిళ్లు, జీవించలేని దుర్భర పరిస్థితుల నేపథ్యంలో ఆత్మహత్యలకు ఒడిగట్టే అసహాయుల ఆవేదనలు వినాలి. ఆత్మహత్యలపై అన్ని కోణాల్లో కూలంకషమైన అధ్యయనం జరగాలి. అర్థవంతమైన జీవితాలను అర్థాంతరంగా ముగించాలని ఏ వ్యక్తి కోరుకోడు. బతుకు బరువై, భద్రత కరవై, జీవించడానికి కడవరకూ పోరాటం చేసే గత్యంతరం లేని పరిస్థితుల్లో తనువు చాలించాలని నిర్ణయించుకునే నిస్సహాయ వ్యక్తుల గురించి కూలంకుషంగా తెలుసుకోవాలి. వారి అంతరంగంలో చెలరేగిన అపశృతులను, అల్లకల్లోల పరిస్థితులను అర్థం చేసుకుని, అండగా నిలబడితే ఆత్మహత్యలను నివారించడం సాధ్యపడుతుంది. ఎలాంటి భద్రత, భరోసా కల్పించకుండా మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించడం వలన ప్రయోజనం శూన్యం. కాలే కడుపుకు అన్నంకావాలి కానీ ఉచిత సలహాల వలన కడుపు నిండదు. అలాగే బరువెక్కిన హృదయాలకు స్వాంతన కావాలి. ఆత్మహత్యలకు గల కారణాలపై కూలంకషంగా అధ్యయనం జరగాలి. ప్రాణం చాలావిలువైనది. అలాంటి ప్రాణాలను అతి సునాయాసంగా త్యజించడం దేనికి సంకేతం? ఇకనైనా మారాలి. ఇతరుల ప్రాణాలను ఆత్మహత్యల రూపంలో బలిగొంటున్న వారి నైజంమారాలి. మానవీయ కోణంలో ఆలోచించి ఆత్మహత్యల నిరోధానికి కుటుంబాలు, సమాజం, ప్రభుత్వాలు ధీటైన పరిష్కార మార్గాలు అన్వేషించవలసిన అవసరం ఏర్పడింది. ●

గుంటూరు వార్త



# నేడు 'అవగాహన' లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :**
అవగాహన సంస్థ ప్రతిఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈవారం గుండెజబ్బులు-కారణాలు-చికిత్స అన్న అంశంపై సభ ఏర్పాటుచేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఫిబ్రవరి 26 ఆదివారం ఉదయం 10.30గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలోని పద్మావతి కళ్యాణవేదికగా ఆరోగ్యసభ నిర్వహిస్తుంది.ఆరోగ్యసభలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కారుమూరి శ్రీనివాసరెడ్డి ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు.కావున గుండెజబ్బులపై అందరూ అవగాహన పెంచుకోవలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తిచేస్తుంది.

# దాచేపల్లి గ్రంథాలయంలో చైర్మన్ దేవానంద్ ఆకస్మిక తనిఖీ



**దాచేపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** పట్టణంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ సంస్థ సెక్రటరీ శ్రీమతి ఝాన్సీ లక్ష్మి శనివారం అకస్మీకంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీలలో రిజిస్టర్‌ను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. గ్రంథాలయాన్ని గ్రంథాలయ ప్రారగణాన్ని పరిశుభ్రంగా వుంచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ దాతలు వెంకటేశ్వర్‌రెడ్డి,రమణారెడ్డి,అశోక్‌కుమార్‌రెడ్డి గ్రంథాలయ అధికారి శివపార్వతి సిబ్బంది తదితరులున్నారు.

# సిఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

## తెనాలి మార్కెట్‌యార్డును పరిశీలించిన వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ హరికిరణ్, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

**గుంటూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:**
తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈనెల 28న (మంగళవారం) వైఎస్సార్ రైతుభరోసా, పిఎం కిసాన్ మూడవ విడత ఆర్థికసాయం, ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పంపిణీ చేసే కార్యక్రమం, బహిరంగ సభ, హెలిప్యాడ్ ప్రాంతాలను రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక కమీషనర్ హరికిరణ్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, సంయుక్త కలెక్టఉర్ జి.రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారయణశర్మ, రాష్ట్రకృష్ణబలిజ , పూజల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవాని మణికంఠతో కలిసి శనివారం పరిశీలించారు. బహిరంగ సభ వేదిక, గ్యాలరీ ఏర్పాట్లు, హెలిప్యాడ్ వద్ద రహదారులు ఇతర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు జారీచేశ్శారు. సభా ప్రాంగణంలో రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ హరికిరణణ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిఎం పర్యటన కార్యక్రమం సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లను అధికారులు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.. అనంతరం తెనాలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి , జెసి రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మతో కలిసి అధికారులతో సమీక్ష జరిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బహిరంగ సభకు హాజరయ్యే రైతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని







చర్యలు చేపట్టాలన్నారు. వేసవి దృష్ట్యా అవసరం మేరకు మంచినీరు, మజ్జిగ, పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచుకుని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. వేదిక, గ్యాలరీలు ఇతర ఏర్పాట్లును నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పూర్తిచేయాలన్నారు. విధులు కేటాయించిన అధికారులు సమన్వయంతో పనిచేసి సిఎం పర్యటన కార్యక్రమం విజయవంతం చేయటానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. వెంకట శివరామిరెడ్డి, జడ్పీ సిఇఒ మోహన్‌రావు, మెప్మా పీడి వెంకట నారాయణ, డిఆర్డీఏ పీడీ హరిహరనాధ్, డ్వామా పీడీ యుగంధర్‌కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, ఆర్‌అండ్‌బి ఎస్‌సి నిర్మల, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యానశాఖ అధికారిణి సుజాత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రావణబాబు, తెనాలి డిఎస్పీ స్రవంతిరాయ్, తహాశీల్దార్ కె.రవిబాబు, మునిసిపల్ కమిషనర్ జస్వంతరావు పాల్గొన్నారు.

# ఉగాదికి జగనన్న ఇళ్లు సిద్ధం

## జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు నగరపాలక సంస్థ, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : జగనన్న లేఅవుట్స్ లో ఇళ్ళ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని,రానున్న ఉగాది నాటికి గృహప్రవేశాలకు సిద్ధం కానున్నాయని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.శనివారం కమీషనర్ ఏటుకూరు జగనన్న లేఅవుట్‌లో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్,హౌసింగ్ అధికారులతో కలసి పరిశీలించి,ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతంపై తగు ఆదేశాలు జారీచేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్స్ లో లబ్దిదారులు ప్రతిఒక్కరూ ఇంటి నిర్మాణం చేసుకోవాలని,అందుకు తగిన తోడ్పాటుని నగరపాలక సంస్థ నుండి అందిస్తామని తెలిపారు.ఏటుకూరు



లేఅవుట్‌లో లబ్ధిదారులు వ్యక్తిగతంగాను,కాంట్రాక్టర్ల ద్వారాను ఇళ్ళ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు.కాంట్రాక్టర్ తప్పనిసరిగా ప్రతిరోజు నిర్ధేశిత లక్ష్యానికి తగిన విధంగా పనులు చేయాలని,రోజువారి నివేదిక ఎప్పటికప్పుడు తమకు అందించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలనే బృహత్ ఆశయంతో ఇళ్ళ స్థలాల పంపిణీ చేసిందని,అందుకు అనుగుణంగా ఇంటి స్థలం పొందిన లబ్దిదారులు తప్పనిసరిగా ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు.ఇళ్ళ నిర్మాణ సమయంలోనే మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పర్యటనలో నగరపాలక సంస్థ ఎస్ఈ భాస్కర్, డిప్యూటీ కమీషనర్లు శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య,ఈఈ కొండారెడ్డి,డిఈఈలు శ్రీనివాసరెడ్డి, కళ్యాణరావు, హౌసింగ్ ఈఈ శంకరరావు,డిఈఈలు,ఏఈఈలు పాల్గొన్నారు.

# దాచేపల్లిలో ఒకరి దారుణహత్య

## గొడ్డలితో ముక్కలుగా కోసి దహనం



**దాచేపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తనకు అడ్డువస్తున్నాడనే అక్రోశంతో మానవతా విలువలను మంటగలిపి అతి కిరాతకంగా గరికపాటి కోటేశ్వరరావు (45)ను ముక్కలు ముక్కలుగా నరికి ఆనవాళ్లు లేకుండా మిర్చి తోటలో పెట్రోల్ పోసి దహనం చేసిన సంఘటన దాచేపల్లి ఏపి మోడల్ స్కూల్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్తానిక నగర పంచాయితీ కార్యాలయంలో వాటర్ సప్లయ్ ప్లంబర్‌గా గరికపాటి కోటేశ్వరావు పనిచేస్తున్నాడు,అదే కార్యాలయంలో బొంబోతుల సైదులు వాటర్ సప్లై మెన్ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడని, కోటేశ్వరరావు తనకు అడ్డు వస్తున్నాడని అడ్డు తొలగించుకొనేందుకు పథకం ప్రకారం రెండు సంవత్సరాల నుండి పలకని సైదులు కోటేశ్వరరావుకి ఫోన్ చేయడం సమయానికి ఇంటికి వస్తానని రాకపోవడంతో కోటేశ్వరరావుకి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో బొంబోతుల సైదులుకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో అనుమానంతో కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు వెతుకలాట ప్రారంభించారు.ఏపి మోడల్ స్కూల్ వద్ద భారీ మంటలు రావడంతో అటుగా వెళుతుండగా వారికి సైదులు సైదులు కుమారుడు ఎదురవ్వగా కోటేశ్వరరావు గురించి అడిగారు. అయితే తమకేం తెలియదు అని సమాధానం ఇవ్వడంతో మంటలు వస్తున్న పొలంలోకి వెళ్ళగా అప్పటికే 80శాతం ముక్కలు ముక్కలుగా కాలిన శరీర భాగాలు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సైదులును,అతని కుమారుని మరొకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతుని బంధువులు, బిసి సంఘాలు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ హంతకుడికి కఠిన శిక్ష పడాలంటూ అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.రాస్తారోకో చేస్తున్న బిసి సంఘ నాయకులతో మాట్లాడి మృతునికుటుంబానికి న్యాయం చేస్తామని హంతకునికి కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇవ్వడంతో బిసి సంఘీయులు,,మృతుని బంధువులు రాస్తారోకోను విరమించారు.



# నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ క్విజ్‌లో ఏఎన్‌యు విద్యార్థుల ప్రతిభ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** విజయవాడలోని కెబిఎన్ కాలేజీ లో వేరియస్ పబ్లిసిటి మెజర్స్ టు ఇంక్రీస్ ది అవేర్‌నెస్ అబౌట్ నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ సందర్భంగా ఈనెల 24న నిర్వహించిన క్విజ్ కాంపిటిషన్ క్విజ్ కాంపిటిషన్‌లో స్టాటిస్టిక్స్ విద్యార్థులు ఎ.వెంకటేష్,బి.గంగాభవాని,బి.గణేష్,షేక్ ఫెర్దూస్‌బేగం మొదటి ప్రైజ్ పొందారు.ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ చానస్లర్ ఆచార్య పట్టేటి రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు.విద్యార్థులతో విద్యతోపాటు ఇటువంటి పోటీతత్వ పరీక్షల్లో పాల్గొనటంతో వారి ఉన్నతస్థితికి బాటలు వేసుకునేలా ఉంటుందన్నారు.రెక్టార్ ప్రొఫెసర్ వంప్రసాద్ మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య కరుణ విద్యార్థులను అభినందించారు.డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ బి.సత్యనారాయణ,అధ్యాపకులు పాల్గొన్నారు.ఇలాంటి ప్రైజెస్ ఇంకా పొందాలని వారికి విషెస్ తెలిపారు.



# 'హిందూ ఫార్మశీ'లో ముగిసిన అంతర్ కళాశాలల స్పోర్ట్స్ మీట్

గుంటూరు విద్య, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో స్పోర్ట్స్ మీట్ 2023 ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.ముగింపు కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర ఆరోగ్య శాఖ సహాయమంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్‌ను సాధరంగా ఆహ్వానించారు.చెస్,క్యారమ్స్ పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.కబడ్డీ,త్రోబాల్, వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ మరియు కార్యదర్శి బహుమతి ప్రధానం చేశారు.పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ హిందూ ఫార్మసీ కళాశాలకు దక్కింది,విజ్ఞాన్ ఫార్మసీ కాలేజి రన్నర్‌గా నిలిచారు.అనంతరం యాజమాన్యం ముఖ్యఅతిధిని,ఇతర కళాశాలల నుండి వచ్చిన న్యాయ నిర్ణేతలను సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్ మధుసూదనరావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా రవికుమార్,ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# సూర్యనారాయణకు 'గ్రంథాలయ బ్రహ్మ' ప్రదానం

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** పుస్తకాల సేకరణే శ్వాసగా,ధ్యాసగా,జీవితాన్ని మలుచుకొని అన్నమయ్య గ్రంధాలయ స్థాపనలో తనదైన పాత్ర పోషించిన లంకా సూర్యనారాయణకు బండి సాహితీ రెడ్డి చారిటబుల్ ట్రస్టు "గ్రంధాలయ బ్రహ్మ" పురస్కారం స్థానిక గుంటూరు పశ్చిమ తహసీల్ధార్ టి.శ్రీనివాసరెడ్డి ద్వారా అందజేశారు.శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని



అన్నమయ్య గ్రంధాలయంలో జరిగిన కార్యక్రమంలో బండి సాహితీరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యనారాయణ ఉద్యోగ విరమణ అనంతరం పుస్తకాల ప్రేమతో లక్షన్నర పుస్తకాలను సేకరించి శ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వారికి అందజేయడం పదాన్యాల సహకారంతో సొంత భవనంలో పాఠకులకు,పరిశోధకులకు,అందుబాటులో గ్రంధాలయాన్ని తీర్చిదిద్దటం ద్వారా ఆయన తన జన్మను సార్థకం చేసుకున్నాడని తెలియజేశారు.కార్య క్రమంలో సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ,కాళీపట్నం సుబ్బారావు,లైబ్రేరియన్ సుభాషిణి,పాఠకులు,పుస్తకప్రియులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

గుంటూరు విద్య, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సైన్స్ కోర్సుల విద్యార్థులకు ఆదివారం నుంచి మార్చి 7వ తేది వరకు జరగనున్న ప్రయోగ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఇంటర్మీడియట్ విద్య ఆర్ఐవో గన్నెపూడి సునీత తెలిపారు.సాంబశివపేటలోని ఆర్ఐఒ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రాక్టికల్స్ కు హాజరు కానున్న 35,881మంది విద్యార్థులకు 192కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.నాన్ జంబ్లింగ్ విధానంలో జరిగే ప్రాక్టికల్స్ హాజరుకానున్న విద్యార్థుల్లో ఎంపిసీ 28,772మంది,బైపిసీ 7,117మంది ఉన్నారని పేర్కొన్నారు.ఉదయం 9నుండి మధ్యాహ్నం 12గంటల వరకు,తిరిగి మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగే ప్రాక్టికల్స్‌కు హాల్ టిక్కెట్ కలిగిన విద్యార్థులను అర్ధగంట ముందుగా కేంద్రాల్లోకి అనుమతిస్తామని తెలిపారు.మూడు స్పెల్స్ లో జరగనున్న ప్రాక్టికల్స్ లో 400మందికి మించిన విద్యార్థులు ఉన్న కళాశాలల్లో అదనంగా మరో ప్రాక్టికల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఏ,బి,సెంటర్లుగా విభజించినట్లు చెప్పారు.



**--అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలతో నిఘా**

ప్రాక్టికల్స్ సెంటర్లలో సీసీ కెమెరాలతోనిఘా ఏర్పాటుచేశామని, ఇంటర్‌బోర్డు నుంచి ఉన్నతాధికారులు లైవ్ స్ట్రీమింగ్ విధానంలో ప్రత్యక్షంగా పరిశీలిస్తారని చెప్పారు.కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్ ఒక్కరే సెల్‌ఫోన్ కలిగి ఉండాలని,మిగిలిన సిబ్బంది ఎవ్వరి దగ్గర ఫోన్లు ఉండేందుకు అనుమతి లేదన్నారు.ప్రాక్టికల్స్ పూర్తవ్వగానే అక్కడికక్కడే పేపర్ల వాల్యుయేషన్ పూర్తి చేసి సీల్డ్ కవర్‌లో సీఎస్‌కు అందజేయాలని పేర్కొన్నారు.ఆకస్మిక తనిఖీలకు నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటుచేశామన్నారు.ప్రతి ఒక్క విద్యార్థికి హాల్ టిక్కెట్ ఇవ్వాలని యాజమాన్యాలను ఆదేశించారు.విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వకున్నా,కళాశాల్లోని ప్రయోగ కేంద్రాల్లో ఏమైనా సమస్యలున్నట్లయితే గుంటూరు ఆర్ఐఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ 0863-2228528కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.సమావేశంలో డీఈసీ సభ్యుడు టి.శేఖర్‌బాబు పాల్గొన్నారు.

# యువత న్యాయకత్వ లక్షణాలు పెంపోందించుకోవాలి

**బాపట్లరూరల్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త :** యువత న్యాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు అన్నారు. స్దానిక మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిశాఖ, నేహ్రు యువకే ం ద్రం గుంటూరు అధ్వర్యంలో శనివారం జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న




ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత న్యాయకత్వ లక్షణాలను పెంపోందించుకుని రాజకీయాల్లో కూడా రాణించాలన్నారు. అదే విధంగా ప్రస్తుత కాలానుగుణంగా యువత ముఖ్యపాత్ర వహిస్తున్న విషయాన్నిగమనించుకోవాలన్నారు. మన దేశంలో ఎక్కువ మంది యువత ఉన్నారని యువశక్తిని రాజకీయాల్లో, ప్రజాస్వామ్య పరరిక్షణకు దేశ నిర్మాణానికి వినియోగిస్తే భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలపవచ్చునన్నారు. నెహ్రు యువకేంద్రం జిల్లా అధికారిణి కిరణ్మయి మాట్లాడుతూ యువత ప్రజా సమస్యలతో నిమగ్నమవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. దేశ వ్యాప్తంగా నెహ్రుయువకేంద్రం సంఘటన్ యువత కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తు ందన్నారు. సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి యువత సహకారం పరిష్కారాలు ఎంతో అవసరమన్నారు. సొసైటీ ఉపాధ్యక్షులు రామమోహన్‌రావు మాట్లాడుతూ యువత ధైర్యంగా స్థిరంగా తమ తమ అభిప్రాయలను తెలియజేయాలన్నారు. యువత వాణి దేశవ్యాప్తంగా వినిపించిన నాడు వారి అభిప్రాయాలు చట్ట సభల్లో పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను నిస్పక్షపాతంగా వినిపించాలన్నారు. అనంతరం యూత్ పార్లమెంట్‌లో పాల్గొన్న అందరికి సర్టిఫికెట్‌లను పంపిణ చేశారు. అనంతరం కళాశాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గోల్లపూడి శ్రీనివాసరావు, శ్రావణ్ ఇంటర్‌నేషనల్ స్పోర్ట్స్ అధ్యక్షులు శ్రావన్‌కుమార్, ప్రోఫెసర్‌లు సునీత, సాయిలక్ష్మి, వి. లక్ష్మి, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సభల వల్ల జనానికి ఒరిగేది ఏమీ లేదు

## జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు

**తెనాలి, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :** ఆర్బాటంగా బటన్ నొక్కే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పర్యటన వల్ల, సభల వల్ల ఆ ప్రాంత ఎమ్మెల్యేకు ఖర్చు తప్ప జనానికి ఒరిగేదేమి ఏమీ లేదని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు జగన్ తెనాలి పర్యటనుద్దేశించి అన్నారు. శనివారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బటన్ నొక్కడానికి అలవాటుపడ్డ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తెనాలి పర్యటనకు వస్తున్నారని మితిమీరిన ఆర్బాటం చేస్తున్నారని, అంతస్థాయిలో ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదని అన్నారు. ముఖ్యమంత్రి సభలు పెట్టడం వల్ల ఆ నాయకుడికి పరజాలు, బారికేట్లు కట్టడానికి ఆ ప్రాంత ఎమ్మెల్యేలు కాంట్రాక్టు



అవతారం ఎత్తి దోచుకుంటున్నారని ఆరోపించారు. మాట తప్పుడు మడమ తిప్పుడు గొప్పలు చెప్పడమే తప్ప ఇచ్చిన హామీలు ఏమి నిలబెట్టుకున్నారని ప్రశ్నించారు. జగన్ సభల ద్వారా జనానికి అందే సందేశం ఏమీ ఉండదని, పేదలు, పెత్తందారులు అంటూ పేదలకు మీమే రక్షణ అంటూ, ఊకదంపుడు ఉపన్యాసాలతో పబ్బం గడుపుతారని ఆరోపించారు. జగన్ సభకు స్వచ్చందంగా వచ్చే జనాలు లేరని, బల వంతంగా సభలకు జనాన్ని తరలించి దౌర్భాగ్యం దాపురించిందన్నారు. జిల్లాలో 300మంది కౌలు రైతుల కుటుంబాలకు జనసేన పార్టీ ద్వారా ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించామన్నారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కడం ద్వారా ఆయా ఖాతాల్లో ఎంత వరకు నగదు పడతాయో చెప్పలేని పరిస్థితి అన్నారు. సమస్యలపై సానుకూలంగా స్పందించే లక్షణం లేని విలక్షణ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని ఆ విషయాన్ని వక్రీకరిస్తూ ప్రతిపక్షాలపై సలహా దారుల ద్వారా మాటలదాడులు చేయిస్తారని ఆరోపించారు. నియోజకవర్గంలో మనోహర్ శాసన సభ్యులుగా ఉన్న సమయంలోనే తెనాలిలో అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చే విషయంలో ఎలాంటి శ్రద్ధ లేకపోగా ఉన్నత పరిశ్రమలు కూడా అనిశ్చితి రాజకీయాల వల్ల పక్కదారి పడుతున్నాయని, పాలకులు మాత్రం వైజాక్‌లో జీ 20 సమిట్‌లు పెడుతారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టి గత నాలుగేళ్ళలో ఇసుక దందాలు చేసి దోచుకున్న పాలకుల తీరు ప్రజలు గమనిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జనసేన చేనేత విభాగం ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, స్థానిక జనసేన నాయకులు పాల్గొన్నారు.

# 28న తెనాలిలో జగన్ పర్యటన

**తెనాలి, ఫిబవరి 25, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రైతు భరోసా, పిఎం కిసాన్ ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ ప్రారంభోత్సవాన్ని తెనాలిలో ఈనెల 27న ప్రారంభించాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల 28న తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డులో కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు భారీగా చేపడుతున్న ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి స్థబాస్థలిని, హెలిఫ్యాడ్ ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధశాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, వివిధ విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హెలికాప్టర్ దిగే ప్రదేశాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కమీషనర్ హరికిషన్, శాసన మండలి సభ్యులు తలశిల రఘురామ్, జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్, స్థానిక ఎమ్మెల్యే శివకుమార్, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, సబ్ కలెక్టర్



గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మలు పరిశీలించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టిన అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్యాలరీ ఏర్పాటును రహదారుల ఏర్పాట్లను పరిశీలించి, సభకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కమీషనర్ హరికిషన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభా కార్యక్రమం సజావుగా కొనసాగేలా అన్ని ఏర్పాట్లను అధికారులు పక్బందీగా చేపట్టాలని సూచించారు. వేసవి ఎండ తీవ్రత పెరుగుతున్న నేపధ్యంలో సభా స్థలిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మంచినీరు, మజ్జిగ పూర్తి స్థాయిలో సిద్దంగా ఉంచుకుని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. వేదిక, గ్యాలరీలు, ఇతర ఏర్పాట్లను నిర్ధేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్బందీగా పూర్తి చేయాలన్నారు. ఈ విధులకు కేటాయించిన అధికారులు ఆ విధులను సంబంధిత అధికారుల సమన్వయంతో వ్యవహరిస్తూ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. వెంకట శివరామిరెడ్డి, జడ్‌పి సిఇఒ మోహనరావు, మెప్మా పిడి వెంకట నారాయణ, డిఆర్‌డిఎ పిడి హరిహరనాథ్, డ్వామా పిడి యుగంధర్‌కుమార్, పంచాయితీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ నిర్మల, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యానవనశాఖాధికారిణి సుజాత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి శ్రావణ్‌బాబు, తెనాలి డిఎస్పీ స్రవంతిరాయ్, తహశీల్దార్ రవిబాబు, మున్సిపల్ కమీషనర్ ఎం. జస్వంతరావు తదితరులు పాల్గొన్నారు.

# దాచేపల్లిలో దుశ్చర్య మానవహక్కుల ఉల్లంఘనే'

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా దాచేపల్లిలో రజక కులస్తుడైన గరికపాటి కోటేశ్వరరావు )ను అత్యంత దుర్మార్గంగా కిరాతకంగా విచక్షణారహితంగా 14ముక్కలుగా నరికి పొలంలోకి తీసుకెళ్ళి తగలబెట్టడం అత్యంత దురా ర్మగ్గం అని, మానవ హక్కులకు భంగం కలిగించటమే నని జాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు అన్నారు. సభ్య సమాజం భయభ్రాంతులకు లోనయ్యే విధంగా పరిస్థితులను సృషి ంచిన నిందితునిపై సైదులుపై వారి అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకొని విచక్షణారహితంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వేంటనే స్పందించి బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి ఆర్థికపరమైన సహాయం అందించాలని పేర్కొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# మార్చి నెలాకరులోగా జగనన్న గృహానిర్మాణాలు పూర్తి చేయాలి

**బాపట్ల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త :** జగనన్న కాలనీ లో లేఅవుట్స్‌లో గృహాలన్నిటిని మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కె. శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని ప్యాడిసన్‌పేట జగనన్న లేఅవుట్‌లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రారంభించిన గృహాలను వెంటనే ప్రారంబించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాల లబ్ధిదారులకు బ్యాంకు రుణాలను



మంజూరు చేయడానికి డాక్యుమెంట్స్ పూర్తి చేయాలన్నారు. గ్రూపుల్లో ఉన్న అర్హత కల్గిన లబ్ధిదారులకు డాక్యుమెంటేషన్ వేగవంతం చేయాలన్నారు. నిర్మాణాల పురోగతిపై మెప్మా రిసోర్స్ పర్సన్స్ పనితీరు సక్రమంగా లేదని ఆయన అసహానం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే చర్యలుతప్పవన్నారు. గృహానిర్మాణాలకు వాలంటీర్లు పూర్తి స్థాయిలో సహాకరించాలన్నారు. జగనన్న లేఅవుట్స్‌లో అంతర్గత రహదారులు ,తాగునీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్, మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్, తహశీల్దార్ కవిత, సచివాల సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవతం చేయండి

**బాపట్ల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త :** జనసేన పార్టీ అదినేత పవన్‌కళ్యాన్ అదేశాల మేరకు ఈ నెల 28వ తేది వరకు పార్టీలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జనసైనికులు గొగిని అదిశేష అన్నారు. స్దానిక చీల్‌రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం గతంలోచేరిన వారు రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. అదే విధంగా నూతనంగా సభ్యత్వం తీసుకోదల్చిన వారు ఈ నెల 10వ తేదినుంచి 28వ తేది వరకు సభ్యత్వ నమోతు కార క్యమం జరుగుతుందన్నారు. సభ్యత వ్ నమోదు కోరకు అధార్ కార్డు ఒక ఫోటోతో పాటు రూ.500 చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ జనసైనికులు అందరూ పాల్గోని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు గంటా నాగమల్లేశ్వరరావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు, వీరరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

**బాపట్ల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని జివితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బాపట్ల డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు తెలిపారు. స్దానిక పబ్లిక్‌స్కూల్‌లో 36వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బాపట్ల



డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల ,విద్య పట్ల, కుటుంబం పట్లఅవగాహన పెంచుకుని చక్కని విద్యను అభ్యసించి సమాజాభివృద్ధికి కంకణం కట్టుకోవాలన్నారు. విద్యార్థులచే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికల ప్రదర్శన ప్రేక్షకులను ఎంతో అలరించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సోసైటీ అధ్యక్షులు ముప్పనేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రామ్మోహాన్‌రావు, సెక్రటరీ మానం నాగేశ్వరరావు, గెల్లి దిలీప్‌కుమార్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ పి. సుబ్బరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం....ప్రాణదాతులు అవుదాం

**బాపట్ల, ఫిబ్రవరి21, ప్రభాతవార్త.** రక్తదానం అంటే ప్రాణదాణమని రక్తదానం చేయడం మానవత్వానికి నిదర్శనమని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి. శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక వ్యవసాయ కళాశాలల్లోని బివినాద్ అడిటోరియంలో శనివారం జాతీయ సేవా పధకంలో భాగంగా రెడ్‌క్రాస్ బాపట్ల రేపల్లె శాఖ అధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్బం గా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో రక్తదాన అత్యున్నతమైనదన్నారు. కష్ట కాలంలో సాటి మనిషికి రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాన్ని నిలబెట్టగలిగే



వారవుతారన్నారు. ఇటువంటి సేవలో పాల్గొటనం ప్రతి భాద్యతగా బావించాలన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల నుంచి 65 యూనిట్ల రక్తాన్ని 165 మంది విద్యార్థినీ విద్యార్థులు రెడ్‌క్రాస్ సంస్థలకు దానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి నారాయణభట్టు, ఎన్ఎస్ ఎస్ కోఆర్డినేటర్‌లు ప్రసన్నకుమారి, , జ్యోతి, ఉషారాణి, బాలమురళీధర్‌నాయక్, రవిబాబు, కళాశాల అధ్యాపకులు విజయాభినందన, హేమ, రమాదేవి, వ్యవసాయ కళాశాల వైద్యురాలు జ్యోతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభను గుర్తించేందుకే మాంటిస్సోరి ఘాట్ ప్రదర్శన

**తెనాలి, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :** విద్యార్థినీ, విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించేందుకే మాంటిస్సోరి విద్యా సంస్థ ఇస్తున్న ప్రాధాన్యత క్రమంలోనే మాంటిస్సోరి గాట్ టాలెంట్ ప్రదర్శన ఏర్పాటు చేశామని ప్రిన్సిపల్ జేమ్స్ మోర్లీ అన్నారు. శనివారం బుర్రిపాలెం రోడ్డులోని స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను జేమ్స్ మోర్లీ ప్రారంభించారు. విద్యార్థినీ, విద్యార్థులు విభిన్న అంశాలతో రూపొందించిన నమూనాల తయారీ విధానం



సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. నిత్య జీవితంలో ఎంతో దోహదపడే పలు అంశాలను విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా మోర్లే మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పోటీతత్వం ఆవశ్యకతను వివరించారు. జయ, అపజయాలు రెంటిని సమానంగా చూడగల స్థితి ప్రభుత విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. ఓటమిలోనే భవిష్యత్ విజయానికి మార్గాన్ని వెతకాలన్నారు. కాగా విశేష ఆదరణ లభిస్తున్న ప్రదర్శనను ఆదివారం కూడా కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ విజయ, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమిష్ఠి కృషితోనే తిరునాళ్ళ విజయవంతం

## : కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, ఎం.పి.

**నరసరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ వద్ద జరిగిన తిరునాళ్ళ విజయవంతం కావడానికి అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, పార్టీ నాయకులు చేసిన సమిష్టి కృషి కారణమని జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్, ఎస్పీ వై. రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన కోటప్పకొండ తిరునాళ్ళ విజయోత్సవ సభను నిర్వహించారు. అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డితో పాటు కలెక్టర్ ఎల్. శింకర్, ఎస్పీ వై. రవిశంకర్‌రెడ్డి, ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడారు. కోటప్పకొండ



చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 17 లక్షల మంది భక్తులు, యాత్రికులు తరలిరావడం గొప్ప విశేషమన్నారు. స్వామివారి దర్శనం చేసుకొని వారు క్షేమంగా తిరిగి ఇళ్ళకు వెళ్ళడం త్రికోటేశ్వరస్వామి మహిమ అని, స్వామి వారి ఆశీస్సులని తెలిపారు. అదే విధంగా లక్షలాది మంది హాజరైన తిరునాళ్ళలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడం సంతోషమన్నారు. స్వామివారి దర్శనంలోనూ ఎక్కడా భక్తులు ఇబ్బందులు పడలేదని తెలిపారు. పారిశుద్ధ్యం నిర్వహించడంలో నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్లు, వారి సిబ్బంది ఎంతో కష్టపడ్డారని తెలిపారు. గత తిరునాళ్ళలో కొండ పైన, దిగువున వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, ఇతర వ్యర్థాలు వంటివాటితో భక్తులు, యాత్రికులు ఇబ్బందులు పడేవారని తెలిపారు. అయితే ఈ ఏడాది ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గార్బేజ్ వాహనాల ద్వారా చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించడం జరిగిందన్నారు. క్యూ లైన్లలోనూ వాటర్ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు అందించి భక్తులకు అలసట, ఇబ్బందులు లేకుండా చూశామన్నారు. సత్యసాయి వంటి స్వచ్ఛంధ సేవా సంస్థలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, మీడియా ప్రతినిధులు అందించినటువంటి సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. కొండ మొత్తం పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ ద్వారా ప్రత్యక్షంగా జిల్లా ఎస్పీ వై. రవిశంకర్‌రెడ్డి పటిష్టమైనటువంటి బందోబస్తుతో భక్తులకు సేవలందించారని కొనియాడారు. వచ్చే ఏడాది మరింత మెరుగ్గా సేవలను భక్తులకు, యాత్రికులకు అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ శివశంకర్, ఎస్పీ వై. రవిశంకర్‌రెడ్డి, ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, డిఆర్‌ఓ వినాయకం, కోటప్పకొండ ఆలయ ఈఓ వేమూరి గోపి, ఇస్సపాలెం ఆలయ ఈఓ టి. సుధాకరరెడ్డి, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఆర్టీసీ, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బి, ఇతరశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ నాయకులపై కేసులు సరికాదు : ఎంఐఎం

**నరసరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, ఆ పార్టీ నాయకులపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం సరికాదని ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలి అన్నారు. అలవాల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు వెన్నా బాలకోటిరెడ్డి భౌతికకాయాన్ని తరలించడంలో టిడిపి నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. అయితే శాంతిభద్రతల పేరుతో పోలీసులు నిరసన కార్యక్రమాన్ని అడ్డం పెట్టుకొని కేసులు పెట్టారని తెలిపారు. డాక్టర్ అరవింద్‌బాబు ఎవరికి ఏ కష్టమొచ్చినా సహాయం చేస్తున్నారని, ప్రజల ఆదరాభిమానాలు ఆయనకు ఉన్నాయన్నారు. అరవింద్‌బాబుపై పెట్టిన కేసులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులపై పెట్టిన కేసులను తొలగించాలని ఈ సందర్భంగా ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలి తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్‌ను కలిసిన కపలవాయి

**నరసరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌ను శనివారం రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌ను అభినందించి ఆయన సేవలను పార్టీ గుర్తించి తగిన గుర్తింపును ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్సార్ కా ంగ్రెస్‌పార్టీ ఆవిర్భావం నాటి నుండి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డితో మర్రి రాజశేఖర్ కలిసి నడిచారని తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అటు తర్వాత నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాలోనూ పార్టీ బలోపేతానికి చేసిన కార్యక్రమాలు, కృషి సిఎం వై.ఎస్. జగన్ పరిగణలోకి తీసుకోవడం సంతోషమన్నారు. అదే విధంగా పార్టీ కోసం కష్టపడే వారికి ఖచ్చితంగా



న్యాయం జరుగుతుందనే విషయం మరోసారి రుజువైందన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పరని ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకొని ఎమ్మెల్సీ పదవిని కేటాయించడం హర్షణీయమన్నారు. త్వరలోనే ఆయన మంత్రి పదవిని అలంకరించాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ ఆకాంక్షిస్తూ పూలమాలలు, శాలువాలు, మిఠాయిలతో ఆయనను సత్కరించారు.

# సైనిక్ స్కూల్స్‌ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సిబిఐటి విద్యార్థుల విజయం

**నరసరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** పట్టణంలోని సిబిఐటి స్కూల్ నుండి 21 మంది విద్యార్థులు సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో అర్హత సాధించారని పాఠశాల డైరెక్టర్ పి. యోగిరెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సైనిక్ స్కూల్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులను




అభినందించి ఆయన మాట్లాడారు. నరసరావుపేట పట్టణ, పరిసర ప్రాంతాల నుండి అర్హత సాధించిన వారిలో అత్యధికంగా సిబిఐటి విద్యార్థులే ఉన్నారని తెలిపారు. పరీక్ష రాసిన ప్రతి ఇద్దరిలో ఒకరు అర్హత సాధించడం తమ పాఠశాలకు గర్వకారణమన్నారు. విజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటు ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ పి. యోగిరెడ్డితో పాటు ప్రిన్సిపాల్ జి. కామేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారదర్శకతతో కూడిన అభివృద్ధికి తగు ప్రాధాన్యం

## సర్పంచ్ ఉసరపు రాజ్యలక్ష్మి

**తెనాలి, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :** మండలంలోని అంగలకుదురు గ్రామంలో పారదర్శకతతో కూడిన అభివృద్ధికి తగు ప్రాధాన్యం కల్పిస్తూ చేపట్టిన కార్యక్రమాల ద్వారా భవిష్యత్‌లో సత్‌ఫలితాలు ఉంటాయని గ్రామ సర్పంచ్ ఉసరపు రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. అంగలకుదురు గ్రామంలో చెరువు చుట్టూ పచ్చదనం పరిరక్షణ దిశగా మామిడి మొక్కలను నాటి చెరువు ద్వారా ఆదాయం చేకూరేందుకు చేపల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటుగా గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటుకు, సైడ్‌కాల్వల పూడిక తీత పనులకు రూ.25లక్షలు నిధులు వెచ్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, 2వ వార్డు మెంబర్ ఉరిటి శ్రీనివాసరావు, 4వ వార్డు మెంబర్ తేజశ్విని, 7వార్డు మెంబర్ ఫరీద్, శ్రీరామ్‌బాజీ, గ్రామ కార్యదర్శి గుర్రం దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.





# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి.

# పలనాటి తిరుమల ఆలయ సమగ్ర అభివృద్ధికి కృషి

- ముఖ మండప నిర్మాణ మిగిలిన పనులకు నిధులు మంజూరు
- ఎంతో విశిష్టత లకిగిన నేతి వెంకన్నస్వామిని దర్శించుకోవడం అదృష్టం
- నాలుగు వారాల తిరునాళ్ళకు అన్ని ఏర్పాట్లు చేశాం

**దేవరంపాడు (రాజుపాలెం), ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలం దేవరంపాడులో స్వయంభుగా వెలసిన నేతి వెంకన్న స్వామి ఆలయానికి ఎన్నో ప్రతిష్టతలు ఉన్నాయని, తొలి శనివారం తిరునాళ్ళ వేడుకల్లో పాల్గొనడం ఆ స్వామి వారి వరంగా భావిస్తున్నానని రాష్ట్ర డిప్యూటీ సిఎం, దేవాదాయ ధర్మాదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబుతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారితో పాటు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌లు ఉన్నారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ గతంలో ముఖ మండపం నిర్మాణానికి దేవాదాయశాఖ నుంచి రూ.99 లక్షలు నిధులు మంజూరు చేశామని, ముఖ మండపం మిగిలిన నిర్మాణం పూర్తయ్యే వరకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని ప్రకటించారు. నేతి వెంకన్న స్వామి ఆలయం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రత్యేకమైనదిగా అనేక విశిష్టలు ఉన్నాయన్నారు. స్వయంభుగా వెలవడం, స్వామి వారి తిరునాళ్ళ వేడుకలు నాలుగు శనివారాల పాటు జరగడం, గర్భగుడిపై భాగం తెరిచి ఉండటం, సూర్య కిరణాలను తాకి స్వామి వారు మత్స్య అవతారంలో దర్శనం ఇవ్వటం వంటి అనేక ప్రత్యేకతలు కలిగి ఉండటం విశేషమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కూడా నిధులు మంజూరుకు సహకరిస్తామన్నారు. రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక చొరవ, కంకణబద్దులై ఆలయాన్ని గతంలో ఎవరూ, ఎన్నడూ చేయని రీతిలో అభివృద్ధి చేయటం స్ఫూర్తిదాయకమన్నారు. అంబటి కృషికి సహకరిస్తామన్నారు.

రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ తిరుణాళ్ళ వేడుకల్లో మాత్రమే కాకుండా ప్రతి రోజు స్వామివారిని విశేష సంఖ్యలో భక్తులు సందర్శించుకునేలా అవసరమైన అన్ని వనరులను, వసతులను ఏర్పాటు చేసి తిరుమల తిరుపతి దేవస్థానం స్థాయిలో అభివృద్ధి చేసేందుకు పట్టుదలతో, భక్తి ప్రపత్తులతో కృషి చేస్తున్నామన్నారు. దాతలు కూడా సహకరించి పారదర్శకంగా జరుగుతున్న అభివృద్ధికి నిధులతో పాటు అందించాలన్నారు. పూజా కార్యక్రమాల్లో వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, డిఎఫ్ఓ రామచంద్రరావు, ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత, మండల కన్వీనర్‌లు ఏపూరి శ్రీనివారావు, భవనం రాఘవరెడ్డి, రాయపాటి పురుషోత్తం, నాయకులు కళ్లం విజయభాస్కర్‌రెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, అచ్యుత శివప్రసాద్, పులిబండ్ల అశోక్, ఆలయ కమిటీ సభ్యులు అంబటి బ్రహ్మయ్య, దేవస్థాన ప్రత్యేక అధికారి లీలావతి, ఈవో గుర్రం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబానికి సంక్షేమ తోడ్పాటు అందిస్తున్నాం

: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అచ్చంపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** ప్రతి కుటుంబానికి సంక్షేమ తోడ్పాటు అందిస్తున్నామని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ప్రతి ఇంటికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా సంక్షేమ సాయం అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 134వ రోజు మండల కేంద్రమైన అచ్చంపేట 1వ సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటించారు. బీసీ కాలనీలో ప్రజలు బాణాసంచా కాలుస్తూ ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు పూలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన కరపత్రాలు ప్రజలకు ఇచ్చి ప్రభుత్వ లబ్దిని వివరించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని సూచించారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ మూడున్నరేళ్ళలో పెదకూరపాడు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. అచ్చంపేటలో రూ.1.5 కోట్లతో సకల సౌకర్యాలతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మించామన్నారు. కేజీబీవీ, జిల్లా పరిషత్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూళ్ళ అభివృద్ధికి రూ.5.30 కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. నాడు - నేడు ద్వారా రూ.2.90 కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. ఇవి కాక రెండు సచివాలయ భవనాలు, కమ్యూనిటీ హాల్, వెల్‌నెస్ సెంటర్లు నిర్మిస్తున్నామని చెప్పారు. అచ్చంపేట మండలంలో సత్తెమ్మతల్లి ఆలయ అభివృద్ధికి అటవీశాఖ అనుమతులు తెచ్చి పనులు జరిపిస్తున్నామన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా కృష్ణానదిపై రూ.60 కోట్లతో బ్రిడ్జిని నిర్మించబోతున్నామన్నారు. ఇప్పటికే అనుమతులు కూడా వచ్చాయని త్వరలోనే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన చేస్తామన్నారు. గత పాలకులు మాటలతో మాయ చేస్తే తాను మాత్రం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలను తాను ఆచరణలో పెడుతున్నానని చెప్పారు. అర్హులకు సంక్షేమ సాయం అందించడంతో పాటు అభివృద్ధి ఫలాలు అందరికీ అందించాలన్నదే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మ విజయ్ ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి రజిని కృష్ణనైక్, సర్పంచ్ కంబాల వీరబాబు, చిన్నశ్రీను, అంబటి నారాయణ, జానీ, సాయిరెడ్డి, బాబు, ఆర్లరెడ్డి, చిన్న యల్లమందయ్య, మండల పార్టీ అధ్యక్షులు చంద్రయ్య, నెల్లూరి చంద్రబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వడదెబ్బ నివారణపై అవగాహన

**బెల్లంకొండ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** మండల అభివృద్ధి కార్యాలయం నందు శనివారం వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తగినన్ని నీరు, మజ్జిగ, నిమ్మరసం, చెరుకురసం, సీజన్లో లభించే పళ్ళు, తాటి ముంజలు, అవసరమైతే కొబ్బరిబొండా నీరు మొదలగు వాటిని తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి, ఆహార పదార్థాలు సమాన పాళ్ళలో తగిన మోతాదులో తీసుకోవడం, బలకరమైన, బలవర్ధకమైన, పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలన్నారు. మన ఆరోగ్యం గృహ వైద్యం గురించి నిమ్మరసం ఒక చిటికెడు ఉప్పు ఒక స్పూను చక్కెర కలిపి త్రాగాలన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఆయుష్ మందులను ముఖ్యఅతిథిగా ఎంపిపి పద్మా వెంకటేశ్వరరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బ్రహ్మయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల అధికారులు, గ్రామ ప్రజలు, సచివాలయ హెల్త్ సెక్రటరీ పాల్గొన్నారు.



## అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

**పెదకూరపాడు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎంపిపి మీరయ్య కోరారు. మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారులు, నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. మండలం అభివృద్ధి బాటలో నడవాలంటే అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వైకాపా ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రానున్న కాలంలో వైకాపా ఘన విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. అధికారులు పెండింగ్ లేకుండా ప్రతి పనిని నిబద్ధతతో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ క్షమారాణి, ఎంపిడిఓ నరసింహారావు, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.




## భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**నరసరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** బొల్లా ప్రసాద్ అనే బలహీన వర్గానికి చెందిన యువకుని భూమిని కబ్జా చేయడంతో పాటు కులం పేరుతో ధూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మాలమహానాడు కార్యాలయంలో నాయకులు ముసుకు రవికుమార్, బాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు. మంగళగిరి మండలంలోని పెదకాకాని పంచాయితీ పరిధిలో ప్రసాద్‌కు చెందిన ఆరు ఎకరాల భూమి ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములు పారిశ్రామికరణ, ప్రైవేటీకరణ పేరుతో భూములు ఆక్రమించడం జరుగుతుందన్నారు. బిజెపి పార్టీకి చెందిన నాయకులకు బినామీలుగా వ్యవహరిస్తున్న వారు కేంద్రంలో అధికారం ఉందనే అహంకారంతో భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. భూముల విషయంలో అన్యాయం జరిగితే దానిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు


## బాలలపై నేరాలకు పాల్పడితే కఠినశిక్షలు

**రొంపిచర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** బాలలపై నేరాలపై పాల్పడితే కఠినశిక్షలు పడతాయని దిశ పోలీస్‌సేష్టన్ సి.ఐ. సుభాషిణి అన్నారు. శనివారం పలు బాల బాలికలకు దిశచట్టం గురించి, చిన్నారులపై జరిగే నేరాల గురించి జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. సి.ఐ. సుభాషిణి మాట్లాడుతూ అశ్లీల దృశ్యాలు చిత్రీకరణ, వీక్షణ, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ గురించి తెలియజేశారు. ముప్పాళ్ళ జెడ్పీ ఉన్నత పాఠశాల, గొట్టిపాడు గ్రామ కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో, మాదల బిసి సంక్షేమ పాఠశాలలో అవగాహన కల్పించారు. చిన్నపిల్లలు భగవత్ స్వరూపమన్నారు. వారి భద్రత, స్వేచ్ఛకు పోలీస్‌శాఖ కృషి చేస్తుందని సి.ఐ. సుభాషిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.లు సుబ్బారావు, అల్లూరిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఓటమి భయంతో పల్నాడులో దాడులు

**నరసరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** ఓటమి భయంతో పల్నాడు జిల్లాలో అధికారపార్టీ దాడులు చేస్తుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మాచర్ల నియోజకవర్గంలోని మిరియాల గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ట్రాక్టర్‌ను తగులపెట్టిన సంఘటనపై ఆయన స్పందించి మాట్లాడారు. మాచర్ల టిడిపి నాయకులు జూలకంటి బ్రహ్మరెడ్డి ఊరేగించిన ట్రాక్టర్‌ను తగులపెట్టడం దుర్మార్గమన్నారు. ప్రశాంతమైన పల్నాడులో ఘర్షణలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీ నాయకులను టార్గెట్ చేసుకొని దాడులు చేస్తున్నారన్నారు. పోలీసులు అధికారపార్టీకి ప్రైవేట్ సైన్యంలా పని చేస్తున్నారన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గంలో బాలకోటిరెడ్డి హత్య విషయంలోనూ ఇదే విధమైన వైఖరిని పోలీసులు అవలంభించారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు రక్షిస్తున్నారని, పూర్తిగా ఏకపక్షంతో వ్యవహరించడం అన్యాయమని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## నాయీ బ్రాహ్మణులకు రాష్ట్రంలో అన్యాయం జరుగుతుంది

**నరసరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణులకు అన్యాయం జరుగుతుందని, వారికి మోసం జరిగిందని టిడిపి నియోజకర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం ఆయన మండలంలోని ములకలూరు గ్రామంలో ఓ సెలూన్ షాపుకు వెళ్లి గడ్డం గీసి నాయీ బ్రాహ్మణుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయీ బ్రాహ్మణులకు ఎన్నో హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారన్నారు. తన పాదయాత్రలో ఎమ్మెల్సీ పదవిని నాయీ బ్రాహ్మణులకు ఇస్తానని ఇచ్చిన హామీ ఏమైందన్నారు. టిడిపి ప్రభుత్వంలో రూ.లక్ష వరకు రుణాలు ఇచ్చేవారని అయితే ప్రస్తుతం ఆ రుణాలను ఇవ్వడం లేదన్నారు. నాయీ బ్రాహ్మణులకు తిరిగి న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.

## రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో ఉచిత వైద్యసేవలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** పట్టణంలోని పల్నాడు బస్టాండ్‌లో ఉన్న శ్రీ రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచిత వైద్యసేవలను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఇహెచ్ఎస్ పథకాల ద్వారా అందిస్తున్నామని హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ అనిరుధ్ ఫణిభార్గవ్ శనివారం తెలిపారు. ఆయన తన వైద్యశాలలో మాట్లాడారు. వైద్యశాల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా రూ.90 వేలకే ఇంపోటెడ్ ఇన్‌ఫ్లాంట్‌తో మోకాలి చిప్ప మార్పిడి శస్త్ర చికిత్సలను చేస్తున్నామన్నారు. హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌లో విశేష సేవలందించి గత నాలుగు సంవత్సరాలుగా నరసరావుపేట పట్టణ, పరిసర ప్రాంతాల్లో వైద్యసేవలను అందిస్తున్నామని డాక్టర్ అనిరుధ్ ఫణిభార్గవ్ తెలిపారు. మోకాళ్ళ నొప్పులు, వెన్నుపూస నొప్పులు, కీళ్ళవాతం, యాక్సిడెంట్ కేసులు, కీళ్ళ మార్పిడి (భుజం, తొంటి, మోచిప్ప) అత్యాధునిక చికిత్స, ఆర్థోస్కోపిక్ సర్జరీ చేస్తున్నామన్నారు. అదే విధంగా వెన్నుపూస సమస్యలకు సంబంధించి ఎండోస్కోపి ద్వారా కేవలం ఒకే ఒక్క కుట్టుతో ఆపరేషన్‌లు చేయడం తమ ప్రత్యేకత అన్నారు. తమ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ అనిరుధ్ ఫణిభార్గవ్ తెలియజేశారు.



## సంచార పశు ఆరోగ్య సేవలతో మూగజీవాలకు మెరుగైన వైద్యం

**వినుకొండ, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** మూగ జీవాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని నరగాయ పాలెం గ్రామంలో సంచార పశువైద్యశాల వాహనాన్ని ఎమ్మెల్యే బొల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి వద్దే మూగజీవాలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకొచ్చిందన్నారు. టోల్ ఫ్రీ నంబరు 1962 కాల్ చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వినుకొండ అసిస్టెంట్ డైరెక్టర్ సరోజా దేవి, ఈపూరు అసిస్టెంట్ డైరెక్టర్ పి. శ్రీనివాసమూర్తి, పశు వైద్యాధికారి శివాజీ, పశు వైద్య అధికారులు, సిబ్బంది, మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 2న సీపీఐ మహాధర్నా

**వినుకొండ, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సీపీఐ ఆధ్వర్యంలో మార్చి 2వ తేదిన జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ. మారుతీ వర ప్రసాద్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఎనిమిదవ వార్డులో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెవవేర్చడంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి విఫలమయ్యారన్నారు. జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణాలకు రూ. 5లక్షలు మంజూరు చేయాలని, టిడ్కో నిర్మాణాలు, మౌలిక వసతులు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయడం తదితర సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేపట్టిన మహాధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బొగ్గరం తిరునాళ్ళలో దొంగల చేతివాటం

**ఈపూరు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** మండలంలోని బొగ్గరం గ్రామం తిరునాళ్ళ సందర్భంగా దొంగలు చేతివాటం ప్రదర్శించారు. ఇరువురు వ్యక్తులకు చెందిన రెండు బైకులు, నలుగురి వ్యక్తుల సెల్‌ఫోన్లు, ఎనిమిది మంది వ్యక్తుల పర్సులు చోరీకి గురయ్యారు. ఈ మేరకు బాధితులు ఈపూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరునాళ్ళ సందర్భంగా ప్రజలు భారీగా తరలిరావడంతో సందట్లో సడేమియా అన్నట్లు దొంగలు చోరీలకు పాల్పడ్డారు.

## వేల్పూరులో గడప-గడపకు మన ప్రభుత్వం

**శావల్యాపురం, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** మండలంలోని వేల్పూరు గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే బొల్లా ప్రభుత్వ పథకాలు వివరించారు. ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు తెలియజేశారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

**నూజెండ్ల, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్లలోని ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎరువుల దుకాణాల్లో రెండు లక్షల డెబ్బై వేలకు సరైన పత్రాలు లేకపోవడంతో సరుకులు అమ్మకాలు నిలుపుదల చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సీఐ శ్రీహరిరావు, మండల ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారి అంకారావు తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్‌పై విఆర్ఏ పోలీసులకు ఫిర్యాదు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** మండలంలోని కొమరపూడి గ్రామ విఆర్ఏ కొరబండి శ్రీనివాసరావు తనపై సత్తెనపల్లి తహశీల్దార్ దాడి చేశారంటూ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను ఏడు సంవత్సరాలుగా పెరాలసిస్ అనే వ్యాధితో బాధపడుతున్నానని అయితే శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో కార్యాలయానికి రావాలని తహశీల్దార్ ఒత్తిడి చేశారన్నారు. దీంతో కార్యాలయానికి వెళ్ళిన తనపై తహశీల్దార్ తీవ్ర దుర్భాషలాడుతూ దాడి చేశారని ఆరోపించారు. తహశీల్దార్ పై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దాడి అనంతరం ఆసుపత్రిలో చేరిన శ్రీనివాసరావును సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్ పరామర్శించారు.



## అనాథ వృద్ధుల ఆశ్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆదరణ అనాథ వృద్ధుల ఆశ్రమాన్ని సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకటలక్ష్మి వృద్ధుల ఆశ్రమాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ ఎంత మంది వృద్ధులు ఉంటున్నారు అనే విషయం, వారికి అందించే ఆహారం గురించి, ఏ ఏ సమయంలో ఏ ఆహారం అందిస్తున్నారు అని పలు విషయాలను స్వయంగా వృద్ధులను ఆమె అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వారికి సంతానం ఉన్నదా ఉంటే ఎంత మంది వారు ఏమి చేస్తుంటారు, మిమ్మల్ని ఇక్కడకు వారే పంపించారా లేక వారి యొక్క నిరాదరణ వలన ఇక్కడకు వచ్చారా అని అందరినీ అడిగి తెలుసుకోవటమే కాక అవసరమైన వారిని ఉచిత న్యాయ సహాయం అందిస్తామని న్యాయమూర్తి వారికి భరోసా కల్పించారు. అక్కడ ఉన్న రిజిస్టర్‌ను న్యాయమూర్తి పరిశీలించి నిర్వహించే వారికి పలు సూచనలు చేశారు. న్యాయమూర్తితో పాటు ప్యానల్ న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావు, బి.ఎల్.లక్ష్మి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** మండల విద్యాశాఖాధికారిణి కె.జ్యోతికిరణ్ శనివారం మండలంలోని పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో తరగతి గదులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల లెసెన్స్ ప్లాన్స్, వర్క్‌బుక్ కరెక్షన్, ప్రశ్నాపత్రాల మూల్యాంకనం, ప్రోగ్రెస్ కార్డ్స్, సిసిఈ రికార్డ్స్‌ను తనిఖీ చేశారు. అదే విధంగా లెర్నింగ్ వర్డ్ ఏ డే, ఎండిఎం రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

# వైసీపీ ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగట్టేందుకే ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం

## మాజీ ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, ఫిబ్రవరి 25:** వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగట్టి, వారు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు ప్రజలకు వివరించి, మేమున్నామని ప్రజలకు భరోసా ఇచ్చేందుకే ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలోని 18వ వార్డులో నిర్వహించిన ఇదేం కర్మ రాష్ట్రానికి, ఇదేం కర్మ గురజాలకు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో 9 మంది టీడీపీ నేతలు హత్య చేశారని, అక్రమ క్వారీ గుంతల్లో 9 మంది చిన్నారులు పడి చనిపోవడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడుల, మహిళలపై



అత్యాచారం, 80 యేళ్ల వృద్ధ దంపతులపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టడం, టీడీపీ సానుభూతి పరుల ఆస్తులు, గృహాలు ధ్వంసం చేయడం, టీడీపీ కార్యకర్త గృహానికి నిప్పటించి వారి కుటుంబాన్ని సజీవ దహనం చేయాలని చూడడం, ముస్లిం కుర్రాడిని నేషనల్ హైవేపై కొట్టడం, చిన్నారులను రోజంతా పోలీస్‌స్టేషన్లో ఉంచడం, వడ్డెర కార్మికులను కూలీ డబ్బులు అడిగారని కత్తులతో పొడవడం, 40 మందివి కాళ్లు, చేతులు విరగకొట్టడం తదితర వైసీపీ అకృత్యాలను కరపత్రాల రూపంలో ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గురజాల పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, పులుకూరి కాంతారావు, మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, శరమాళ్ల హనుమంతురావు, బుల్లయ్య, శ్రీఇనవాసరావు, పోటు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి.. అండగా ఉంటాం

## మాజీ ఎమ్మెల్యే యరపతినేని

**మాచవరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** అధైర్య పడకండి.. అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బాధిత కుటుంబానికి భరోసానిచ్చారు. మండలంలోని మోర్జంపాడుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు యెనుముల హనుమయ్య అనారోగ్యంతో మృతిచెందారు. విషయం



తెలుసుకున్న యరపతినేని శనివారం గ్రామానికి చేరుకొని హనుమయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. హనుమయ్య పార్టీ అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన మరణం ఎంతగానో బాధ కలిగించిందన్నారు. అన్ని విధాలా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట టీడీపీ నేతలు ఉన్నారు.

# జనన మరణాలు నమోదు చేయాలి

**గురజాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** గ్రామస్థాయిలో వాలంటీర్లు, ఆశావర్కర్లు, మెడికల్ సిబ్బంది సాయంతో జనన మరణాలు నమోదు చేయాలని గురజాల సీనియర్ సివిల్ జడ్జి శేషాద్రి పంచాయతీ సిబ్బందికి సూచించారు. శనివారం కోర్టు ఆవరణలో మున్సిపల్, పంచాయతీ అధికారులు,



సిబ్బందికి జననమరణ, వివాహ నమోదు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు జనన మరణ నమోదు ఉపయోగపడుతుందన్నారు. మార్చి 18వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మంజులత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీహరి సత్యనారాయణ, జానీబాషా, ప్రభుదాసు, కోటేశ్వరరావు, రాధాకృష్ణమూర్తి, కిరణ్‌దాసు, చెన్నకేశవరావు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన

**గురజాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో శనివారం తానా ఫౌండేషన్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు, క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ



శిబిరాన్ని సీనియర్ వైద్యులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీరామ్మూర్తి, మధుకరరెడ్డి, పులుకూరి శివన్నారాయణలు ప్రారంభించారు. మొత్తం 580 మంది రోగులను పరీక్షించి 223 మందికి ఈసీజీ, 44 మందికి అల్ట్రాసౌండ్ స్కానింగ్, 29 మందికి పాప్‌స్మియర్, 12 మందికి ఎక్స్‌రే పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యులు శ్రావణ్‌కుమారి, అమ్మ్యాల ప్రేమకుమార్, రవిశంకర్ ప్రదీప్‌రెడ్డి, ఫణికుమార్, జీవీఆర్ చౌదరి, మీనా, శ్రీకాంత్, సుష్మలు వైద్య సేవలందించారు. ఈ శిబిరాన్ని చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# ఎఫ్‌పీవోఎల్‌ఆర్‌పై అవగాహన

**గురజాల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో శనివారం తహసీల్దార్ దానియేలు ఆధ్వర్యాన రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ఎఫ్‌పీవోఎల్‌ఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎఫ్‌పీవోఎల్‌ఆర్ చేసేటప్పుడు విచారణ



జరిపి రైతుల వివరాలను సవివరంగా పొందుపరచాలన్నారు. రైతుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. సర్వే నంబరు, విస్తీర్ణం, సేద్యం తదితరవి ఆధారాలతో నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో దండోరా, మైకుల ద్వారా ఎఫ్‌పీవోఎల్‌ఆర్‌పై తెలియజేయాలన్నారు.

# వైభవంగా పునీతజోజప్ప తిరునాళ్ళ

**దుర్గి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

పునీతజోజప్ప తిరునాళ్ళ మహోత్సవం శనివారం దుర్గిలో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆర్‌సియం చర్చి నూతనంగా ఏర్పాటుచేసిన మరియమాత విగ్రహాన్ని గుంటూరు బిషఫ్ బోగయ్య ప్రారంభించారు. తిరునాళ్ళ మహోత్సవాలకు వచ్చిన బిషఫ్ బోగయ్యను భారీ ఊరేగింపుతో స్వాగత ం పలికారు. క్రైస్తవ సోదరులు దేవునియెడల భయభక్తులు కలిగి ఉండాలని ఉద్బోధించారు. సాయంత్రం జోజప్ప విగ్రహాన్ని ప్రత్యేక రథంలో బాణా సంచా పేలుళ్ళతో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# నాటక రంగ ఆణిముత్యాలకు ఎన్టీఆర్ పురస్కారాలు

**తెనాలి, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :**

కళామ్మతల్లి సేవలో గత ఐదు శాబ్దాలకు పైగా తమ ప్రదర్శనల ద్వారా ప్రజలను ఆకట్టుకుంటూ నాటక రంగంలో ఆణిముత్యాలుగా వెలుగొందుతున్న జిఎస్ఆర్‌కె శాస్త్రి, అమ్మన విజయలక్ష్మిలను ఎన్టీఆర్ పురస్కారాలతో సత్కరించుకోవడం సముచితమని ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు నాయుడు గోపి అన్నారు. శక పురుషుని ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి మాసానికి ఎన్టీఆర్ శతాబ్ది రంగస్థల పురస్కార ప్రధానోత్సవ సభ శనివారం సాయంత్రం స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ సూత్రదారి మాజీ మంత్రి వర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన వహించిన పురస్కార సభ పరిచయాన్ని సహజ కవి డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు నిర్వహించగా ఎన్టీఆర్ విగ్రహం చెంత జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు నాయుడు గోపి సభనుద్దేశించి మాట్లాడుతూ గుంటూరు ప్రాంతానికి చెందిన జిఎస్ఆర్‌కె





శాస్త్రి నాటక రంగానికి అందించిన సేవలను ప్రశంశించారు. అదే విధంగా రాజమండ్రి ప్రాంతానికి చెందిన ప్రఖ్యాత రంగస్థల నటీమణి అమ్మన విజయలక్ష్మి పాత్రోచితమైన నటనతో గత ఐదు దశాబ్దాలుగా నాటక రంగంలో తను ఏమిటో నిరూపించుకున్నారని, నాటక రంగానికి విశేష సేవలు అందించిన ఆణిముత్యాలు వంటి నటులకు ఎన్టీఆర్ పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. సభాధ్యక్షులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నటనకు నిఘంటువు నందమూరి తారక రామారావు అని ఆయన పేరిట ఏడాది పాటు శకపురుషుడు శత జయంతి ఉత్సవాలను నిర్వహించే ఆలోచనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సత్కార గ్రహీతలను ఎన్టీఆర్ పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తనకు జరిగిన సత్కారం పట్ల జిఎస్ఆర్‌కె శాస్త్రి తమ స్పందనను వెలిబుచ్చుతూ ఎన్టీఆర్ జీవనశైలి, అటు నాటక రంగంలోను, ఇటు సినిమా రంగంలోను ఆయనకున్న ప్రతిభను వివరిస్తూ నటుడిగా తనకు ఎన్టీఆర్ పురస్కారం లభించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. మరో సత్కార గ్రహీత విజయలక్ష్మి మాట్లాడుతూ కళాకారులకు నిజమైన సంతోషం, కళాభిమానుల నుంచి వచ్చే ప్రోత్సాహంలోనే ఉంటుందని, ఆ దిశగా ఎన్టీఆర్ పురస్కారాన్ని అందుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లిపర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనపాల రవిబాబు, పలువురు కళాకారులు, కళాభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడు ఆవులయ్య ట్రాక్టర్ దగ్ధం

**కారంపూడి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** మండలంలోని మిర్యాల గ్రామంలో టీడీపీ నాయకుడు బత్తుల ఆవులయ్యకు చెందిన ట్రాక్టర్‌ను పెట్రోలు పోసి తగులబెట్టారని టీడీపీ మండల నాయకులు పంగులూరి అంజయ్య, ఉన్నం లక్ష్మీనారాయణలు శనివారం తెలిపారు. మిర్యాల గ్రామంలో శుక్రవారం శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమానికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిని గ్రామంలో ర్యాలీగా తీసుకొచ్చి గ్రామంలో



ఊరేగింపు జరిపారు. రాత్రి సమయం కావడంతో వైసీపీ నాయకులు ఆవులయ్య ట్రాక్టర్‌ను పెట్రోలు పోసి తగులబెట్టారని వారు ఆరోపించారు. గ్రామానికి వెళ్లి ట్రాక్టర్‌ను పరిశీలించి ఆవులయ్యకు ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఇది అప్రజాస్వామిక చర్యని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య అన్నారు. బీసీలను టార్గెట్ చేసుకొని నియోజకవర్గంలో వైసీపీ నేతలు ఆగడాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చప్పిడి రాము, బొల్నేడి శ్రీనివాసరావు, గోళ్ల సురేష్ యాదవ్, హరికృష్ణ, బొల్నేడి కోటి, కటికల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో ప్రజల్లో ఆనందం

**మాచర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలతో ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోందని ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనన్నారు. శనివారం



మండలంలోని లింగాపురంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు వైసీపీ వైపు ఉన్నారని, గ్రామాలకు చేరుకున్న తమను ఎంతో ఆప్యాయంగా ఆదరిస్తున్నారన్నారు. ప్రజలు తమపై చూపుతున్న అభిమానం మరువలేనిదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధే ఇందుక కారణమన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని అఖండ మెజార్టీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు. ప్రజలు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పీఆర్కేకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# చెంతనే కృష్ణానది ఉన్నా సాగు, తాగునీరుకు నోచుకోకపోవడం దురదృష్టకరం

**వెల్దుర్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** చెంతనే కృష్ణానది ఉన్నప్పటికీ సాగు, తాగునీటికి నోచుకోకపోవడం దురదృష్టకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు అన్నారు. సీపీఐ నేతలు శనివారం మండలంలోని వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ఎన్నో యేళ్లుగా మండల ప్రజలు ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ ప్రాజెక్ట్ ప్రారంభం కాకపోవడం బాధాకరమ న్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, పుల్లల చెరువు మండలాలకు సాగు, తాగునీరు అందించవచ్చన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందు బచావత్ ట్రిబ్యునల్ సిఫార్సులను తుంగలో తొక్కి ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఈ ప్రాంత వాసులు సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం తమ సాగు భూములను కోల్పోయారని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం పలు రైతు, ప్రజా సంఘాలు ఆందోళనలు జరిపినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఎన్నికల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తామని హామీనిచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ హుస్సేన్, ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, రంగనాయకులు, బాబురావు, సుభాని, ఖాన్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాలలో 48వ ఏపి కాలేజీ టీచర్స్ బ్యాడ్మింటన్ టోర్నీప్రారంభం

**గుంటూరు స్పోర్ట్స్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** ఉపాధ్యాయ వృత్తిలోని ఒత్తిడిని అధిగమించి,శారీరక,మానసిక ఆనందమయ జీవితానికి ఉపాధ్యాయులకు క్రీడలు ఎంతో అవసరమని గుంటూరు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.కోటేశ్వరరావు పేర్కొన్నారు.శనివారం ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన 48వ ఏపి కాలేజీ టీచర్స్ బాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించి కొంతసేపు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులతో కలసి షటిల్‌ను ఆడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో నిరంతరం పనిచేస్తున్న వారికి ఇలాంటి క్రీడా పోటీల్లో



పాల్గొనడం జీవితంలో గుర్తుండిపోయే మధుర జ్ఞాపకాలుగా ఉంటాయని,అపజయం విజయానికి మార్గంగా తీసుకోవాలన్నారు.కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు వ్యాయామంతోపాటు క్రీడలకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేయడం జరిగిందని,రాష్ట్రస్థాయి పోటీలకు తమ కళాశాల వేదిక కావడం ఆనందదాయకం అన్నారు.రాష్ట్రస్థాయిలో జరిగే ఈ పోటీలకు వివిధ కళాశాలల నుండి 112జట్లు తమ పేర్లను నమోదుచేసుకున్నాయని,అందులో మెన్స్ డబల్ విభాగానికి 57జట్లు,ఉమెన్స్ డబుల్స్ విభాగానికి 22జట్లు,వెటరన్ డబుల్ విభాగానికి 18జట్లు,సూపర్ వెటరన్ డబల్ విభాగానికి 5జట్లు,మిక్స్‌డ్ డబుల్ విభాగానికి 10జట్లు పోటీల్లో పాల్గొన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు.పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఏపి బ్యాడ్మింటన్ అసోసియేషన్ నుంచి టి.కృష్ణప్రసాద్,ఏ.విప్లవ్ వంశీ పాల్గొన్నారు.క్రీడల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు తమ పూర్వపు జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ వారి ఆనందోత్సాహాల మధ్య కళాశాల ప్రాంగణం సందడి వాతావరణం నెలకొంది.నేడు (ఆదివారం) జరిగే సెమీ ఫైనల్స్,ఫైనల్స్ పోటీల్లో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో గెలిచిన వారికి అతిధులు చేతులమీదుగా బహుమతుల ప్రధానం జరుగుతుంది.కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ,కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్,ఏపి కాలేజ్ టీచర్స్ బ్యాడ్మింటన్ ఉపాధ్యక్షులు సి.చంద్రశేఖర్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర్,కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.గౌరీశంకర్ టోర్నమెంట్ నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ చెన్నారెడ్డి రచించిన 'మరో మహాత్మ' ఆవిష్కరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** యూనివర్సిటీ ఆంగ్ల విభాగపు ఆచార్యులు ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డి రచించిన క్యాంపస్ నవల "మరో మహాత్మ"ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ ఆవిష్కరించారు. క్యాంపస్‌లోని కమిటీ హాల్లో జరిగిన పుస్తకావిష్కరణలో ఆచార్య రాజశేఖర్



మాట్లాడుతూ చెన్నారెడ్డి తన ప్రసంగాలల్లో రచనల్లోను వ్యవస్థలోని లోపాలను తనదైన రీతిలో ఎత్తిచూపడం తన ప్రత్యేకత అని అన్నారు.ఇందుకోసం ఆయన పదునైన మాటలను వ్యంగాస్త్రాలను సందిస్తారన్నారు."అంపశయ్య నవీన్" క్యాంపస్ నవల తరహాలో మరొక నవలను ఆచార్య జి.చెన్నారెడ్డి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి రాయడం ఎంతో సంతోషం అన్నారు.యూనివర్సిటీ అధ్యాపకులు ఈ తరహా రచనలను చేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్‌మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య కరుణ,క్యాంపస్‌లోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్,విభాగాధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :**

స్థానిక మారుతీనగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించుచున్న మహాకుంభాభిషేకం సహిత 36వ వార్షికోత్సవాలు మరియు జీవ ధ్వజ పున:ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా మూడవరోజు కార్యక్రమంలో భాగంగా ఉదయం గోపూజ బాలపూజ కోటి కుంకుమార్చన జిల్లాస్థాయి ఆధ్యాత్మిక తాళ భజన పోటీలు,నిత్య జప హోమ కార్యక్రమాలతోపాటు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణే య్వరస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమ ంలో సుమారు 100మంది దంపతు లు పాల్గొని కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు సాంస్కృతిక కార్యక్ర



మాల్లో భాగంగా నర్తనశాల కూచిపూడి నృత్యరూపకం రచన దర్శకత్వం నిర్వహణ కళారత్న డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి,కేంద్ర నాటక అకాడమీ సభ్యులు,పురస్కార గ్రహీతలు ఆద్వర్యంలో కూచిపూడి రుచి రూపకాన్ని ప్రదర్శించారు.ఆధ్యంతం ఈ దృశ్యరూపకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.కార్యక్రమాలన్నింటిని జ్యోతిపూజ చేయడానికి శ్రీ పరశివానంద భారతీ స్వామి విచే ్చశారు.ఈనాటి కార్యక్రమాల్లో డాక్టర్ పి.వి.రాఘవశర్మ,డాక్టర్ పి.విజయ,బి.వి. అప్పారావు,జి.సుధాకర్,కొత్రపాటి రామారావు దంపతులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.కార్యక్రమాలన్నింటినీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# 'దళిత బహుజనులు రాజకీయ అవకాశాలను అందిపుచ్చుకోవాలి'

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** దళిత బహుజనులు రాజకీయ అవకాశాలను అందిపుచ్చుకోవాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు.భీమ్ భారత్ ఏర్పాటు చేసిన దళిత బహుజన రాజకీయ అవగాహన సదస్సుకు డొక్కా మాణిక్యవరప్రసాద్ ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు.సదస్సుకు భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షుడు పాగళ్ళ ప్రకాష్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ డొక్కా వరప్రసాద్ మాట్లాడుతూ దేశ జనాభాలో




95శాతంగా ఉన్న అణగారిన కులాలు ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ ,మహిళలు రాజకీయ శక్తిగా ఎదిగిన నాడే దళిత బహుజన వర్గాలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగగలరని ఆయన తెలిపారు.ముఖ్యంగా దళిత బహుజన జీవన విధానంలో కొన్ని మార్పులు రావాలని,ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నతంగా చదివించడం ద్వారా బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేసిన వారమవుతామన్నారు.విశిష్ట అతిధులుగా టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడుచ, మాజీమంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేడ్కర్ పోరాటాలు దళిత బహుజనుల్లో ఆత్మగౌరవాన్ని,ప్రశ్నించే తత్వాన్ని నేరా ్పయని,రాజ్యాధికారానికి బాటలు వేశాయని తెలిపారు.కార్యక్రమంలో భీమ్ భారత్ మహిళా నాయకురాలు రావినూతల కమలకుమారి,మాజీ క్రిస్టియన్ కార్పొరేషన చైర్మన్ మద్దిరాల మ్యాని పాల్గొన్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా భీమ్ భారత్ లీగల్ అడ్వైజర్,న్యాయవాది కొరబండి బాబురావు మాట్లాడుతూ రాజకీయంగా ఎదిగిన మన దళిత బహుజన వర్గాలవారు మన యువతకు ఉపాధి అవకాశాలు,విద్యకు సంబంధించిన అంశాలపై అవగాహన కోసం కొన్ని శిక్షణా కార్యక్రమాలను చేయాలని అన్నారు.ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం భీమ్ భారత్ జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు జెల్దిమోహన్, దొడ్డాప్రసాద్,జిల్లా నాయకులు యర్రగుంట్ల సుజాతరావు,ఎస్‌కె బాజి,ఉప్పలపాటి ముని,బోరుగడ్డ విల్సన్‌రాజ్,సిహెచ్ కోటేశ్వరమ్మ,పల్నాడు జిల్లా భీమ్‌భారత్ నాయకులు మందాబాబు,మాడుగుల మల్లేశ్వరీ,భీమ్ సేన సేవాదళ్ నాయకులు నల్లపు నీలాంబరం,దళిత నాయకులు సురే వీరయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# వణికిస్తున్న మరో వైరస్

## అడెనో వైరస్‌తో బెంగాల్‌లో ఆందోళన




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** కరోనా వైరస్ మహమ్మారినుంచి బయటపడుతున్నామని సంతోషించలోపే ప్రపంచాన్ని మరో వైరస్ చుట్టుముడుతోంది. అదికూడా భారత్‌లోనే వెలుగులోకి వస్తున్నదని చెపుతుంటే మరింత ఆందోళన కలుగుతోంది. కొద్దిరోజులుగా పశ్చిమబెంగాల్‌ను అడెనో వైరస్ టెన్షన్ పుట్టిస్తోంది. కొంతకాలంగా ఈవైరస్ బారిన పడిన చిన్నారులు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. అడెనోతో పెద్దలు కూడా అనారోగ్యం బారినపడు తున్నారు. ఇంచుమించు జనవరి నుంచి ఈకేసులు పెరుగుతున్నాయి. వీరిలో ఎక్కువగా జలుబు, జ్వరం, గొంతు నొప్పి, ఊపిరితిత్తుల సమస్యలతోపాటు న్యుమోనియా వంటి లక్షణాలున్నాయి. ఈ రోగులు దగ్గడం, తుమ్మడంతోపాటు ఒకరిని తాకడం వల్లకూడా మరొకిరిక సోకే ప్రమాదం ఉంది. అడెనోవైరస్‌ను అంత తేలికగా తీసుకోకూడదని చెపుతున్నారు. గుండెసంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు రోగనిరోధకశక్తి తక్కువ ఉన్నవాళ్లు శ్వాస సంబంధిత వ్యాధులున్నవారిపై ఈ వైరస్‌ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని చెపతున్నారు. ఈ వైరస్‌సోకిన వారికి ఎలాంటిప్రత్యేక చికిత్సలులేవు. లక్షణాలను బట్టి వైద్యం చేస్తున్నారు. కొంతమంది పిల్లల్ని ఆసుపత్రుల్లోనే ఉంచి చికిత్సచేస్తున్నారు. మరికొందరికి ఆక్సిజన్‌కూడా ఏర్పాటుచేయాల్సివస్తోంది. స్వాబ్‌టెస్ట్‌ద్వారా ఈ వైరస్‌ను గుర్తిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే మేలని అంటున్నారు. ఈ వైరస్ వ్యాప్తినిముందు అత్యవసరంగా అరికట్టాలని చెపుతున్నారు.కరోనా మార్గదర్శకాల తరహాలోనే తరచూ చేతులను సబ్బునీళ్లతో కనీసం 20 సెకన్లపాటు శుభ్రంచేసుకోవాలి. మాస్కులు ధరించాలని, ముక్కునోరు కళ్లను పదేపదే తాకవద్దని షేక్‌హ్యాండ్ మానుకోవాలని చెపుతున్నారు. ఒక్క పశ్చిమబెంగాల్‌లోనే ఈకేసులు క్రమేపీ పెరుగుతున్నాయి.అడెనోవైరస్ లక్షణాలుంటే వైద్యుల్ని సంప్రదించాలని సూచిస్తున్నారు. చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. పెద్దవారికి కూడాసోకే అవకాశం ఉంది. కాబట్టి అప్రమత్తత అవసరం అంటున్నారు. అడెనోవైరస్ భయం పశ్చిమబెంగాల్ చుట్టుపక్కల రాష్ట్రాలను వెంటాడుతోంది. ఒకరినుంచి మరొకిరిక సోకే ప్రమాదం ఉండటంతో అందరిలో టెన్షన్‌మొదలయింది.బెంగాల్‌లో ఇప్పటికే ఒకటిరెండు మరణాలు సంభవించాయి.అయితే ప్రభుత్వంనుంచి మాత్రం అధికారికంగా నిర్ధారణ కాలేదు.

# సిద్ధి జిల్లాలో ఘోర ప్రమాదం

# 15 మంది మృతి, 61 మందికి గాయాలు





**భోపాల్, ఫిబ్రవరి 25:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సిద్ధిజిల్లాలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో 15 మంది చనిపోయారు. వీరిలో ఎక్కువమంది కోల్ గిరిజనులు కావడం గమనార్హం. కోల్‌మహాకుంభ్‌మేళాను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సాత్నా జిల్లాలో ప్రారంభించారు. చుర్హత్ రేవా హైవేపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదుపు తప్పిన ఒక ట్రక్కు మూడు బస్సులను ఢీకొనడంతో ఈప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా. ఈ మూడు బస్సుల్లోను సిద్ధి, సింగ్రౌలి జిల్లాలకు చెందిన గిరిజనులే మహాకుంభ్‌లో పాల్గొనేందుకు వెళుతున్నారు. ఈ మూడు బస్సులను ఒక టర్నింగ్ పాయింట్‌కు అతిసమీపంలో పార్కుచేసి ఉంచారు. మోహానియా టన్నెల్‌కు సమీపంలో ఉన్న టర్నింగ్ పాయింట్‌వద్ద నిలిపి ఉన్న ఈ బస్సులను ట్రక్కు అదుపు తప్పి ఢీకొన్నది. ఎనిమిది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరో ఏడుగురు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుసైడు షాపులనుంచి తినుబండారాలు కొనుగోలు చేసుకునేవారు ఎక్కువగా మృతిచెందినట్లు తేలింది. మొత్తంగా చూస్తే 15 మంది చనిపోయారు. 61 మంది తీవ్రంగా గాయపడినట్లు తేలింది. వీరిని రేవా, సిద్ధి జిల్లా ఆసుపత్రుల్లో చేర్చారు. సాత్నా జిల్లాలోనే ఉన్న శివరాజ్‌సింగ్ చౌహాన్ కేంద్రహోంమంత్రి అమిత్‌షాలు వెంటనే స్పాట్‌కు తరలివెళ్లారు. బిజెపి అధ్యక్షుడు విడిశర్మ, ఇతరులు కూడా ఆప్రాంతానికి తరలివెళ్లారు. మృతులు కుటుంబాలకు ఒక్కొక్కరికి పదిలక్షల పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాలపాలయినవారికి రెండు లక్షల రూపాయలు, స్వల్పగాయాలయిన వారికి లక్షరూపాయలు పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని, వారి విద్యార్హతల ఆధారంగా ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ పథకాల పరిధిలో ఉచిత పక్కాగృహాన్ని మంజూరు చేస్తామన్నారు. ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, రోడ్ల పరిస్థితులను అధ్వాన్నంగా మార్చిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.

మృతుల కుటుంబాలకు 50 లక్షలు పరిహారం ఇవ్వాలని, తీవ్రంగా గాయపడిన వారికి 25 లక్షలు, స్వల్పగాయా లయిన వారికి పదిలక్షలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు.

## అమెరికాలో తుపాకీతో కాల్చుకుని

# బిలియనీర్ ఆత్మహత్య!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల సంస్థ లీ ఈక్విటీ అధినేత, బిలియనీర్ థామస్ లీ (78) ఆత్మహత్య చేసుకున్నారు. తన ఆఫీసులోనే తుపాకీతో కాల్చు కుని ఆయన చనిపోయినట్లు న్యూయార్క్ పోస్ట్ కథనం వెల్లడించింది. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియ రాలేదు. అమెరికా కాలమానం ప్రకారం, గురువారం ఉదయం మన్‌హట్టన్‌లోని తన కార్యాలయానికి వచ్చిన థామస్ లీ చాలా సేపటి వరకు గది నుంచి బయ టకు రాలేదు. దీంతో ఆయన వ్యక్తిగత సిబ్బంది లోపలికి వెళ్లి చూడగా లీ బాత్రూమ్‌లో రక్తపు మడుగులో కనిపించారు. దీంతో వెంటనే ఆమె 911కు కాల్ చేసింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకునేలోపే ఆయన మరణించారు. ఆయన తలకు బులెట్ గాయమైమంది. లీ తనను తాను కాల్చుకుని మరణించి ఉంటారని పోలీసులు వెల్లడించినట్లు అమెరికా మీడియా కథనాలు తెలిపాయి. ఆయన మరణంపై కుటుంబసభ్యులు ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే అందులో మృతికి గత కారణాలను వారు పేర్కొనలేదు. 78యేళ్ల లీ అమెరికాలో ప్రముఖఇన్వెస్టర్, ఫైనాన్షియర్.ప్రైవేట్‌ఈక్విటీ మార్కెట్, పెట్టుబడి వ్యాపారాలకు ఆయనను మార్గదర్శకుడిగా భావిస్తారు. 1974లో థామస్ హెచ్ లీ పార్ట్నర్స్ పేరుతో ఓసంస్థ స్థాపించారు. ఆ తర్వాత 2006లో లీ ఈక్విటీని ప్రారంభించారు. దాదాపు 5 దశాబ్దాలుగా వందలాది సంస్థల్లో ఆయన 15 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టారు. వ్యాపారవేత్తగానే కాకుండా, దాతగా ఆయనకు మంచి పేరుంది. దిలింక్లన్ సెంటర్, మ్యూజియం అండ్‌మోడ్రన్ ఆర్ట్, బ్రాండీస్ యూనివర్సిటీ,హార్వర్డ్ యూనివర్శిటీ, మ్యూజియం ఆఫ్ జెవిష్ హెరిటేజ్‌వంటి సంస్థల్లో ఆయన ట్రస్టీహోదాలో బోర్డు సభ్యుడిగా వ్యవహరించారు.

## ట్రంప్‌ను అంతమొందిస్తాం: ఇరాన్ తీవ్ర హెచ్చరిక



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికా, పశ్చిమ దేశాల ఆంక్షలతో సతమతమవుతోన్న ఇరాన్ ఆయుధ సంపత్తిని పెంచుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ క్రమం లోనే తాజాగా ఓ క్రూజ్ క్షిపణిని అభివృద్ధి చేసింది. ఈ సందర్భంగా ఆ దేశ రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఒకరు మాట్లాడుతూ తమ టాప్ కమాండర్‌ను చంపినందుకు అగ్రరాజ్యంపై ప్రతీకారం తీర్చుకుంటామని అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను అంతమొందిస్తామంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు. 1చ650 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించే క్రూజ్ క్షిపణిని ఇరాన్ అభివృద్ధి చేసిందని రెవల్యూషనరీ గార్డ్స్ ఏరోస్పేస్ ఫోర్స్ అధినేత అమిరాలి హజీజాదే వెల్లడించారు. ఈ సందర్భంగా ఇరాన్ అధికారిక టివి ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన అమెరికాపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2020లో బాగ్దాద్‌లో అమెరికా జరిపిన డ్రోన్ దాడిలో ఇరాన్ మిలిటరీ కమాండ్ ఖాసీమ్ సులేమాని మరణించారు. దానికి ప్రతీకారంగా ఇరాక్‌లోని అమెరికా దళాలపై మాబలగాలు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించాయి. అయితే అమా యక సైనికులను చంపాలన్నది మా ఉద్దేశంకాదు. మా లక్ష్యం ట్రంప్. ఆయనను అంతమొందించేందుకు ఎదురుచూస్తున్నాం. సులేమాని హత్యకు ఆదేశాలు జారీచేసిన మైక్ పాంపియో, ఆ దేశమిలిటరీ కమాండర్లు కూడా ప్రాణాలతో ఉండ కూడదు అని హజీజాదే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సులేమానీ మరణం తర్వాత అమెరికా, ఇరాన్‌మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్న విషయం విదితమే. అగ్రరాజ్యంపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ పదేపదే హెచ్చరిస్తూనే ఉంది. ఈ క్రమంలోనే రష్యాతో మిత్రబంధాన్ని పెంచుకుంటున్న ఇరాన్, మాస్కోకు డ్రోన్లనుకూడా సరఫరా చేసింది. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా ఆ డ్రోన్లనుఉపయోగించడంపై అమెరికా సహా పశ్చిమదేశాలు ఆందోళనవ్యక్తం చేశాయి.

# భారత గగనతలంపైనా గతేడాది ఓ బెలూన్..

## అది నిఘా బెలూనా.? కాదా..?

## తేల్చలేకపోయామన్న రక్షణవర్గాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** భారత గగనతలంపైనా అనుమానాస్పద బెలూన్ ఒకటి యేడాది క్రితం కనిపించిన ఉదంతాన్ని రక్షణవర్గాలు గుర్తు చేశాయి. అయితే, అది నిఘా బెలూన్‌గా ఆ సమయంలో భావించలేదని ఆ వర్గాలు పేర్కొన్నాయి. అప్పట్లో దానిని వాతావరణ పరిశీలన కోసం పొరుగు దేశం ఏదైనా వదిలితే దారి తప్పి వచ్చినట్లుగా భావించామని ఆ వర్గాలు తెలిపాయి. అంతేగాక ఆ బెలూన్ చైనా నుంచి వచ్చిందా లేదా మయన్మార్ నుంచి వచ్చిందా స్పష్టంగా చెప్పలేమన్నారు. తాజా పరిణామాల్లో అమెరికా గగనతలంపై చైనా నిఘా బెలూన్ల వ్యవహారం వెలుగు చూడటం, వాటిలో కొన్నింటిని అమెరికా రక్షణశాఖ కూల్చి వేయడంతో భారత రక్షణశాఖ అలర్టయింది. గతేడాది భారత్‌లోని అండమాన్,నికోబార్ దీవులపై ఆకాశంలో ఓ పెద్ద బెలూన్‌లాంటి వస్తువును స్థానికులతోపాటు రక్షణశాఖ అధికారులు గుర్తించారు. అది భారత్‌లోని పలు రాడార్ వ్యవస్థలను తప్పించుకొని వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, ఆ సమయంలో అది ఎక్కడి నుంచి వచ్చింది..? దానిని ఏ ఉద్దేశంతో ప్రయోగించారు..? కూల్చేయాల్నా..? వద్దా..? అనేది నిర్ణయించేలోపే అది సముద్ర గగనతలంలోకి వెళ్లిపోయిందని అధికారులు పేర్కొన్నారు. మున్ముందు అలాంటి బెలూన్లు కనిపిస్తే..వాటిని వెంటనే పసిగట్టి..అవి నిఘా బెలూన్లా..? కాదా..? అనేది వేగంగా గుర్తించి చర్యలు తీసుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోనున్నట్లు రక్షణవర్గాలు తెలిపాయి. వాటిని కూల్చేందుకు అమెరికా మాదిరిగా ఖరీదైన సైడ్‌విండర్ క్షిపణులు కాకుండా..యుద్ధ విమానాలు లేదా భారీ మెషిన్ గన్‌లు అమర్చిన రవాణా విమానాలను వినియోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రక్షణవర్గాలు తెలిపాయి.

# కోర్టుల్లో పెండింగ్ కేసులపై కిరెణ్ రిజిజు ఆందోళన

## అది జడ్జీల తప్పుకాదు, వ్యవస్థలోనే లోపమని వ్యాఖ్య




**ఉదయ్‌పూర్, ఫిబ్రవరి 25:** దేశంలోని కోర్టుల్లో భారీగా పేరుకుపోయిన పెండింగ్ కేసులపై కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెణ్‌రిజీజు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో న్యాయమూర్తుల తప్పేమీ లేదని, వ్యవస్థలోనే లోపాలున్నాయని ఆయన అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఉదయ్‌పూర్‌లోని మోహన్‌లాల్ సుఖాడియా యూనివర్సిటీలో శనివారం ' సస్టెయినెబుల్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా: ఎవల్యూషన్ అండ్ లీగల్ పర్‌స్పెక్టివ్ష్ అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో రిజీజు ప్రసంగించారు.

' దేశంలో పెండింగ్ కేసులు 4.90 కోట్లు దాటాయి. ఈ స్థాయిలో పెండింగ్ కేసులుండటం దేశానికీ, సమాజానికీ ఏమాత్రం మంచిది కాదు. న్యాయమూర్తుల పరిస్థితి కూడా ఏమంత బాగాలేదు. రోజుకు ఒక్కో న్యాయమూర్తి 50..60 కేసులు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. పాత కేసులు పరిష్కరిస్తున్నప్పటికీ..కొత్త కేసులు రెట్టింపు సంఖ్యలో వస్తున్నాయ్ఞి అని ఆయన పేర్కొన్నారు.' కోర్టుల్లో పెండింగ్ కేసులు ఈస్థాయిలో ఎందుకు పెరుగుతున్నాయని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి న్యాయమూర్తులు ఎంత కష్టపడ్తారో వారికి తెలియదు. ఇందుకు జడ్జిలను నిందించకూడదు. వ్యవస్థలోనే లోపాలున్నాయి. పెండింగ్ కేసులు తగ్గాలంటే దేశవ్యాప్తంగా న్యాయస్థానాల్లో సాంకేతికతను విరివిగా వాడాల్సి ఉంది. హైకోర్టులు, దిగువ కోర్టులు, ట్రిబ్యునళ్లలో సాంకేతికతను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటికే కొన్ని హైకోర్టులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసుల విచారణ చేపడుతున్నాయి. ఇది శుభ పరిణామమ్ఞ అని రిజీజు అన్నారు. పెండింగ్ కేసుల కొండను తగ్గించడానికి సాంకేతికతను వాడటం అతిపెద్ద ఆయుధమని ఆయన అన్నారు. న్యాయ వ్యవస్థను కాగితరహితంగా మార్చడమూ..ఇందులో భాగమని ఆయన పేర్కొన్నారు. పర్యావరణపరంగానూ ఇది మేలు చేస్తుందన్నారు. గ్రీన్ ఎనర్జీ విషయంలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉన్నదన్నారు.

# బర్డ్‌ఫ్లూతో 11 యేళ్ల బాలిక మృతి

## అప్రమత్తంగా ఉండాలని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక




**పారీస్, ఫిబ్రవరి 25:** హెచ్5ఎన్1 బర్డ్‌ఫ్లూ వైరస్ మరోసారి కలకలం సృష్టిస్తోంది. కంబోడియాకు చెందిన 11 యేళ్ల బాలిక ఈ వైరస్‌తో ప్రాణాలు కోల్పోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తమైంది. అన్ని దేశాలు బర్డ్‌ఫ్లూ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. జ్వరం, దగ్గు, గొంతునొప్పి లక్షణాలతో ఈ బాలిక ఫిబ్రవరి 16న తీవ్ర అనారోగ్యానికి గురైంది. పరీక్షలు నిర్వహించగా బర్డ్‌ఫ్లూ ఉన్నట్లు తేలింది. అయితే ఆ అమ్మాయి మృతి చెందింది. అనంతరం బాలిక తండ్రి సహా ఆమెతో సన్నిహితంగా మెగిలిన 12 మంది నమూనాలను అధికారులు సేకరించారు. తండ్రికి కూడా పాజిటివ్‌గా ఉన్నట్లు తేలింది. అయితే అతని లో ఎలాంటి లక్షణాలు లేవు. మిగతావారి నమూనాల ఫలితాలు ఇంకా రావాల్సి ఉంది. వీరి పరిస్థితిపై కంబోడియా అధికారులతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తరచూ సంప్రదింపులు జరుపుతోంది. కోళ్లు, ఇతర పక్షుల్లో మాత్రమే కనిపించే బర్డ్‌ఫ్లూ వైరస్ మనుషులకు అత్యంత అరుదుగా సోకుతుంది. ఈ వైరస్ సోకిన పక్షులతో మనుషులకు డైరెక్ట్ కాంటాక్ట్ ఉంటేనే అది సోకే అవకాశముంది. అయితే బాలికకు, ఆమె తండ్రికి బర్డ్‌ఫ్లూ ఎలా సోకిందనే విష యంపై అధి కారులు ఆరా తీస్తున్నారు. వీరిద్దరు కోళ్లు, పక్షులతో సన్నిహితంగా మెలిగారా అనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే బాలిక నుంచే ఆమె తండ్రికి వైరస్ సోకిందా? అనే విషయంపై ఇప్పుడే ఎలాంటి అంచనాకు రాలేమని అధికారులు పేర్కొన్నారు. పక్షుల్లో బర్డ్‌ఫ్లూ వైరస్ కేసులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయని, కొందరు మానవులకు కూడా ఈ వైరస్ వ్యాపిస్తోందని డబ్ల్యూహెచ్ఓ చెప్పింది.

# అఖిలేష్‌పై అసెంబ్లీలో సిఎం యోగి ఫైర్





**లక్నో, ఫిబ్రవరి 25:** అసెంబ్లీలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాది చీఫ్ అఃలేష్‌యాదవ్ మధ్య మాటల యుద్ధం నడిచింది. ఓ హత్యకేసులో సాక్షిగా ఉన్న వ్యక్తిని బహిరంగంగా చంపడంపై సభలో వీరిద్దరిమధ్య మాటల తూటాలుపేలాయి. ఈ సందర్భంగా సీఎం యోగి మాఫియాను వదిలిపెట్టే ప్రసక్తేలేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసారు. రాజుపాల్ హత్యకేసులోప్రధాన సాక్షి అయిన ఉమేష్‌పాల్ దారుణ హత్యకు గురయ్యాడు. తన నివాసంలో ఉండగానే కొందరు గుర్తు తెలీని వ్యక్తులు పెట్రోలు బాంబులతో దాడిచేసి కాల్పులుజరపడంతో ఆయన మృతిచెందారు. అయితే యుపి అసెంబ్లీ సమా వేశాల్లో భాగంగా ఈ దారుణఘటనపై యోగి సర్కార్‌పై మాజీ సిఎం అఃలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఈ ఘటనలోయుపి ప్రభుత్వం పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని సభలో ఫైర్ అయ్యారు. ఉమేష్ హత్యలో గ్యాంగ్ వార్ వంటిపరిస్థితి కనిపించదన్నారు. ఈ క్రమంలోనే అఃలేష్‌కు సిఎం యోగి కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ బాధితుల కుటుంబం ఆరోపించిన అతిక్ అహ్మద్ సమాజ్‌వాది పార్టీకి చెందిన వ్యక్తి. చమాజీ ఎంపి అన్నారు. మీరు నేరస్తులకు మద్ద తిస్తున్నారు. వారికి పూలమాలలువేసి స్వాగతిస్తున్నారు. తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలగురించి నాటకాలు ఆడుతున్నారంటూ ఘాటుగా స్పందించారు. మాఫియాలో అతిక్ అహ్మద్‌కూడా భాగమేనని ఇలాంటి చర్యలు అసలు సహించబోమన్నారు. మాఫియాను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మాఫియాకు గాడ్‌పాదర్ అఃలేష్‌యాదవ్ అంటూ ఆయనవైపు వేలుచూపిస్తూ యోగి వ్యాఖ్యలు చేసారు. దీనితోసభలో గందరగోళం నెలకొంది. అఃలేష్ సైతం నేరస్తులు మీవాళ్లే అంటూ ఎదురుదాడికి దిగారు. రామరాజ్యంలోపోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని ఆరోపించారు. పట్టపగలే కాల్పులు జరుగుతున్నాయని, బాంబులు విసురుతున్నారని సాక్షిని చంపారని పోలీసులు ఏంచేస్తున్నట్లని ప్రశ్నించారు. డబుల్ ఇంజన్లు ఎక్కడున్నాయి. ఇది సినిమా షూటింగా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. 2015లో రాజుపాల్ హత్య జరిగింది. రాజుపాల్ అలహాబాద్ పశ్చిమ నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. విజయం సాధించిన కొద్దినెలల్లోనే ఈ దారుణం జరిగింది. ఇక ఎన్నికల్లో మాజీ ఎంపి అతిక్ అహ్మద్ సోదరుడు ఖలీద్ అజీంను రాజుపాల్ ఓడించాడు. మరోవైపు ఈ కేసులో అతిక్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అష్రఫ్‌లు నిందితులుగా ఉన్నారు.

# థాకరేతో కేజ్రీవాల్ భేటీ

## ముంబయి రాజకీయాల్లో వేడి



**ముంబయి, ఫిబ్రవరి 25:** ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ మహా రాష్ట్రలో శివసేన బాలాసాహెబ్‌థాక్రే అధినేత ఉద్ధవ్ థాక్రేను కలిసారు. ముంబయిలోని బాంద్రాలో ఉద్ధవ్ నివాసంలో జరిగిన ఈ సమా వేశంలో పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ఎంపిలు రాఘవ్ ఛద్దా, సంజయ్‌రౌత్‌లు కూడా పాల్గొన్నారు. కేజ్రీవాల్‌కు ఉద్ధవ్ ఆయన తనయుడు ఆదిత్యథాక్రే, భగ వంత్ మాన్‌లను స్వయంగా స్వాగతం పలికారు. తమ ఆహ్వానాన్ని మన్నించి మాతోశ్రీకి వచ్చినందుకు ట్వీట్టర్‌లో ఆదిత్య ధన్యవా దాలు తెలిపారు. ఉద్ధవ్ మాట్లాడుతూ దేశాన్ని బలోపేతంచేసే మార్గాలపై నేతలంతా చర్చించినట్లు తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లోఅనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. మోడీ నేతృత్వంలోని బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు విపక్షాలన్నీ ఐక్యంగా పోరాటంచేయాలనినిర్ణయించుకున్నట్లు తెలిపారు. మూడేళ్లుగదా ఉద్ధవ్‌ను కలవాలనుకుంటున్నా కోవిడ్ ఇతర కారణాలవల్ల కలవలేకపోయానని కేజ్రీవాల్ తెలిపారు. శివసేన పార్టీపేరు, గుర్తును మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే వర్గం లాక్కున్నదని విమర్శించారు. థాకరేకు మద్దతిస్తూ భవిష్య త్తులోజరిగే ఎన్నికల్లో ఉద్ధవ్ గెలుస్తారని ధీమాప్రకటించారు. హటాత్తుగా థాకరేతో కేజ్రీవాల్ భేటీకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది బృహన్‌ముంబయి మున్సిపల్‌కార్పొరేషన్ ఎన్నికలు జరగను న్నాయి. ఢిల్లీమున్సిపల్‌ఎన్నికల్లో గెలిచి జోష్‌లో ఉన్న ఆప్‌బిఎంసి ఎన్నికలపై సైతం దృష్టిపెట్టే యోచనలో ఉంది. అంతేకాకుండా ఈ ఎన్నికల్లో ఆప్ ఉద్ధవ్‌శివ్‌సేన రెండూకలిసి పోటీచేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి స్పష్టతమాత్రం రాలేదు. ఇదేవిషయమై కేజ్రీవాల్ వివరణను కూడా దాటవేసారు. ఎన్నికలొస్తే మీకే తెలుస్తుందన్నారు.

## కూచ్‌బెహర్‌లో కేంద్ర మంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి



**కోల్‌కత్తా, ఫిబ్రవరి 25:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిసిత్‌ప్రామాణిక్‌కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌కువెళుతుండగా ఈ రాళ్లు రువ్విన సంఘటన చోటుచేసుకోవడంతో పోలీసులు జోక్యంచేసుకుని అల్లరి మూకలను చెదరగొట్టారు. మంత్రి ప్రమాణిక్ మాట్లాడుతూ తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులే ఈచర్యలకు పాల్పడినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి వాహనానికి ఉన్న విండ్‌షీల్డ్ మొత్తం ఈ రాళ్లదాడిలో దెబ్బతిన్నది. గుంపులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్‌గ్యాస్‌నుప్రయోగించారు. కూచ్‌బెహర్‌నుంచే కేంద్రమంత్రి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర మంత్రి అయిన తనకే రక్షణ కరువయితే ఇక సామాన్యప్రజల సంగతేమిటని ఈ సందర్భంగా ఆయన మమతా బెనర్జీపై ధ్వజమెత్తారుర. బెంగాల్‌లోకొనసాగుతున్న ప్రజాస్వా మ్యం ఎలా ఉందే ఈ సంఘటన రుజువు చేస్తోందని ఆయన విమర్శించారు. స్థానిక బిజెపి కార్యాలయానికి వెళుతున్న సమయంలోనే ఆయన కాన్వాయ్‌పై ఈ దాడిజరిగింది. ఒక గిరిజనుడి మృతిపట్ల స్థానికులు కేంద్రమంత్రిపై ఆగ్రహంతో ఉన్నారని, బిఎస్‌ఎఫ్‌దళాలు ఈ ఘాతుకానికి పాల్పడ్డాయి. హోంశాఖపరిధిలోనే బిఎస్‌ఎఫ్ పనిచేస్తున్న సంగతి తెలిసిందే. టిఎంసి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ గిరిజనుడి హత్యలోప్రజల ఆందోళనను ప్రామాణిక్ అణిచివేస్తున్నారని, వాస్తవాలను బయటికి రానీయడంలేదని ఆరోపించారు. ఈసంఘటనపై ప్రామాణిక్‌కు వ్యతిరేకంగా నిరసనప్రదర్శనలు చేయనున్నట్లుకూడా ప్రకటించింది. టిఎంసి నేత ఉదయన్‌గుహా మాట్లాడుతూ ఈప్రాంతానికి ప్రామాణిక్ వచ్చినపుడల్లా నల్లజెండాలు ప్రదర్శిస్తామని ప్రకటించారు.


# ఒక్కరోజులో కరోనా కేసులు 180, మృతులు జీరో

## దేశంలో మొత్తం బాధితులు 4,46,85,799

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 180 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,799కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,945 మందికోలుకోగా 2090 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతిచెందినవారి సంఖ్య 5,30,764కుచేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,516కి చేరగా,79,88,953 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,570కి చేరింది. అందులో 67,57,713మంది కోలుకున్నారు. 71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,616చేరింది.అందులో 40,33,073మంది కోలుకున్నారు.40,311 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,826కి చేరింది. అందులో 35,56,709 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రపంచదేశాలను వీడని మహమ్మారి

## 67.95 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు, 67.97 లక్షలకు చేరిన మృతులు



**జెనీవా, ఫిబ్రవరి 25:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. శనివారం నాటికి ప్రపంచంలో మొత్తం 67.95 కోట్లమందికిపైగా వైరస్‌బారినపడి 67.97 లక్షలమంది చనిపోయారు. మరో 40,558 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.61 కోట్లమందికి కరోనాసోకి 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6468 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమంది చనిపోయారు. మరో 7754 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.42 కోట్లకుపైగా బాధితులుంటేవారిలో 15.36 లక్షలమందిచనిపోయారు. మరో 15,530 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.80 కోట్లకుపైగా నమోదుకాగా 13.50 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.62కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.10 లక్షలమంది చనిపోయారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికికరోనాసోకి 2,58,576 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,58,077 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరా డుతు న్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 26,076 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ నమోదుకాగా మరో 1,34,831 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు వెళ్లాయి.

# 20 లక్షల వాహనాలు తుక్కులోకి!

**భువనేశ్వర్, ఫిబ్రవరి 25:** రోడ్లపై రవాణాకు పట్టు కోల్పోయి, 15 యేళ్లపైబడిన 20 లక్షలకుపైగా వాహనాలను రద్దు చేయనున్నారు. ఒడిశా రాష్ట్ర వాణిజ్య, రవాణా శాఖ మంత్రి టుకుని సాహు అసెంబ్లీలో ఈ విషయాన్ని వెల్లడించారు. రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ పాలసీ-2022 ప్రకారం, వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి 20 లక్షలకుపైగా వాహనాలను దశల వారీగా రోడ్ల నుంచి తొలగిస్తామన్నారు. 15 యేళ్లకుపైగా రవాణాలో ఉపయోగిస్తూ పట్టు కోల్పోయిన 20,39,500 వాహనాలను గుర్తించామన్నారు. రద్దు చేయనున్న వాహనాల్లో 12,99,351 ద్విచక్ర వాహనాలు ఉన్నాయని తెలిపారు. దీనికి సంబంధించి స్క్రాపింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. డొక్కు వాహనాలు రద్దు చేయడంతో వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం స్క్రాపింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు.



# దేశంలోనే ఉన్నతమైన పాఠశాలగా తిరుమల ఎస్వీ హైస్కూల్ అభివృద్ధి

## సింఘానియా ఎడ్యుకేషన్‌ట్రస్ట్‌తో ఒప్పందం

**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** విద్యా ప్రమాణాలు పెరిగి భారతదేశంలోని ఉన్నతమైన పాఠశాలగా, తిరుమలలోని టిటిడి ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఎస్వీ ఉన్నతపాఠశాల అభివృద్ధి చెందుతుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. డిజిటల్ లెర్నింగ్, బోధనా పద్ధతులు, విశ్లేషణా సామర్థ్యం తదితర అంశాల్లో ఉపాధ్యాయులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యానాణ్యతను మెరుపరచవచ్చున్నారు. తిరుమలలోని ఎస్వీఉన్నతపాఠశాలను సిం ఘానియా ఎడ్యుకేషన్ ట్రస్ట్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. శనివారం సాయంత్రం తిరుమలలోని టిటిడి ఇఒ బంగ్లాలో సింఘానియా ఎడ్యుకేషన్ ట్రస్ట్ గౌరవ కార్యదర్శి అరుణ్‌మహేష్ అగర్వాల్‌తోబాటు సింఘానియా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ రేవతిశ్రీనివాసన్, టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందించేందుకు తమవంతు కృషి చేస్తామని సింఘానియా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. లక్షమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే రేమాండ్ గ్రూప్ సిఎండి గౌతమ్ సింఘానియా జీవిత ఆశయమని, ఇందులో భాగంగా టిటిడితో ఒప్పందం కుదుర్చుకోవడాన్ని గొప్ప అవకాశంగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, విద్యావిభాగం ఎఇఒఈశ్వరయ్య, సీనియర్ అసిస్టెంట్ మమత పాల్గొన్నారు.



# శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య కల్యాణం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఇంద్ర కీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో శనివారం ఫాల్గుణ మాసం షష్టి సందర్భంగా ఆలయ వేద పండితులు శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణం అతి వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణం వీక్షించారు.

**ఆలయ పరిపాలన విభాగం పర్యవేక్షణ :** శనివారం ఆలయ ప్రాంగణంలో ధర్మపదం వేదికలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, బుద్దా రాంబాబు, బచ్చు మాధవీకృష్ణ, చింకా శ్రీనివాసులు, ఆలయాధికారులు ప్రారంబోత్సవం సందర్భంగా పర్యవేక్షించి, ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని పలు భక్తులు వినియోగించుకోవాలన్నారు. అలాగే లడ్డూ, పులిహోర, చక్కెర పొంగలి తదితర ప్రసాదాల తయారీ విభాగమును, రికార్డులను మరియు ఆలయ స్టాక్ రూమ్‌ను పూర్తిగా పర్యవేక్షించిన అనంతరం క్యూలైన్లలో భక్తుల సౌకర్యాలు పరిశీలించి అర్చక స్వాములతో మాట్లాడి వారి సలహాలు మరియు వారి సమస్యలు అడిగి తెలుసుకొని, అన్నిఅంశాలు ఆలయ ఈవో అధికారులతో చర్చించి ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ధర్మపదం కార్యక్రమంలో వేదికపై శ్రీ నటరాజ నృత్యాల యం నాట్యాచార్య రాయన శ్రీనివాసరావు శిష్యబృందం ఆంధ్ర నృత్య ప్రదర్శన వీక్షించిన భక్తులను అలరించింది.

**నిత్యాన్న పథకానికి విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎలిసల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలసి రూ.1,00,001/లు విరాళాన్నిత ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు' కు అందచేశారు. దాతలకు దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ప్రసాదము, శేష వస్త్రం అందచేశారు.

# ప్రియుడితో కలిసి భర్తను చీతక్కొట్టి చంపిన భార్య



హతుడు రామారావు(ఫైల్)

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రియుడితో కలిసి భర్తను చీతకొట్టిన చంపిన ఓ కాముకి ఉదాంతం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో వెలుగులోకి వచ్చింది.కంచికచర్ల పోష్టాఫీసు రోడ్డులో నివాసముంటున్న కుంచం రామారావు జెసిబిలను అద్దెకు తిప్పుకుంటున్నారు.ఆయన భార్య మొగులూరు గ్రామ సచివాలయంలో ఎఎన్ ఎంగా పనిచేస్తోంది.భర్తతో అత్యంత అనుకూలవతి మాదిరిగా వ్యవహరించే ఆమె కొంత కాలం నుంచి తన భర్తకు చెందిన జెసిబి డ్రైవర్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది.అత్యంత గుట్టుగా ఈ వ్యవహారం సాగిస్తోంది. గత రాత్రి అతను నిద్రపోతుండగా ప్రియుని ఇంటికి రమ్మని పిలిచింది.ఆమె ప్రియుడు ప్రవీణ్ గోడ దూకి ఇంటికి చేరుకున్నాడు,అతను గొడ ఎక్కడానికి సహాయపడతారని ఇద్దరు మైనర్లు బాలురను వెంట తెచ్చుకున్నాడు,ప్రియుడితో ఎఎన్ఎం శృంగారంతో మునిగి వున్న సమయంలో నిద్రలేచిన రామారావు వెనక వైపుకు వచ్చాడు,అతడు తిరిగి ఇంట్లోకి వస్తుండగా భార్యతో నగ్నంగా ప్రవీణ్ కన్పించాడు. దాంతో అతను బిగ్గరగా అరుస్తూ అతన్ని మందలించేలోపు ప్రవీణ్‌తో వచ్చిన ఇద్దరు బాలురు రామారావుపై దాడి చేసారు. ఎఎన్ఎం, ప్రవీణ్ కూడా రామారావు నోరు నొక్కి కిందపడేసి చితక్కొట్టారు,గుండెలపై ఎగిరిఎగిరి తన్నారు.ఒక దశలో ముఖంపై దిండుపెట్టి శ్వాస ఆపడానికి ప్రయత్నించారు.ఈ గలాట ఇళ్ళ పక్క వాళ్ళు వచ్చి ఎఎన్ఎంను ఎంజరుగుతుందనగా,తమ ఇంట్లో భార్యభర్తలం తగువు పడుతున్నట్లు చెప్పింది. వారు వెళ్ళిపోతున్న సమయంలో ఇంట్లో ఉన్న పిల్లలు అమాంతం బయటకు వెళ్ళి తమ నాన్నను కొట్టి చంపుతున్నారని వారి చెప్పారు.సెల్ తీసిన ఘటన వీడియో చూపించారు. దాంతో ఇళ్ళ పక్క వారు ఇంట్లోకి దూసుకుని రాగా,ప్రవీణ్ అతని స్నేహితులు గొడ దూకి పారిపోయారు.వారి దాడిలో తీవ్రంగా గాయపడిన రామారావును నందిగామ ప్రభుత్వాస్పత్రికి తీసుకుని వెళ్ళగా వైద్యసేవలు అందుతుండగా చనిపోయాడు.ఈ ఘటనలో కొత్త నాటకానికి తెరతీయాలని అతని భార్య ఎఎన్ఎం ప్రయత్నించగా పోలీసులు పక్కా ఆధారాలుండటంతో ఆమె అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.ఈ ఘటనపై హతుని భార్యతో సహా ఆమె ప్రియుడు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు శనివారం నందిగామ రూరల్ సీఐ తెలిపారు.

# మహిళలు,యువతులపై దాడులు పెరిగిపోతున్నాయి

## దిక్కూమొక్కూలేని దిశచట్టానికి పోలీసుస్టేషన్‌లా! తిరుపతి యువగళం పాదయాత్రలో లోకేష్ విమర్శ




**తిరుపతి, ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలో మహిళలు, యువతులపై దాడులు, హింస పెరిగిపోతున్నాయని టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దిశ చట్టం అమలుచేస్తున్నామని చెబుతున్న జగన్ దిక్కూమొక్కూలేని చట్టానికి మళ్ళీ పోలీసుస్టేషన్‌లంటూ టిడిపి లోకేష్ ఎద్దేవాచేశారు. యువగళంపాదయాత్రలో భాగంగా శనివారం సాయంత్రంరేణిగుంటరోడ్డులోని శిబిరం వద్ద నుంచి ప్రారంభమైన పాదయాత్ర రామానుజకూడలి, ఆర్టీసి బస్టాండ్ ,అంబేద్కర్‌విగ్రహం మీదుగా గాంధీవిగ్రహం సమీపంలోని దిశ పోలీసుస్టేషన్ వద్దకు చేరుకుంది. ఇక్కడ లోకేష్ యువతీయువకులనుద్దేశించి ప్రసంగించారు. రైల్వేస్టేషన్ ప్రాంతం కావడంతో జనంతో కిక్కిరిసింది. పాదయాత్రలో ప్రజల సమస్యలు చూస్తున్నాను, వింటున్నాను. జగన్‌రెడ్డి జనాలకు చేసిన మోసాలు ప్రతిచోటా సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయన్నారు. దిశ లేని చట్టంతో పోలీసుస్టేషన్‌లు ఏర్పాటు చేశారని, మహిళలపై దాడులు జరుగుతున్నా,పాల్పడినా 21రోజుల్లో నిందితుల్ని శిక్షించే దిశ చట్టాన్ని తెచ్చామని సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో వందలాదిమంది యువతులు, మహిళలు మృగాళ్ళ దురాగతాలకు బలయ్యారని పేర్కొన్నారు. జాతీయ క్రైమ్ రికార్డ్సు మేరకు రాష్ట్రంలో ప్రతి 45నిమిషాలకు ఒక మహిళపై దాడి జరుగుతోందన్నారు. జగన్ పాలనలో సుమారు 2500మందికిపైగా మహిళలపై అఘాయిత్యాలు జరిగాయని, మహిళలపై దాడులు, వేధింపులు పోలీసులు నమోదు చేసిన కేసులే 25వేలుంటే, నమోదు చేయని కేసులు ఇంకెన్ని వేలున్నాయో?అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సిఎం ఇంటిపక్కన మహిళపై అత్యాచారం జరిగితే ఇప్పటి వరకు నిందితుడ్ని పట్టుకోలేని దిక్కుమాలిన పాలన ఇది అని లోకేష్ వ్యంగ్యంగా విమర్శలు గుప్పించారు. సిఎం ఇంటికి సమీపంలో అంధ దళిత యువతిని దారుణంగా హత్యచేస్తే,గంజాయి తాగి కాదు,మద్యం తాగి చంపాడు అదేం అంత పెద్దనేరం కాదని మహిళా హోంమంత్రి చెప్పిన తీరు రాష్ట్రంలో మహిళల ప్రాణాలకు రక్షణలేదని తేల్చేసిందన్నారు . లేని చట్టానికి దిశ పోలీసుస్టేషన్‌లు పెట్టారని, 21రోజుల్లో నిందితులకు శిక్ష అన్నారని, ఒక నిందితుడిపైనైనా దిశ చట్టం క్రింద కేసులు కట్టలేదని ఆరోపించారు. నా పాద యాత్ర తిరుపతి నగరంలో సాగుతుండగా దిశ పోలీసుస్టేషన్ కనిపించిందని, సెల్ఫీ తీశానని జగన్‌రెడ్డి మరో ఏడాదిలో ఇంటికెళ్ళిపోతున్నారని, ఈ చట్టం ఏ దిక్కుకు పోయిందో చెబుతారా?అని ప్రశ్నించారు. పాద యాత్రలో జనం నీరాజనం పలికారు. యువతకేరింతల నడుమ, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు లోకేష్ పాదయాత్రలో అడుగువేశారు.

# కోడ్‌ని ఉల్లంఘిస్తున్న వైఎస్సార్సీ

**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తూ అనేక ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణరాజు ఆరోపించారు. శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపకులపతిలు కూడా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించే విధంగా వైసీపీ నేతలు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. బీజేపీ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్శిటీ ఉపకులపతి ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశాడని ఆయన వెల్లడించారు. దానిపై సమగ్రంగా విచారించకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఆ వీసీకి కొమ్ము కాసిలే నివేదికను తయారు చేస్తోందని, దానిని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇలాగే కొనసాగితే రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేస్తామని సూర్యనారాయణరాజు హెచ్చరించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్న రాష్ట్ర మంత్రులపై ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు. శుక్రవారం నాడు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, విజయవాడ ఎమ్మెల్యే బీజేపీ అధ్యక్షుడు, రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్‌దేవాదార్‌పై అవాకులు, చవాకులు పేలుతున్నారని తక్షణమే వారు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో బీజేపీ నేతల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుందన్నారు. జగన్ పరిపాలన చేయడంలో వైఫల్యం చెంది, రాష్ట్ర సమస్యలను పక్కదారి పట్టించి వ్యక్తిగత విమర్శల ద్వారా ఆ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు అధికార పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనారాయణరాజు

అధికారిక ట్విట్టర్‌లో శివుడిని అవమానిస్తూ వాళ్ళు పోస్టును బీజేపీ వ్యతిరేకిస్తే పేదవాడి ఆకలి తీర్చడం తప్పాని, వైసీపీ నేతలు వ్యతిరేక మాటల దాడులకు పాల్పడడం ఆహాస్యాస్పదంగా ఉందన్నారు. హిందువుల ఆకలి తీర్చుతున్నామని చెప్పే అర్హత వైసీపీ నేతలకి లేదని, హిందువులు కట్టే పన్నులను కొన్ని మతాల వారి మదర్‌సాలు, చర్చిలకు అందిస్తున్నారని, మరి మీరా హిందువుల ఆకలి తీరుస్తున్నారాని ఆయన ప్రశ్నించారు. ఇతర మతాల వారికి పండుగలు వచ్చినప్పుడు హిందువుల చెల్లించే పన్నులను వారికి ఎందుకు అందిస్తున్నారని రాజు ప్రశ్నించాడు. వాటి గురించి మాట్లాడకుండా బీజేపీ మతాల గురించి మాట్లాడడం సరికాదంటున్నారని, అయితే బీజేపీ అన్ని మతాలను సమానంగా చూస్తోందన్నారు. అన్ని మతాల వారికి ఒకే న్యాయం ఉండాలని కోరుకునే పార్టీ బీజేపీ అని అన్నారు. మత రాజకీయాలను ప్రోత్సాహిస్తోన్న పార్టీ రాష్ట్రంలో ఏదైనా ఉందంటే అది ఒక్క వైసీపీయేనన్నారు. హిందువులు, ముస్లిం, క్రైస్తవులకు ఒక న్యాయం అంటూ కలహాలు సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అరాచక, అవినీతిపాలన సిలికాన్, ఇసుక, గ్రావెల్, భూములు, మద్యం మాఫియాకి తెరతీసి, మాఫియాల ప్రభుత్వంగా జగన్ తయారయ్యాడన్నారు.ఎస్సీల కోసం నరేంద్రమోదీ 24 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆ నిధులను జగన్ పక్కదారి మళ్ళించాడని ఆయన విమర్శించాడు. ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితన్నారు. సమస్యలను ప్రధాన ప్రతిపక్షం కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

రాష్ట్రంలోని ఈ రెండు కుటుంబపార్టీలకి నిజమైన ప్రత్యామ్నాయం బీజేపీయేనన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఎన్నో ఏళ్ళుగా కమ్యూనిస్టులు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీలుగా ఎన్నికైనా వారిని సమస్యలను ఇప్పటి పరిష్కరించలేకపోయారన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్, జాతీయ కిసాన్ మోర్చాఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డి, కాకు. విజ యలక్ష్మి,బి.శ్రీనివాసులు, కాయల.మధు, కుడుముల. గిరికుమార్‌గౌడ్, అంగీర్. జనార్ధన్, కె.రాములు తదితరులు పాల్గొన్నారు.

# మా కన్న బిడ్డను మాకు తెచ్చిస్తారా..కుటుంబాన్ని ఆదుకుంటారా!

## ఆర్ఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్‌పై మండిపడ్డ ప్రదీప్ తల్లిదండ్రులు

**కావలి(నెల్లూరు), ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి సమీపంలోని కడనూతల గ్రామంలో వున్న ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలపై వున్న నమ్మకంతో తమ కన్న బిడ్డ ప్రదీప్‌ను కళాశాలలో చేర్పిస్తే ర్యాగింగ్ భూతంతో పొట్టన పెట్టుకున్నారని రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్న ప్రదీప్ తల్లిదండ్రులు లక్ష్మీకుమారి, పెంచలయ్యలు తెలిపారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని జరిగిన దారుణంపై గగ్గోలు పెడుతూ కళాశాల ప్రిన్సిపాల్ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడుతూ మాట్లాడారు. కుటుంబానికి పెద్దదిక్కుగా వుండాల్సిన తన కుమారుడుని ఈ కళాశాలలో ర్యాగింగ్ వేధింపులు ఆత్మహత్య చేసుకునేలా చేశారని వాపోయారు.తన బిడ్డపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో చేర్పిస్తే తమ చేతికి మాంసపు ముద్దని అందజేశారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కావలి ఏరియా వైద్యశాలలో తన కుమారుడి మృతదేహం పోస్టుమార్టమ్ జరుగుతున్న తరుణంలో తాము విలపిస్తుంటే కళాశాల ప్రిన్సిపాల్ వచ్చి తన చేతిలో చేయి పెట్టి బిడ్డ పోయిన బాధ తమకు వుందని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చాడన్నారు. ఈ కళాశాల బాధ్యులైన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడటం జరిగిందని ఆయన కావలికి రాగానే అన్ని విధాల ఆదుకుంటామని బాస చేసి చెప్పారన్నారు. అయితే కళాశాల ప్రిన్సిపాల్ తమ ఫోన్లు ఎత్తడం లేదన్నారు. దీంతో మాయమాటలు చెప్పి మోసగించాడన్న అభిప్రాయం ఏర్పడిందన్నారు. మృతదేహాన్ని తమ సొంత గ్రామమైన అనంతసాగరం మండలం శంకరనగరానికి తీసుకెళితే ఆ మండలం పోలీసులు కావలి పోలీసులు భారీగా తరలివచ్చారన్నారు. ఎక్కడ మృతదేహాన్ని కళాశాలకు తీసుకెళుతామోనన్న భయంతో పోలీస్ బలగాలను పంపి శవాన్ని పూడ్చే దాకా కాపలా కాశారని వారు వాపోయారు. అంతేకాకుండా వైద్యశాలకు కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు కొంతమంది వైసిపి నేతలు వచ్చి ఎమ్మెల్యే మీకు న్యాయం చేస్తారని అధైర్యపడవద్దని చెప్పిన వారు మోహం చాటేశారన్నారు.దీంతో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వచ్చారని తెలుసుకొని ఇంటికి వెళ్లామన్నారు. అక్కడ ఒక రూములో కూర్చోబెట్టారన్నారు. ఎమ్మెల్యే వచ్చి మాట్లాడతారని చెప్పారన్నారు. ఇంతలో ఏమైందో తెలియదు కాని ఓ కానిస్టేబుల్ వచ్చి ఇక్కడ కూర్చోకూడదని ఏదైనా వుంటే సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌తో మాట్లాడాలని బయటకు పంపేశారన్నారు. ఆశలన్ని అడియాశలయ్యాయన్నారు. దీంతో మీడియాని ఆశ్రయించి తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తున్నామన్నారు.ఇప్పటికైనా తమ కన్న బిడ్డను తెచ్చిస్తారా, కుటుంబాన్ని ఆదుకుంటారా అంటూ ఆమె ఎమ్మెల్యేని డిమాండ్ చేశారు. తమ బిడ్డను బాగా చదివించి ఇంటికి ఆదరువుగా వుంటాడన్న తమ కన్నకలలు అడియాశలయ్యాయన్నారు. తమ గ్రామంలో సెంటు భూమి, ఆస్తి పాస్తులు కూడా లేవన్నారు. కాయకష్టం చేసుకుంటూ బిడ్డను చదివించానన్నారు. తన భర్త ఆరోగ్యం బాగలేదన్నారు. మాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో కుటుంబ సభ్యులు ఈశ్వర్, జయంతి తదితరులు పాల్గొని మాట్లాడారు.




శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తల్లిదండ్రులు

# జర్నలిస్టుల సంక్షేమానికి ఏపి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**అనంతపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజా సంక్షేమ పథకాలు నాడు-నేడు ఏ విధంగా అమలు జరుగుతున్నాయో.. అదే విధంగా జర్నలిజంలో కూడా నాడునేడు అని విడదీసి చర్చించుకోవలసిన తరుణం ఆసన్నమైంది అని దేవులపల్లి అమర్ అన్నారు. సీనియర్‌జర్నలిస్టు వై.తిమ్మారెడ్డి 23వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం అనంతపురం లలిత కళా పరిషత్‌లో నిర్వహించిన సభలో జర్నలిజం నాడు-నేడు అంశంపై రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రభ దిన పత్రికలో సబ్ ఎడిటర్‌గా పని చేసిన తిమ్మారెడ్డి నాకు మంచి మిత్రుడు అని, పత్రికా రంగానికి చెందిన ఎంతో మంది ప్రముఖ పాత్రికేయులతో వారు కలిసి పని చేశారని వారితో తన అనుబంధాన్ని గుర్తు చేసుకుని, జర్నలిస్టుల సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని, వారి జీవిత చరిత్రను పుస్తక రూపంలో తీసుకువస్తే, జర్నలిజంలో ఆణిముత్యాలు వెలుగులోకి తీసుకువచ్చినట్లు అవుతుందని, అమర్ సూచించారు. పత్రికా స్వేచ్ఛ ప్రజా స్వేచ్ఛ తప్ప యాజమాన్యాలకు చెందినది కాదు అని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులు అందరూ ఒకప్పుడు పత్రికలు నడిపిన వారేనని, స్వాతంత్ర్యం తరువాత పాత్రికేయం ఒక వృత్తిగా మారిందని అన్నారు. వ్యాపార ధోరణితో పాత్రికేయ రంగంలో ప్రవేశించి వ్యాపార వేత్తలు నేడు ప్రజా శ్రేయస్సు కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగాలను ఉపయోగించుకుంటున్నారని, వారి ఆదేశాల మేరకు ప్రభుత్వాలు నడవాలని శాసించే స్థాయికి చేరుకున్నారని, అభిప్రాయ పడ్డారు. నాడు సత్యాన్వేషణ లక్ష్యంగా ప్రారంభం అయిన పత్రికా రంగం నేడు తన ఉనికిని కోల్పోయింది అని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పని చేస్తున్న విలేకరులు మాత్రం కనీసం వేతనం అమలుకు నోచుకోక పోయినా తమ విధులను నిర్వర్తించడం అభినందనీయం అని, సంఘంలో వారికి గౌరవ ప్రదమైన జీవన ప్రమాణాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వం వేసిన ఒక కమిటీలో జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యమంత్రి ఆమోదం తరువాత ప్రతిపాదనలు అమలు అవుతాయని అమర్ తెలిపారు. అనంతపురం జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయులను ఈ సందర్భంగా సన్మానించారు. సీనియర్ జర్నలిస్టు విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉరవకొండ మాజీ శాసనసభ్యులు వై.విశ్వేశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ జడ్జి కిష్టప్ప, జడ్పి చైర్మన్ గిరిజమ్మ, ఇతర ముఖ్యులు వికె.రంగారెడ్డి, కెవి.రమణ, సూర్యనారాయణరెడ్డి, మునిరత్నం శ్రీనివాసులు, అశోక్,సీనియర్ జర్నలిస్టు హెచ్.ఆజాద్, తలారి రామాంజినేయులు, రాచమల్లు భోగేశ్వర్‌రెడ్డి, పి.నాగరాజు, రేపటి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రతిపాదనలు ప్రకటించిన ఒక కమిటీ

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆమోదించిన తర్వాత అమల్లోకి వస్తాయి

జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ వెల్లడి




# పాతకక్షల నేపథ్యంలో యువకుడు దారుణ హత్య



**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ ప్రాంతంలో 3రోజుల క్రితం జరిగిన హత్యాఘటన మరువకముందే నగరంలో మరో దారుణ హత్య జరిగింది.నెల్లూరు నగరంలోని వీవర్స్ కాలనీకి చెందిన బిరుదవోలు మహేష్(23) హత్యకు గురైయ్యారు. వృత్తి రిత్యా ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.గత రెండు నెలల క్రితం వేదాయపాలెం ప్రాంతానికి చెందిన కొందరితో స్వల్పపాటి ఘర్షణ ఆర్టీసీ ప్రాంతంలో జరిగింది.అప్పటి నుండి పాతకక్షలు పెరిగాయి. మహేష్ తన నివాసం ఉండే ప్రాంతంలో క్యారమ్‌బోర్డు ఆడుతుంగా ముసుగులు వేసుకున్న బైక్‌పై వచ్చి నిర్ధాక్ష్యంగా కత్తులతో దాడిచేశారు. హతుడు మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటన తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి వచ్చి మహేష్‌ను ఆసుపత్రికి తరలించగా ఆపాటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఘటనా స్థలంలో పోలీసులు సాక్షులను విచారించారు.పాతకక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగి ఉంటుందని పోలీసులు బావిస్తున్నారు.పోలీసులు ఎంత కట్టు దిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నప్పటికీ నగరంలో ఎదో ఒక ప్రాంతంలో రోజూ చిన్న పాటి గొడవలు చోటుచేసుకుంటున్నాయి. కొంతమంది పాత నేరస్తులు ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ హత్య సంఘటన స్టోన్‌హౌస్ పేట పోలీసులు విచారణ వేగవంతం చేసి కారకులను అరెస్టు చేసే దిశలో చర్యలు ప్రారం భించారు.మహేష్ మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించారు.సిఐ సుబ్బారావు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శనివారం ధూర్జటి కళా ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో హైదరాబాదుకు చెందిన డి.భగవతి సారధ్యంలో కళాకారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాకారులను వ్యాఖ్యాత స్వర్ణమూర్తి స్వాగతం పలికారు.వేదిక మీద డి.భగవతి సారధ్యంలో నాట్యమయూరినృత్య కళానికేతన్ సారధ్యంలో సుమారు రెండు గంటల పాటు నృత్యప్రదర్శన నిర్వహించారు. వివిధ అంశాలను ప్రదర్శించారు. కళాకారుల ప్రదర్శనలు సభికులను మంత్ర ముగ్దుల్ని చేసింది. కళాకారులు సంప్రదయా నృత్య ప్రదర్శన ఇస్తుంటే నటరాజే ఇక్కడకు కదలి వచ్చి నాట్యం చేస్తున్నాడా? అనే అనుభూతి సభికుల్లో కనబడింది.కళాకారులు డి.భాగ్యవతి, డి.జ్యోష్ణ, శివ కుమార్,నమృత, రేష్మా, జ్ఞానలేఖ,వర్ష, సుచరిత, మాధవి, యోగి ప్రతిష్,తనూష్, సుదిత, డి.అంజయ్యలు వేదిక మీద నాట్యం చేస్తుంటే సభికుల నుంచి హర్షధ్వానాలు అందుకున్నారు. నృత్యప్రదర్శన తరువాత కళాకారులను దేవస్థానం పర్యవేక్షకులు దుర్గా ప్రసాద్, స్వర్ణమూర్తిలు సత్కరించారు.అనంతరం కళాకారులకు ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు.



# వైకాపా నేత షేక్ సాలేహా మృతికి 'మర్రి' సంతాపం

**చిలకలూరిపేట,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు షేక్ సాలేహా గుండెపోటుతో మరణించారు. కాగా శనివారం ఎంఎల్సి అభ్యర్రి, మాజీ శాసనసభ్యుడు, కృష్ణ, ఎన్టిఆర్,గుంటూరు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ శనివారం గుర్రాలచావిడిలోని షేక్ సాలేహా ఇంటికి వెళ్లి సాలేహా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి ఆత్మీయుడిని కోల్పోయామని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. సాలేహా మృతి పార్టీకి తీరనిలోటు అని అన్నారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మర్రి రాజశేఖర్‌తోపాటు పార్టీ నాయకులు గేరా లింకన్, గ్రంధి ఆంజనేయులు, హిదయతుల్లా, నజీర్, హమద్, అహ్మద్, ఎస్ కోటి తదితరులు పాల్గొని భౌతికకాయానికి నివాళులు అర్పించారు.



# వేద పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూపకు 'ప్రత్తిపాటి' పరామర్శ

**చిలకలూరిపేట,ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన వేదపాఠశాల డైరక్టర్ శ్రీగిరి యేహోయాకిన్ ఇటీవల గుండెపోటుతో మరణించిన సంగతి విదితమే. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం వారి నివాసానికి వెళ్లి యేహోయాకిన్ భార్య శ్రీగిరి పెర్సి స్వరూపను, ఫార్‌కార్నర్ ఇండియా అధినేత బర్నబాస్‌ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ యేహోయాకిన్ మరణం ఎంతో భాదాకరమని, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ దహనం వైకాపా అరాచకానికి పరాకాష్ట: 'ప్రత్తిపాటి'

**చిలకలూరిపేట,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** కారంపూడి మండలం మిర్యాల గ్రామంలో శుక్రవారం టిడిపి కార్యకర్త బత్తుల ఆవులయ్యకు చెందిన ట్రాక్టర్‌ను వైసిపి నాయకులు తగలబెట్టిన సంఘటన వైసిపి అరాచకానికి పరాకాష్ట అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం ఆయన నివాసంలో మాట్లాడుతూ మాచర్ల టిడిపి ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ర్యాలీగా తీసుకువచ్చిన కార్యకర్తకు చెందిన ట్రాక్టర్‌ను వైసిపి నాయకులు తగలబెట్టటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కనుసన్నలలో ఇవన్ని జరగటం చూస్తుంటే, మాచర్లలో ప్రజాస్వామ్యం మచ్చుకైనా కనపడటంలేదని ప్రత్తిపాటి విమర్శించారు. ఇలాంటి పోకడలు ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదమన్నారు. కొద్ది రోజుల క్రితమే టిడిపి కార్యకర్తకు చెందిన గృహలను తగులబెట్టటమే కాకుండా వారి వాహనాలను ధ్వంసం చేసి, కార్యకర్తలపై దాడులుచేసి వారిపైనే తిరిగి కేసులు పెట్టిన వైసిపి నాయకులను వదలివేసి టిడిపి నాయకులను, కార్యకర్తలను కేసులలో ఇరికించడం ఎంతవరకూ సమంజసం అని అన్నారు. ఇలాంటి సంఘటనలు మరువకముందే నేడు మిర్యాలగ్రామంలో మరొక సంఘటన జరగటం దుర్మార్గమన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోవాలని ప్రత్తిపాటి హితవుపలికారు.



# ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉండండి

**: తెదేపా వార్డునేతలతో 'ప్రత్తిపాటి'**

**చిలకలూరిపేట,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**
ఎన్నికలకు ఎక్కువ సమయంలేదని, ఎప్పుడు వచ్చినా యుద్దానికి సిద్దంగా ఉండాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి దిశా నిర్దేశం చేశారు. టిడిపి సమీక్ష సమావేశాలలో భాగంగా శనివారం తన నివాసంలో 21,23 వార్డులకు సంబందించి అద్యక్ష, కార్యదర్శులు, బూత్‌లెవల్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని గురించి, ముఖ్యంగా ఓట్ల తొలగింపు, చేర్పుల విషయంలో తీసుకోవాలసిన జాగ్రత్తలు, బూత్ కన్వీనర్లు ఏ విధంగా వారి భాద్యత నిర్వహించాలి అనే విషయంపై చర్చించారు. మీరంతా మరింతగా దూకుడు పెంచాలని వారికి సూచించారు. జగన్ పధకాలు, ప్రకటనలు వట్టి డొల్ల అనే గ్రహింపుకు జనం వచ్చేసారని, రాష్ట్రంలో వైసిపికి ఎదురుగాలి వీస్తుందని, ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉన్నదని తెలిపారు. ఈ సమయంలో గ్రామాలలో పట్టణంలో చిన్నా, పెద్ద నాయకులు సమయస్ఫూర్తితో ముందడుగు వేయాలని తెలియచేశారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకురాలు ఉషారాణి, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, 21,23 వార్డు నాయకులు కందుల రమణ, మద్దిబోయిన శివ, గంజిమోహన్, ఎంబిటి వహబ్, గుర్రం సాంబశివరావు,21వ వార్డు కౌన్సిలర్ కనమర్లపూడి లక్ష్మి తిరుమల, 23వ వార్డు కౌన్సిలర్ కంచర్ల కరుణ, పార్టీనాయకుడు కంచర్ల శ్రీనివాసరావు, మేకపోతుల బొల్లయ్య, గట్టుపల్లి సాంబశివరావు, కనమర్లపూడి రమేష్, పోతురాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈవూరివారిపాలెం వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** మండలంలోని ఈవూరివారిపాలెంలో శనివారం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నామాల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో ప్రజలు అంతా సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెదేపా నేత శ్రీహరి తల్లి వీరమ్మకు 'ప్రత్తిపాటి' నివాళి

**నాదెండ్ల,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు తూబాటి శ్రీహరి తల్లి వీరమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం గణపవరంలో నిర్వహించారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వీరమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి వీరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత నాయకులు మద్దిబోయిన శివ, గట్టినేని రమేష్, పెంట్యాల శేషయ్య, హనుమంతురావు పలువురు గణపవరం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# షేక్ సాలేహకు 'ప్రత్తిపాటి' ఘననివాళి

**చిలకలూరిపేట, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** పట్టణంలోని 10వ వార్డునందు జిల్లాగోల్డ్ మరియు సిల్వర్ ఉపాధ్యక్షులు షేక్ సాలేహ మృతిచెందారు. శనివారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గుర్రాలచావిడిలోని షేక్ సాలేహ ఇంటికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని సాలేహ భౌతికకాయానికి నివాళులు అర్పించారు.



# 35వ వార్డులో 'తెలుగు మహిళ' 'మాటామంతి'

**చిలకలూరిపేట,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** పట్టణంలోని 35వ వార్డులో టిడిపి మహిళానేతల ఆధ్వర్యంలో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి షేక్ జరీనాసుల్తానా, 35వ వార్డు టిడిపి ఇన్‌చార్జి స్వాతిబాయి తదితర మహిళానేతలు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ సమస్యలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని, ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటిల పట్ల వైసిపి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని తెలిపారు. మూడున్నర సంవత్సరాల పాలనలో అన్ని రంగాలకు చెందిన ప్రజలు బాదితులుగా మారారని, సమావేశాలకు డ్వాక్రా మహిళలను బలవంతంగా తీసుకువెళుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ టిడిపి మహిళ అధ్యక్షురాలు అమరా రమాదేవి, ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, టౌన్ మహిళ అధ్యక్షురాలు అద్దంకి అనితబాయి, టిడిపి సీనియర్ నాయకులు వీరకుమారి, 35వ వార్డు టిడిపి మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మునిసిపాలిటీలో 'వైఎస్సార్, జగనన్న బడుగు వికాసం' కార్యక్రమం

**చిలకలూరిపేట,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** పట్టణంలోని పురపాలక సంఘంలో శనివారం వైఎస్ఆర్ జగనన్న బడుగువికాసం, ప్రధానమంత్రి ఉపాధికల్పన పథకమునకు సంబందించి కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. సమావేశంలో నోడల్ ఆఫీసర్ సంజీవరావు, జిల్లా పారిశ్రామిక అధికారి పి వెంకటేశ్వరరావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ టిసి వెంకటేశ్వరరావు, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ సత్యప్రసాద్‌లు పాల్గొని సేవా రంగం, మరియు వస్త్ర తయారికి చెందిన సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమలు మరియు వాటికి సంబందించిన సబ్సిడి ఇతర ప్రోత్సాహక వివరాలు, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి విదానం, మరియు వైఎస్ఆర్ జగనన్న బడుగువికాసం, ప్రదానమంత్రి ఉపాధికల్పన పథకం తదితర అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చక్కటి భవిష్యత్‌ను అందుకోవాలి

**: మునిసిపల్ కమీషనర్ గోవిందరావు**

**చిలకలూరిపేటటౌన్, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**
విద్యార్దులు చక్కగా చదువుకొని మంచి భవిష్యత్ పొందాలని మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు అన్నారు. శనివారం స్ధానిక మోడరన్ జూనియర్ కళాశాలలో విద్యార్దుల వీడ్కోలు సభలో కమీషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం చెప్పినట్లుగా కలలు కనండి, సాకారం చేసుకోండి అనే సందేశాన్ని ప్రతి విద్యార్ధి పాటించి మంచి భవిష్యత్‌కోరకు పాటుపడాలన్నారు. ముందుగా విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను ఆనందపరిచాయి. విద్యార్దులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం కమీషనర్ చక్కల గోవిందరావును మోడరన్ విద్యాసంస్దలు అధినేత చేబ్రోలు మహేష్ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ ఫెనాన్స్ మేనేజర్ చేబ్రోలు శ్రీరాములు, ప్రిన్సిపల్ రాజు, గోవిందు ప్రీ మహ విష్ణుమూర్తి, జాలాది అజయ్‌కుమార్, రాజేష్, ఫణి, రాదాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవిఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలు

**..మహిళలు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు**

**యడ్లపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కారుచోల మరియు గుత్తావారిపాలెం గ్రామాల మధ్యనున్న శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి 32వ తిరుణాల శనివారం కన్నుల పండుగగా అయా గ్రామాల ప్రజలు నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజాకార్య క్రమాలను నిర్వహించారు. ప్రత్యేకంగా స్వామి వారిని పూలతో అలంకరణలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించారు. చుట్టు ప్రక్కల పలుగ్రామాల ప్రజలు స్వామి వారిని దర్శించు కొని మొక్కులు ఉన్న వారు పొంగళ్ళు పొంగించి స్వామివారికి నైవేద్యం సమర్పించటం జరిగిందని అలయ పూజారి జంధ్యాల మల్లిఖార్జున శర్మ తెలిపారు. దేవాలయం భక్తులతో నిండిపోయింది. రాత్రికి జరిగే తిరుణాలకు అన్ని ఏర్పాట్లుచేయటం జరిగిందని అలయ నిర్వాహక కమిటి తెలిపారు.



# ఉద్యోగుల పోరుబాట ఎపిటిఎసి పల్నాడు చైర్మన్ ఎన్ నాగమల్లేశ్వరరావు

**యడ్లపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ప్రభుత్వము 11వ పిఅర్‌సిలో ఉద్యోగులకు పేస్కేల్ అమలులో జరిగిన అలవెన్సులు, ఇతర అర్ధిక అంశాలకు సంవత్సరకాలం అయిననూ అమలు పరచకపోవుటపై ఉద్యోగులలో నిరశన, అందోళన కలిగిన ఉద్యోగులలో కావలసిన ఎలాంటి ప్రయోజనాలు సకాలంలో రాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, అదేవిధంగా పెన్షనర్స్ వారికి కావలసిన పిఅర్‌సిలోని అలవెన్స్‌లలో కూడా ఇచ్చిన హామినీ నెరవేర్చకపోవటం వలన ఎంతో అవేదనకు గురిఅవుతున్నామని పల్నాడు జిల్లా ఎపిటిఎసి చైర్మన్ ఎన్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. యడ్లపాడు గ్రామంలోని టిటిడి కళ్యాణమండపంలో శనివారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో అయన ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ఉద్యోగులు, పెన్షనర్స్‌కు వారి పిల్లల ఫీజులు కట్టలేక, పిల్లల వివాహాల సమయంలో సమయానికి డబ్బు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఒక ఉద్యోగి మరణించనప్పుడు వారికి ప్రభుత్వం చెల్లించే మట్టి ఖర్చులను ఇచ్చుటలోకూడా చాలా అలస్యం పై ఉద్యోగులు వారికుటుంబ సభ్యులు వేదనకు గురి అవుతున్నారని, అలాగే ఉద్యోగులలో జిపిఎఫ్ వారి వ్యక్తిగత ఖాతా నుండి డబ్బులు తీసుకోవాలి అంటూ తెలపటం వలన అబిల్లులు ఎప్పుడు వస్తాయో ఎవరికి తెలియటం లేదని, ఒక ఉద్యోగి వ్యాధి బారిన పడి వైద్యశాలకు వెళితే చెల్లించాల్సిన ఇహెచ్ఎస్ వైద్యఖర్చులు కూడా పొందలేని స్ధితిలో ఉద్యోగులు ఉన్నారని వీటన్నిటిని అధిగమించాలని, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోవటం పై 26న ఉద్యమ కార్యాచరణ సిద్దం అవుతున్నట్లు తెలిపారు. ఈ యొక్క ఉద్యోగులకు జిల్లాలోని ఎపిజెఎసికి అనుబంధం అయిన 100 సంఘాలు ఉద్యమ కార్యాచరణకు నడుంబిగించాలని పిలుపునివ్వటమైనదన్నారు. అదేవిధంగా రాష్టం మొత్తం మీద విఅర్ఎ నుండి విఅర్‌వోలుగా పదోన్నతి సాధించిన వేలమంది ఉద్యోగస్దులకు నేటికి వారికి 15వేల మూల వేతనంతో సరిపెడుతూ వారికి ప్రోభిషన్ డిక్లరేషన్ చేకుండా అడ్డుకుంటున్నారని, దానివల్ల వారి కుటుంబసభ్యులు ఎంతో అర్ధిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విఅర్ఎలకు రావల్సిన డిఎ ఇవ్వకుండా నిలుపుదలచేయటం, కాంట్రాక్టు, అవుట్ సోర్స్‌లో ఉద్యోగులలో 11వ పిఅర్‌సి ప్రకారం రావలసిన ప్రయోజనాలు రాకుండా పోవడం మరియు వారికి క్రమబద్దీకరించడం లేకపోవడం, అర్‌టీసి ఉద్యోగులకు 11వ పిఅర్‌సి ప్రకారం రావలసిన ప్రయోజనాలు అందకపోవడం, అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పదవీవిరమణ అయిన ప్రయోజనాలు సకాలంలో అందకపోవటం తదితర అంశాలపై కార్యాచరణ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విఅర్‌వొ అసోషియేషన్ మండల అధ్యక్షులు కెవి చారి, క్లాస్‌ఫ్లోర్ అధికారి చెంచురాజు, సీనియర్ అసిస్టెంట్ ఎస్ మోజేష్, విఅర్‌వో సిహెచ్ రాయుడు, మదుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.




# పుచ్చలపల్లి సుందరయ్య జాతీయస్థాయి నాటిక పోటీలు

**యడ్లపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**
పుచ్చలపల్లి సుందరయ్య జాతీయస్దాయి 20వ తెలుగు సాంఘీక నాటికల పోటీలు ఈ ఏడాది మార్చి 31, ఏప్రిల్ 1,2వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ముత్తవరపు సురేష్‌బాబు శనివారం తెలిపారు. యడ్లపాడు గ్రామంలోని పీఅర్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ శ్రీరామనవమి పండుగ మరుసటి నాడే ప్రారంభమై మూడురోజులపాటు కళల పండగ కొనసాగుతుందన్నారు. మే 19,20వ తేదీల్లో సుందరయ్య వర్ధంతి సందర్భంగా కమిటీ అహ్వాన నాటికల పోటీల్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఏటా క్రమం తప్పకుండా నిర్వహించే ఈ కళాప్రదర్శనలకు కోవిడ్ వల్ల రెండేళ్లు తెరపడిందన్నారు. అనంతరం గతేడాది నుంచి తిరిగి అహ్వాన నాటికల ప్రదర్శనలు కాకుండా జాతీయస్దాయి పోటీల నిర్వహణకు శ్రీకారం చుట్టామన్నారు. రెండు రోజులకు బదులుగా మూడు రోజులు 9 ప్రదర్శనలు ఇచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. అయితే ప్రదర్శనకు వచ్చే 9కళారూపాలు జాతీయస్దాయిలో తెలుగు నాటికల పోటీల్లో ప్రదర్శితమై బహుమతులు సాధించినవే అన్నారు. సమాజాన్ని పట్టి పీడించే సాంఘీక రుగ్మతలపై స్పందించే అస్త్రాల వంటివి కళారూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పుచ్చలపల్లి సుందరయ్య నాటకోత్సవ కమిటీ నిర్వాహకులు నూతలపాటి కాళిదాసు, జరుగుల శంకరరావు, ముత్తవరపు పద్మారావు పాల్గొన్నారు.



# నకిలీ ఐటి అధికారులకు అరదండాలు

**గుంటూరు లీగల్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** గుంటూరులో సంచలనం రేకెత్తించిన నకిలీ ఐటి అధికారులకు అరదండాలు పడ్డాయి.48గంటల్లోనే కేసును చేధించి పోలీసులు తమ సత్తా చాటుకున్నారు.స్థానిక ప్రగతినగర్‌లో జరిగిన ఈ కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు పట్టుకోగా మరొకరి కోసం గాలిస్తున్నారు.మొత్తం రూ.50లక్షల నగదు చోరికి గురైనట్లు ఫిర్యాదు అందగా,నిందితుల నుంచి రూ.48.50లక్షలు స్వాదీనం చేసుకున్నారు.అరకిలో బంగారానికి గాను 132 గ్రాముల బంగారం రికవరీ చేశారు.శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో కేసు వివరాలను జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్,ఏఎస్పీ శ్రీనివాస్,సుప్రజా వెల్లడించారు.సింగంశెట్టి కళ్యాణి అనే మహిళ చాలాకాలం నుండి దొడ్డప్రసాద్ ఇంట్లో పనిచేస్తుంది.ప్రసాద్‌కు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా ఉంటున్నారు.కళ్యాణి ఇంట్లో ఎవరికీ అనుమానం రాదనే ఉద్దేశ్యంతో తన వద్ద ఉన్న డబ్బు,నగలు ఆమె ఇంట్లో దాచుకున్నాడు.ఎంత బంగారం ఉంది,ఎన్ని నగలు ఉన్నాయనే విషయం కళ్యాణికి కూడా తెలియదు. నగదు,నగలను ట్రంకు పెట్టెలో,బియ్యం డబ్బాలో ఆమె భద్రపరిచింది.కళ్యాణి ఇంట్లో డబ్బులు ఉన్నాయని సమీపంలో నివశించే జ్యోతుల ఏసుబాబు,జ్యోతుల జాన్‌బాబుకు తెలిసింది.దీంతో నగలు,నగదు దోచుకునేందుకు పథకం రూపొందించారు.బండ్లమూడి సురేష్,విజయ్‌కుమార్‌లతో కలసి ఐటి అధికారులమని చెప్పి కళ్యాణి ఇంట్లోకి చొరబడ్డారు.ఆమెను బెదిరించి డబ్బు,బంగారం తీసుకెళ్ళారు.కళ్యాణి ఇంటివద్ద ఉన్న సీసీ కెమెరా స్టోరేజి పాయింట్‌ను కూడా తీసుకొని వెళ్ళిపోయారు.బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి నిందితుల కోసం గాలించారు.సాంకేతికత సాయంతో నిందితులను 48గంటల్లోనే అరెస్టు చేసినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వీకరించామని ఎస్పీ హాఫీజ్ పేర్కొన్నారు.పరారీలో ఉన్న మరొక నిందితుడ్ని పట్టుకోవాల్సిందని వివరించారు.







# ఎసిబి అధికారుల వలలో పంతులమ్మ

## కాపుకాసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న వైనం

**మధిర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఓ ప్రధానోపాధ్యాయురాలు ఎఫ్ఏసీ తనకున్న హోదాను అడ్డుపెట్టుకొని కాంట్రాక్టర్ వద్ద కమీషన్ కోసం కక్కుర్తి పడి ఏసీబీకి చిక్కిన వైనం ఇది. శనివారం మధిర పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కింద నూతనంగా రూ. 24 లక్షల 82 వేలతో అదనపు గదుల నిర్మాణం అభివృద్ధి పనులను చేపడుతున్నారు. ఈ పనులకు సంబంధించి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఫాతిమా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపధ్యాయురాలు మాతంగి శ్రీలత సంయుక్తంగా పట్టణానికి చెందిన మునుగోటి వెంకటేశ్వరరావుకు నామినేటెడ్ పద్ధతి కింద పనులను అప్పగించారు. పనులు ప్రారంభించిన తొలిరోజు నుండే కాంట్రాక్టర్ నుండి కమిషన్ మొత్తం రూ. 50 వేలు డిమాండ్ చేయడం, దీనికి కాంట్రాక్టర్ పనులు పూర్తయ్యాక చెల్లిస్తానని చెప్పడం జరిగినట్లు సమాచారం. అయితే సదరు కాంట్రాక్టర్ అభివృద్ధి పనులు నిర్మాణ పనులను 95శాతం పైగా పూర్తి చేసినప్పటికి బిల్లుల చెల్లింపులో కమీషన్ ఇవ్వలేదన్న కారణంతో తాత్సారం చేస్తూ పనులు పూర్తిచేసే క్రమంలో అనేక ఇబ్బందులకు గురిచేస్తూ మానసికంగా ఆర్థికంగా క్షోభకు గురిచేసిందని కాంట్రాక్టర్ మునుగోటి తెలిపాడు. ఈ క్రమంలో తాను చేసిన పనులకు సంబంధించి బిల్లులో రావలసిన బిల్లులో భాగంగా రూ.783,000 మంజూరైన చెక్కును ఫిబ్రవది మొదటి వారంలో ఇవ్వాల్సి ఉండగా 20 రోజులుగా తనను తిప్పించుకుంటూ చెక్కును మంజూరు చేయలేదని, దీనికి కారణంగా తమకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేయడం జరుగుతూ వస్తుందని మునుగోటి తెలిపారు. తాను గత్యంతరం లేని పరిస్థితుల్లో ఏసీబీని ఆశ్రయించానని ఈ క్రమంలో శనివారం తాను ముందస్తుగా ఎసిబి సూచించిన విధంగా రూ. 25 వేలను హెచ్ఎం ఎఫ్ఎసి మాతంగి శ్రీలతకు ఇవ్వగా, ఆమె తీసుకుని లెక్కించుకొని మిగిలిన మొత్తాన్ని త్వరలోనే చెల్లించాలంటున్న సమయంలో అక్కడే కాపుకాసి ఉన్న ఎసిబి ఎసిపి సూర్యనారాయణ సిబ్బంది రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని పట్టుకున్నారన్నారు. మునుగోటి వెంకటేశ్వర్లు నెలరోజుల క్రితం ఈ సంఘటనకు సంబంధించి హెచ్ఎం కమిషన్ కోసం చెక్కులు జారీ చేయకపోవడం విషయమై తమకు ఫిర్యాదు చేశారని ఎసిపి సూర్యనారాయణ తెలిపారు. శనివారం హెచ్ఎం రూ.25 వేలు లంచంగా తీసుకుంటున్న సందర్భంగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితురాలిని నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎసిపి సూర్యనారాయణ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి లోతైన దర్యాప్తు నిర్వహిస్తున్నామని పూర్తిస్థాయి వివరాలు విచారణ తర్వాత కోర్టుకు వెల్లడిస్తామని ఎసిపి సూర్యనారాయణ తెలిపారు.



# మత్స్యకారుల ఉద్యమ నేత ఎ.ఎల్.మల్లయ్య కన్నుమూత

## నేడు బన్సీలాల్‌పేటలో అంత్యక్రియలు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** పెదల పెన్నిది, సేవామూర్తి, తెలంగాణ గంగపుత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.ఎల్. మల్లయ్య (85) శనివారం మధ్యాహ్నం హైద రాబాద్ నగరంలో మృతి చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిషర్మెన్ (ఎన్ఎఎఫ్) చైర్మన్‌గా పలు ఎన్నో పదవులు అలంకరించారు. నల్లగొండ జిల్లా నర్సింగ్‌బట్లలో 1938 మే 25న ఆయన జన్మించారు. 1955లో స్వగ్రామం నుంచి హైదరాబాద్ నగరానికి కాలినడకన వచ్చారు. 1956లో ఆర్య సమాజ్‌లో చేరిన మల్లయ్య సేవలు అందించారు. నాడు ఆర్య సమాజ్ అధినేత రాజ్‌పాల్ నాయకత్వంలో 1958లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తరువాత నుంచి ఆయన మత్స్య కారుల సంక్షేమం కోసం దశాబ్దాలపాటు రాజీలేని పోరాటాలు నిర్వహించారు. రాజకీయ పార్టీల ఆశలకు, పదవులకు తలవొగ్గకుండా మత్స్య కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారు. మల్లయ్య మృతి పట్ల గంగపుత్ర సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మిత్రులు, అభిమానులు తదితరులు అనేకమంది ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు. బండమైసమ్మలోని ఆయన స్వగృహంలో పార్థివ దేహన్ని ఉంచారు. 26వ తేదీ ఆదివారం బన్సీలాల్‌పేట స్మశానవాటికలో ఆయన అంత్య క్రియులు జరుగుతాయని బంధువులు తెలిపారు.

## ఈ ఐదుగురు క్రికెటర్లే

# ఐపిఎల్ హీరోలు!




### బిసిసిఐ మాజీ బాస్ దాదా జోస్యం

**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఐపిఎల్‌లోనే కాకుండా భవిష్యత్తు ఐపిఎల్‌లో కూడా ఐదుగురు ఆటగాళ్లు స్టార్లుగా ఉంటారని బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ ప్రకటించాడు. టాటా ఐపిఎల్‌ను వీరు మరింత గొప్పగా మారుస్తారని దాదా చెప్పాడు. సూర్యకుమార్‌యాదవ్ తన లిస్టులో టాప్‌ప్లేస్‌లో ఉన్నాడన్నాడు. పృథ్వీషా చాలా ట్యాలెంట్ ఉన్న ప్లేర్ అని టి20 ఫార్మాట్‌లో అతడు అద్భుత ఆటగాడని అన్నాడు. అలాగే రిషబ్‌పంత్‌కూడా. ఇప్పుడే ప్రపంచం ఆతని కాళ్లదగ్గర ఉందని, అందుకే రిసబ్‌పంత్ నెంబర్‌టూ అని అన్నాడు.

అలాగే రుతురాజ్‌గైక్వాడ్‌పై ఒక లుక్కేసి ఉంచాలన్నాడు. ఈ ముగ్గురు బ్యాటర్లను అందరూ గమనించాలని దాదా చెప్పాడు. వీళ్లంతా కూడా తమ టాప్‌క్లాస్ ఆటతో పాపులర్ అయిన వాళ్లేనని చెప్పాడు. ఇప్పటివరకూ ఐపిఎల్‌లో 63 మ్యాచ్‌లు ఆడిన షా 12 అర్ధసెంచరీలతో 1588 పరుగులుచేసాడు. గత ఏడాది ఐపిఎల్‌లో పది మ్యాచ్‌ల్లో 283 పరుగులుచేసాడు. ఇక యాక్సిడెంట్‌కారణంగా ఐపిఎల్‌లో పంత్ ఆడటంలేదు. గత ఏడాది 14 మ్యాచ్‌ల్లో 340 పరుగులుచేసాడు.

తన కెరీర్‌లో మొత్తం 98 ఐపిఎల్‌మ్యాచ్‌ల్లో 2838 పరుగులుచేసాడు. గైక్వాడ్ అయితే గత సీజన్‌లో ఆరెంజ్‌క్యాప్‌కూడా సాధించాడు. కెరీర్‌లో 36 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడిన అతడు 1207 పరుగులుచేసాడు. వీటిలో పది అర్ధశతకాలు ఒకసెంచరీ ఉంది. ఇక బౌలర్లపరంగా చూస్తే ఆరెంజ్ ఆర్మీ పేస్‌గుర్రం ఉమ్రాన్ మాలిక్‌కూడా సూపర్‌స్టార్ అవుతాడని గంగూలీ జోస్యంచెప్పాడు. ఆతడు కనుక ఫిట్ ఉంటే దుమ్మురేపుతాడన్నారు. భవిష్యత్తులో ఉమ్రాన్‌కచ్చితంగా బడా ప్లేయర్ అవుతాడని స్పష్టంచేసాడు. ఐపిఎల్‌లో నిలకడగా 150 కిలోమీటర్లపైగా వేగంతో బంతులువేస్తూ అందరి దృష్టిని ఉమ్రాన్ ఆకర్షించాడు. ఇక చివరిలో శుభ్‌మన్‌గిల్‌కూడా మంచి భవిష్యత్తు ఉన్న ఆటగాడేనన్నాడు.

గత ఏడాది గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌గా వచ్చిన గిల్ 16 మ్యాచ్‌ల్లో నాలుగు అర్ధసెంచరీలతో 483 పరుగులుచేసాడు. ఇక మొత్తం సూర్యతోపాటు పృథ్వీషా, రిషబ్‌పంత్, రుతురాజ్‌గైక్వాడ్, ఉమ్రాన్ మాలిక్, శుభ్‌మన్‌గిల్ ఈ ఐదుగురికి ఐపిఎల్‌లో మంచి భవిష్యత్తు ఉందని గంగూలీ జోస్యం చెప్పాడు.

## ఎన్నో విక్టరీలు తెచ్చినా ఫెయిల్యూర్ కెప్టెన్ అనే అన్నారు!: కోహ్లీ భావోద్వేగం

**బెంగళూరు:** టీమిండియా కెప్టెన్‌గా జట్టుకు ఎన్నో విజయాలు అందించినా ఇప్పటికీ కోహ్లీని ఫెయిల్యూర్‌కెప్టెన్ అనే పేర్కొంటుండటం ఫ్యాన్స్‌కు ఆగ్రహం రప్పిస్తోంది. ఐసిసి టైటిల్ సాధించడంలో విఫలం అయినంతమాత్రాన ఫెయిలయినట్లు కాదని ట్రోల్స్‌చేస్తున్నారు. కోహ్లీ సారథ్యంలో2017 ఛాంపియన్స్‌ట్రోఫీ ఫైనల్‌లో పాకిస్థాన్‌చేతిలో ఓటమి పాలయిన భారత్ తర్వాత 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్, ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2021 ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది. టి20 ప్రపంచకప్ 2021లో లీగ్‌దశలోనే టీమిండియా వెనక్కివచ్చేసింది. తర్వాత కెప్టెన్సీ బాధ్యతలనుంచి విరాట్ తప్పుకున్నాడు. ఐసిసి టైటిల్‌ను సాధించనందుకు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు తాజా ఇంటర్వ్యూలో కూడా కోహ్లీచెప్పాడు. ఐసిసి టోర్నీల్లో భారత జట్టును నాకౌట్ దశకు చేర్చినా తనను ఓఫెయిల్యూర్‌కెప్టెన్‌గానే చూసారని కోహ్లీ ఆవేదన వ్యక్తంచేసాడు. ఆర్సీబి జట్టులో పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ప్రతికెప్టెన్ తన జట్టుకు ఐసిసి టైటిల్‌ను అందించేందుకు అన్నివిధాలా యత్నిస్తాడని అలాగేనేను 2017ఛాంపియన్స్‌ట్రోఫీ ఫైనల్, 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లోభారత జట్టుకు సారథ్యం వహించానని, జట్టుకు టైటిల్‌ను అందించడానికి నూరుశాతం కృషిచేసినట్లు చెప్పాడు. అయినా ఫెయిల్యూర్‌కెప్టెన్ అని వచ్చిన వ్యాఖ్యలు విమర్శలను తాను లెక్కచేయలేదన్నాడు. కొంతమంది క్రికెటర్లు ఇప్పటికీ కనీసం ప్రపంచకప్ గెలిచిన జట్టులోకూడా లేరు. వారిపరిస్థితి ఎలాఉంటుందో అర్థంచేసుకోండని విరాట్‌అన్నాడు. ఇకమార్చి ఇండోర్‌వేదికగా ఆస్ట్రేలియాతోజరగుతున్న మూడోటెస్టుకు కోహ్లీసిద్ధం అవుతున్నాడు.



## ఆరుపరుగుల తేడాతో ఇంగ్లీష్‌జట్టుపై సఫారీ మహిళల విక్టరీ

**కేప్‌టౌన్:** మహిళల టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా చరిత్రసృష్టించింది. సెమీఫైనల్‌లో ఇంగ్లండ్‌పై ఆరుపరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది. తొలిసారి టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ముందుగా బ్యాటింగ్‌చేసి నాలుగు వికెట్లనష్టానికి 164 పరుగులుచేసిన దక్షిణాఫ్రికా ప్రత్యర్థిని ఎనిమిది వికెట్ల నష్టంతో 156 పరుగులకేపరిమితంచేసింది. చివరి ఓవర్‌లో ఇంగ్లండ్ విజయానికి 13 పరుగులు అవసరంకాగా దక్షిణాఫ్రికా బౌలర్ ఇస్మాయిల్ ఇంగ్లండ్‌కెప్టెన్ హీథర్‌నైట్‌ను బౌల్డ్‌చేయడంతో ఇంగ్లీష్‌జట్టు ఓటమి ఖాయమయింది. సరైన సమయాల్లో వికెట్లుతీసిన సఫారీ బౌలర్లు జట్టుకు విజయం తెచ్చారు. భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు ఓపెనర్లు డానియెల్లీ వ్యాట్ 30 బంతుల్లో 34, సోఫియా డంక్లీ 16 బంతుల్లో 28 పరుగులతోబోణీచేసారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 5.1 ఓవర్లలోనే 53 పరుగులు జోడించారు. ఓపెనర్లు దూకుడుగా ఆడుతున్న దశలో ఆరో ఓవర్ బౌలింగ్‌చేసిన షబ్నిమ్ ఇస్మాయిల్ ఇంగ్లండ్‌ను దెబ్బతీసింది. మూడు బంతుల వ్యవధిలో సోఫియా ఆలీస్ క్యాప్సీని పెవిలియన్‌కు చేర్చింది. ఈదశలో వ్యాట్, నాట్‌సివెర్‌బ్రంట్ 34 బంతుల్లో 40 పరుగులుచేసింది. మంచి దూకుడు చూపించారు. వ్యాట్ ఔట్ అయ్యాక బ్రంట్ సఫారీ బౌలర్లపై ఎదురుదాడిచేసింది. ఇంగ్లీష్‌జట్టుకు 30 బంతుల్లో 48 పరుగులు అవసరమైన దశలో ఇస్మాయిల్‌బౌలింగ్‌లోమూడుఫోర్లుబాదినబ్రంట్ 14 పరుగులు రాబట్టింది. ఇంగ్లండ్ గెలుపుసమీకరణం 24 బంతుల్లో 34పరుగులుగా మారింది కానీ 16.2 వోవర్‌లోబ్రంట్‌ను డిక్లెర్క్ ఔట్‌చేయడంతో మ్యాచ్‌మలుపు తిరిగింది. తర్వాత ఓవర్‌లో అయబొంగా ఖాకా మూడువికెట్లుతీసీ ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టింది. చివరి ఓవర్‌లో హీథర్‌నైట్ బౌల్డ్‌కిఆవడంతో ఇంగ్లండ్ విజయానికి ఏడుపరుగులదూరంలో నిలిచింది. అంతకుముందు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు వోల్వార్ట్ 44 బంతుల్లో 53, తజిమ్‌బ్రిట్స్ 55 బంతుల్లో 68 అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. ఇద్దరూ తొలివికెట్‌కు 13.4 ఓవర్లలో 96 పరుగులుచేసారు. నాలుగుపరుగుల వ్యవధిలోనే మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ మరిజన్నేకప్ 13 బంతుల్లో 27 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. సఫారీజట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 164 పరుగులుచేసింది. దక్షిణాఫ్రికా జట్టు స్వదేశంలో అభిమానులమధ్య ఆదివారం ఆస్ట్రేలియాతో ఫైనల్ ఆడుతుంది.

## తండ్రికోచ్‌గా ఉన్న జట్టును వణికించిన తనయుడు ఆజమ్‌ఖాన్

**కరాచి:** పాకిస్థాన్ సూపర్2023లో ఇస్లామాబాద్‌యునైటెడ్ జట్టు బ్యాటర్ ఆజమ్‌ఖాన్ అదరగొట్టాడు. క్వెట్టా గ్లేడియేటర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో తొమ్మిదిఫోర్లు ఎనిమిది సిక్సులు బాదిన ఆజమ్‌ఖాన్ 42 బంతుల్లోనే 97 పరుగులుచేసాడు. దీనితోముందు బ్యాటింగ్‌చేసిన ఇస్లామాబాద్‌జట్టు 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 220 పరుగులుచేసింది. భారీ కాయుడైన ఆజమ్‌ఖాన్ ఊచకోత కోసిన క్వెట్టాగ్లేడియేటర్స్‌కు తండ్రి మోయిన్‌ఖాన్‌కోచ్‌గా ఉన్నాడు. ఐదోస్థానంలో బ్యాటింగ్‌కువెళ్లిన ఆజమ్‌ఖాన్ ఇన్నింగ్స్ చివరి బంతికి ఔట్ అయ్యాడు. భారీ లక్ష్యంతో



బరిలోకి దిగిన క్వెట్టా గ్లేడియేటర్స్ 26 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఈ దశలో మహ్మద్ హాఫీజ్ 26 బంతుల్లో 48 పరుగులుచేసాడు. కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ 41 పరుగులుచేసి క్వెట్టాను ఆదుకున్నారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 69 పరుగులుజోడించారు. ఇన్నింగ్స్ పదకొడో ఓవర్‌లో హాఫీజ్‌ను ఔట్‌చేసిన ఆఫ్ఘన్‌పేసర్ ఫజల్‌హక్ ఈ జోడీని విడదీశాడు. 26 బంతుల్లో 41పరుగులుచేసిన కెప్టెన్ సర్ఫరాజ్ షాబాద్ బౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. ఓ ఎండ్‌లో వికెట్లుపడుతున్నా ఇఫ్తికర్ అహ్మద్ 27 బంతుల్లో 39 పరుగులుచేసి మరో ఎండ్‌లో వేగంగా ఆడాడు. 19వ ఓవర్‌లో ఇఫ్తికర్‌నసీమ్‌షాను హసన్ ఆలీ ఔట్‌చేసాడు. 19.1 ఓవర్లలో క్వెట్టాజట్టు 157 పరుగులకు ఆలౌట్ అయింది. మాజీ క్రికెటర్‌మోయిన్‌ఖాన్‌కుమారుడైన 24 ఏళ్ల ఆజమ్‌ఖాన్ ఇస్లామాబాద్‌యునైటెడ్‌తోపాటు సింధ్‌జట్టు తరపున క్రికెట్ ఆడుతున్నాడు. 2018లో ఆతడు లిస్ట్‌ఏ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. 2021 జులైలో ఇంగ్లండ్‌తోజరిగిన టి20 ద్వారా పాక్‌జట్టులోకిఎంట్రీ ఇచ్చాడు. అదేనెలలో వెస్టిండీస్‌తో టి20 మ్యాచ్ తర్వాత మళ్లీ ఆతడికి పాక్‌తరపున ఆడే అవకాశం రాలేదు.



## కోహ్లీ కంటే బాబర్ బెటర్!

### డేవిడ్ మిల్లర్ వ్యాఖ్యలపై నెటిజన్ల ఫైర్

**న్యూఢిల్లీ:** ప్రస్తుత ప్రపంచ క్రికెట్‌లో టీమిండియా మాజీ సారథి విరాట్‌కోహ్లీ, పాకిస్థాన్ కెప్టెన్ బాబర్‌ఆజమ్‌లు అత్యుత్తమ క్రికెటర్లు అనడంలో ఎలాంటి సందేహంలేదు. ఎవరికి వారే సాటి అని చెప్పాలి. కొంతమంది మాత్రం కోహ్లీ కంటే బాబర్ మంచి ఆటగాడని, మరికొంతమంది కోహ్లీతో బాబర్‌కు పోలికా అంటూ తమతమ అభిప్రాయాలను చెపుతున్నారు. తాజాగా దక్షిణాఫ్రికా స్టార్‌బ్యాటర్ డేవిడ్ మిల్లర్ కోహ్లీ బాబర్లపై మాట్లాడుతూ బాబర్ కోహ్లీకంటే బెటర్ అని సమాధానం ఇచ్చాడు. బాబర్ ఆజమ్ కవర్‌డ్రైవ్‌షాట్స్ అంటే తనకు చాలా ఇష్టమని మిల్లర్‌చెప్పుకొచ్చాడు. ఇక కోహ్లీ బెటర్ కాదంటూ మిల్లర్‌చేసిన వ్యాఖ్యలపై ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. సోషల్‌మీడియాలో మిల్లర్‌ను దారుణంగాట్రోల్ చేస్తున్నారు. పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో ఆడుతున్నంత మాత్రాన బాబర్‌కు సపోర్టు చేస్తావా అంటూ విమర్శలు కురిపించారు. కాగా మిల్లర్‌ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్‌లీగ్‌ముల్తాన్‌సుల్తాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

## వాణిజ్యం

## కళతప్పిన బులియన్ మార్కెట్


**ముంబై, ఫిబ్రవరి 25:** బంగారం ధరలు నెల రోజుల కనిష్టానికి చేరుకున్నాయి. అయితే బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే సరైన సమయమని నిపుణులు సూచిస్తున్నారు. మళ్లీ బంగారం ధరలు పెరిగే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. శనివారం బంగారం ధర రూ.100 తగ్గి హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,510గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,950గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,610గా ఉంది. ఇక బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,850గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.56,560గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 56,510గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాములు 22 క్యారెట్ల ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,510గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,700గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.56,510గా ఉంది. ఇక దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు ఉండే తమిళనాడు రాష్ట్రం లో చెన్నై, మధురై, కోయం బత్తూర్‌లలో బంగారం ధరలు శనివారం 10 గ్రాములు 22 క్యారెట్ల ధర రూ.52,350గా ఉండగా, 10 గ్రాముల



24క్యారెట్ల బంగారం ధర రూ.57,150గా ఉంది. మొత్తంగా చూస్తే ప్రస్తుతం బంగారం ధరలు కిందికి చూస్తున్న పరిస్థితి పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి.

## నెల రోజుల్లో అదానీ టర్నోవర్ రూ.12లక్షల కోట్లు పతనం

**ముంబై, ఫిబ్రవరి 25:** భారతీయ స్టాక్ మార్కెట్‌కు ఎంతో ఘన చరిత్ర ఉంది. ఎన్నో కుంభకోణాలు, సంక్షోభాలను ఎదుర్కొని నిలిచింది. నెల రోజులుగా మార్కెట్లను తీవ్ర నష్టాల్లోకి తీసుకువెళ్తోంది. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తోంది. అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్‌బెర్గ్ అదానీ గ్రూపు కంపెనీల్లో స్టాక్ మ్యానిప్లేషన్ జరుగుతోందంటూ చేసిన ఆరోపణల ఫలితమే ఇదంతా. ఇది జరిగి నెలరోజులు గడుస్తున్నా ఈ వ్యవహారం ఇంకా సెగలు పుట్టిస్తూనేఉంది. జనవరి 24, 2023న అదానీ గ్రూప్ కంపెనీలపై అమెరికా సంస్థ హిండెన్‌బెర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. ఇది జరిగి నెల కాగా, ఇప్పటి వరకు ఆ కంపెనీలు రూ.12 లక్షల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. హిండెన్‌బెర్గ్ నివేదిక వెలువడే నాటికి గ్రూపు కంపెనీల మొత్తం విలువ రూ.19 లక్షల కోట్లుగా ఉంది. రిలయన్స్, టాటా గ్రూపు సంస్థల కంటే అధిక మార్కెట్ క్యాప్‌తో అదానీ సంస్థలు అప్పటి వరకు దూసుకెళ్లాయి. హిండెన్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ఒక్కసారిగా అదానీ గ్రూపును షేక్ చేసింది. ఊహించని ఘటనతో డీప్ ఫాల్ మొదలై ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. నెల రోజులు గడచినా నష్టాలకు బ్రేకులు పడడం




లేదు. దానికి తోడు ప్రజలతో పాటు పార్లమెంటులో విపక్షాలు కూడా దుమ్మెత్తి పోస్తు న్నాయి. జార్జి సోరోస్ వంటి విదేశీ పెట్టుబడిదారులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అంతర్జాతీయ విపణిలో భారత మార్కెట్ల స్థాయి పడిపోతోంది. గడచిన నెలలో భారీ నష్టాలను అదానీ గ్రూపు చవిచూసింది. వివిధ కంపెనీలు సంవత్సర కనిష్టస్థాయికి చేరాయి. మెజారిటీ సంస్థలు బ్యాక్-టు-బ్యాక్ లోయర్ సర్క్యూట్‌లను టచ్ చేస్తున్నాయి.

## ఎన్ఎస్ఇలో మున్సిపల్ బాండ్ సూచీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఎన్ఎస్ఇ అనుబంధ విభాగమైన ఎన్ఎస్ఇ ఇండిసెస్ మొదటి సారిగా మున్సిపల్ బాండ్ ఇండెక్స్‌ను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు నిధులు సమీకరణ కోసం జారీచేసే మున్సిపల్ బాండ్లను 'నిఫ్టీ ఇండియా మున్సిపల్ బాండ్ ఇండెక్స్' ట్రాక్ చేస్తుంటుంది. అన్ని రకాల మెచ్యూరిటీలు, ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్ క్రెడిట్ రేటింగ్‌ల వివరాలు ఇందులో ఉంటాయి. బెంగళూరులో మున్సిపల్ డెట్ సెక్యూరిటీలపై సెబి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ సూచీని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సూచీలో 28 మున్సిపల్ బాండ్లు ఉన్నాయి. 10 మున్సిపల్ కార్పొరేషన్లు వీటిని జారీ చేశాయి. ఏఏ క్రెడిట్‌రేటింగ్ విభాగంలో ఉన్నాయి, ఎంత మేర నిధులు చెల్లించాల్సి ఉందనే ఆధారంగా ఒక్కో బాండ్‌కు వెయిటేజీ ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్లు అభివృద్ధి ప్రాజెక్టులకు కావాల్సిన నిధులను ఇలా సెక్యూరిటీల జారీ ద్వారా సమీకరించుకోవచ్చు.





## పాన్, ఆధార్ లింక్‌కి మార్చి 31 తుది గడువు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** దేశంలో ముఖ్యమైన పత్రాల్లో ఒకటైన డాక్యుమెంట్ ఆధార్ కార్డు. ఇక ఆదాయపు పన్నుకు సంబంధించి, అలాగే బ్యాంకు లావాదేవీల్లో ముఖ్యమైన పత్రాల్లో పాన్‌కార్డు. ఆధార్ కార్డు, పాన్ కార్డు విషయంలో నిబంధనలు మరింత కఠినతరం అవుతున్నాఇయ. ఆధార్-పాన్ లింక్ చేయడం తప్పనిసరి అని కేంద్రం పదే పదే చెబుతున్న విషయం విదితమే. ఇప్పటికే ఈ రెండింటిని అనుసంధానం చేసేందుకు గడువు కూడా విధిస్తూ పొడిగిస్తూ వస్తున్నారు. పాన్-ఆధార్ లింక్ చేయకపోతే వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. మీ బ్యాంకు ఖాతా స్థంభించిపోతుంది. మార్చి 31లోగా మీ పాన్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయకపోతే పాన్ చెల్లుబాటు కాదు. దీంతో లావాదేవీలు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ పాన్ కార్డు యాక్టివ్‌గా ఉండాలంటే ముందుగా ఆధార్‌తో లింక్ చేసి ఉండాలి. పాన్ అనుసంధానం ఈ గడువు మార్చి 31, 2023 వరకు పొడిగించిన విషయం విదితమే. కానీ గడువు పెంచినా, ఏప్రిల్ 1, 2022 నుంచి మీరు మీ పాన్‌ని ఆధార్‌తో లింక్‌చేస్తే పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ మార్చి 29, 2022 నాటి నోటిఫికేషన్ ద్వారా ఈ విషయాన్ని తెలియ చేసింది. పాన్‌ను ఆధార్ నంబర్‌తో లిక్ చేయడానికి గడువు మార్చి 31, 2022 నుంఇచ మార్చి 31, 2023 వరకు పొడిగించబడింది. జులై 1, 2022 తర్వాత లింక్ చేసినట్లయితే 1000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా గడువులోగా అనుసంధానం చేయకపోయినా కార్డు యాక్టివ్‌గానే ఉంటుంది. కాకపోతే పెనాల్టీ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.




## నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు తగ్గింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ప్రముఖ ఓటిటి దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ కీలక నిర్ణయం తీసుకుంది. చేజారిపోతున్న సబ్‌స్క్రైబర్ల సంఖ్యను పెంచేలా 30కిపైగా దేశాల్లో సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను తగ్గించింది. ఈజిప్ట్, యెమెన్, జోర్డాన్, లిబియా, ఇరాన్, కెన్యా, క్రొయేషియా, స్లోవేనియా, బల్గేరియా, నికరాగ్వ, ఈక్వెడార్, వెనుజెలా, మలేషియా, ఇండోనేషియా, వియత్నాం, థాయ్‌లాండ్‌తో పాటు మరికొన్ని దేశాల్లో సబ్‌స్క్రిప్షన్ ఫీజుకు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. అయితే తగ్గించిన దేశాల్లో భారత్ లేకపోవడం విశేషం. ఒటిటి దిగ్గజం గత కొంతకాలంగా పాస్‌వర్డ్ షేరింగ్‌పై సర్ ఛార్జీలు వసూలు చేస్తుందంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. దీంతో సబ్‌స్క్రిప్షన్ చేసుకునే వారి సంఖ్య భారీగా తగ్గింది. దీంతో యూజర్లను తిరిగి రాబట్టుకునేలా ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సెంట్రల్ అండ్ సౌత్ అమెరికా, సబ్ సహారన్ ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ నార్త్ ఆఫ్రికా, సెంట్రల్ అండ్‌ఈస్ట్రన్ యూరప్, ఏసియా పసిఫిక్ లాంటి రీజియన్స్‌లో 20 నుంచి 60శాతం వరకు ఛార్జీలను తగ్గించింది. ఈ సందర్భంగా నెట్‌ఫ్లిక్స్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి నెలా బేసిక్ ప్లాన్‌ను కొత్తగా వచ్చే యూజర్లకు, ఇప్పటికే వినియోగిస్తున్న యూజర్లు 28 మలేషియన్ రింగిట్స్‌కే అందిస్తున్నట్లు ట్వీట్ చేయగా, ఇండియన్ కరెన్సీలో 653 రూపాయలు చెల్లించాల్సి ఉంది. కాగా గతంలో నెట్‌ఫ్లిక్స్ ప్లాన్ బేసిక్ ధర 35 మలేషియన్ రింగిట్స్ ఉండేది.




## ఫ్రెషర్స్, సిఇఓల జీతాల్లో భారీ వ్యత్యాసం..



**ముంబై, ఫిబ్రవరి 25:** దేశీయ ఐటి రంగం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఎన్నడూ లేని విధంగా భారీ లాభాలను ఆర్జిస్తోంది. గతంతో పోలిస్తే సంపాదన ఎన్నో రెట్లు పెరిగింది. విదేశాల నుంచి భారీ ఎత్తున ఒప్పందాలు సాధిస్తోంది. అందుకు తగిన విధంగా నిరుద్యోగులకు కొలువులు కల్పిస్తోంది. ఓ ప్రముఖ వెబ్‌సైట్ విశ్లేషణ ప్రకారం, దేశంలోని అతిపెద్ద ఐటి కంపెనీల సిఇఒల జీతాలు ఊహించిన స్థాయిలో పెరిగాయి. కానీ అదే సమయంలో ఫ్రెషర్ల జీతాల్లో అంతగా వృద్ధి కనిపించడం లేదు. 2012లో ఆ సిఇఒల సగటు వార్షిక వేతనం రూ.3.37 కోట్లు కాగా, అది 2022 నాటికి 835 శాతం పెరిగి రూ.31.5 కోట్లకు చేరుకుంది. కానీ ఫ్రెషర్ల వేతనాలు మాత్రం గత పదేళ్ల కాలంలో కేవలం 45శాతం వృద్ధితో రూ.2.45 లక్షల నుంచి రూ.3.5 లక్షలకు మాత్రమే పెరిగాయి. కాస్ట్ ఆఫ్ లివింగ్, ద్రవ్యోల్బణం ప్రభావం ఫ్రెషర్లపై ఏ మాత్రం ఉండదని టెస్ట్ బుక్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఈ విషయంపై వ్యంగంగా స్పందించారు. మే 26 'ఐటి బెల్ వెదర్ ఇన్ఫోసిస్' వార్షిక నివేదిక విడుదల అయింది. 2027 వరకు పదవిలో కొనసాగనున్న సిఇఒ సలీం ఫరెక్ రూ.79.75 కోట్లు పరిహారం పొందుతున్నట్లు అందులో వెల్లడించింది. ఆయన జీతం గతంతో పోలిస్తే 88 శాతం పెరిగినట్లు పేర్కొంది. ఈ ఘటనతో అగ్రశ్రేణి కంపెనీ సిఇఒల వేతనాలపై మార్కెట్లో చర్చ మొదలైంది. ఆయా కంపెనీల సిఇఒలు, ఫ్రెషర్ల జీతాలను పోల్చి చూడగా, ఇన్ఫోసిస్ 1973, విప్రో 2111, హెచ్‌సిఎల్ 1020, ఎల్అండ్‌టి ఇన్ఫోటెక్ 676, టెక్ మహీంద్రా 644, టిసిఎస్ 619 నిష్పత్తి చొప్పున వేతనాల్లో వ్యత్యాసం ఉన్నట్లు టీంలీజ్ డిజిటల్ అనే సంస్థ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14